VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

701306

విశాలాంధ్ర

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. 203A

సంపుటి 12 | విజయవాడ • 30 డిసెంబరు 1962 • ఆదివారం | సంచిక 263

విజయవాడ పబ్లిక్ ఇంగ్లీషుస్కూలు

ప్రారంభం జనవరిలో 5–12 సంవత్సరాల బాలబాలికలు చేర్చుకొనబడుదురు హాస్టలులో వుండవలెను మొత్తంసీట్లు 30 మాత్రమే ప్రతి 10 మందికి ఒకటీచరు వుండును రెండురూపాయల యం. ఒ. తో ప్రాస్పెక్టసుకు వ్రాయండి విద్యావంతులైన స్త్రీ పురుషులు ఉపాధ్యాయులుగా, గుమస్తాగా కావలెను పూర్తి వివరములతో 2 రు ల యం. ఒ. తో దరఖాస్తు చేయవలెను

కొడాలి దామోదరయ్య, కార్యదర్శి స్కూలుకమిటీ
కస్తూరిబాయిపేట విజయవాడ – 2



శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ 2

కటంగాలో షోంబేసేనలపై ఐరాస సైనికదళాల విజృంభణ

ఎలిజబెత్ విల్లిలోని రేడియోకేంద్రం, సైనిక ప్రధాన కార్యాలయం ఐరాస సైనికులవశం

షోంబే భవనంకూడా వశమయినట్లు వెల్లడి

లియొపోల్డ్‌విల్లీ, డిసెంబరు 29

కటంగా ముఖ్యపట్టణం ఎలిజబెత్‌విల్లీలో షోంబే సేనలపై ఐరాస సైనికదళాలు నేడు పెద్దఎతున విజృంభణ ప్రారంభించాయి. ఆతనున్న అధ్యక్ష భవనాన్ని స్వాధీనం చేసుకున్నాయి.

షోంబే ఆ భవనం వదలి పారిపోయినట్లు ధ్రువపడనివార్త ఒకటి మొదట వెలువడింది

షోంబే సైనికులు ఇటీవల ఐరాస సైనికదళాలపై కాల్పులు జరపడమూ, ఒక ఐరాస హెలికాప్టరని కూల్చి, అందులోని భారతీయ వైమానికుని దుర్మరణానికి కారకులు కావడంతో, ఐరాస సేనలు ఎదురు దాడులకు పూనుకున్న విషయం పాఠకులకు తెలిసినదే

రేడియో కేంద్రం ఐరాస వశం

ఎలిజబెత్‌విల్లీలోని కటంగా రేడియో కేంద్రాన్ని ఐరాస సైనికదళాలు వశపరచుకున్నాయని లియొపోల్డ్‌విల్లీ ఐరాస ప్రధాన కార్యాలయం వారు ధ్రువపరిచారు

ఎలిజబెత్‌విల్లీ శివారుల్లోని ఆఫ్రికన్ పేటఅంతా ఐరాస సేనలస్వాధీనమయింది షోంబేసేనల ప్రధానకార్యాలయ మాతిన భవనాలు ఉన్నది ఈ పేటలోనే.

ఎలిజబెత్‌విల్లీపై ఐరాస సేనలు పెద్దఎత్తున దాడానికి ముందు, తన సేనలను ఉపసంహరించుకోడానికి షోంబేకి ఐరాస సేనాని నిన్న అరగంట వ్యవధి ఇచ్చారు. "లేకపోతే యుద్ధం ప్రారంభిస్తాము" ని హెచ్చరిక పంపారు.

తన మంత్రులతో సంప్రతించేందుకు కొంత వ్యవధి ఇవ్వవలసిందని షోంబే కోరిన కోర్కెను, ఐరాస సేనాని ప్రేమ్‌చంద్ నిరాకరించారు

ఆ తరువాత, కాంగోలోని ఐరాస ప్రధానాధికారి రాబర్ట్ గార్డినర్, నిన్న నే ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్‌తో సమాలోచనలు జరిపారు. ఎలిజబెత్‌విల్లీ రోడ్లపై షోంబే సైనికులు నిర్మించిన అడ్డంకులను తొలగించి, ఎంతవరకు ముందుకు పోగలమో అంతవరకు పోతామని గార్డినర్ లియొపోల్డ్‌విల్లీలో నిన్న నే ప్రకటించారు.

"ఆ తరువాత కేయవలసిన కొత్త నిర్ణయాలు చేస్తాము"నికూడా అన్నారు.

అంతవరకు ఐరాస సైనికుల కాల్పులు ఆత్మరక్షణకు మాత్రమే పరిమితమై ఉండేవి అప్పటినుండి వారు ఎదురు దాడులకు పూనుకొని ముందుకు తోసుకు వెళ్ళారు.

నిన్న ఒక దశలో యుద్ధ విరమణ సంప్రదింపులు కూడా జరిగాయి ఆ దశలో ఎలిజబెత్‌విల్లీలోని ఒక సైనికాధికారి ఎలియుడ్ మాదు, షోంబేను కలిసి, కటంగా సైనికులు రోడ్లపై అవరోధాలను నిర్మించినప్రదేశాల్లో తిరిగిచూచారు. కాని, ఆ చర్యలు ఫలించలేదు

ఎలిజబెత్‌విల్లీనగరానికిదక్షిణాన ఉన్న కిపుషినగరానికి పోయేరోడ్డుమీద ఐరాస సేనలకూ, కటంగా సేనలకూ తీవ్ర పోరాటం సాగుతున్నదని, దక్షిణ రోడెషియాలోని సాలిస్బరీకి వార్తలందాయి.

(తొలివార్తలు 7 వ పేజీలో)

పోలెండువాణిజ్య,పారిశ్రామిక రంగాల్లో వికేంద్రీకరణ చర్యలు

వార్సా, డిసెంబరు 28

పోలెండులో వర్తక శాఖల, రసాయనిక పరిశ్రమల నిర్వహణలో వికేంద్రీకరణను ప్రవేశపెడుతూ జరిగిన నిర్ణయాలను కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ట్రిబ్యూనా లుడు' నేడు ప్రకటించింది

"రవాణాకు విదేశాల్లో సరకులను కొంటాడించాలంటే, అక్కడి వ్యాపారాల అవసరాలను తెలుసుకోవాలి వెంటవెంటనే ఆర్డర్లను నెరవేర్చగలగాల"ని ఈ పత్రిక తెలిపింది

పోలెండ్‌లోని రెండు వర్తక నౌకాదళాలపై అధికారం ఇంతవరకు నౌకా వ్యాపార మంత్రిత్వశాఖకే ఉంటూ వచ్చింది. ఇప్పుడు ఈ రెండు నౌకాదళాలనూ, నాలుగు స్వతంత్ర నౌకా సంస్థలుగా విడదీశారు ప్రపంచంలో ఒక్కొక్క ప్రాంతాన్ని వీటిలో ఒక్కొక్కదానికి కేటాయించారు ఈ సంస్థల నిర్వహణ, పెట్టుబడులు మొదలైన విషయంలో, వాటి డైరెక్టర్లకు, ప్రభుత్వానికి లోబడి, సర్వాధికారాలు ఉంటాయి

రసాయనిక పరిశ్రమల విషయంలో, వికేంద్రీకరణ ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఆరుఫ్యాక్టరీల్లో అమలు జరిపారు. ఇవి అన్నీ పోలెండులో చాల పెద్ద ఫ్యాక్టరీలు. వీటికికూడా స్వతంత్ర అధి[illegible]

లాభాల పంపిణీ

ఈ ఫ్యాక్టరీలపై వచ్చే లాభాలను మూడు భాగాలుగా పంచుతారు ఒక భాగం ప్రభుత్వానికి చెందుతుంది ఒక భాగాన్ని ఫ్యాక్టరీ పనివారికందరికీ పంచి పెడతారు. మిగిలినభాగాన్ని తిరిగి ఫ్యాక్టరీ పెట్టుబడికింద వినియోగిస్తారు

"ప్రోత్సాహం ఇవ్వడమూ, ఎక్కువ లాభాలు వచ్చేలా నడిపే ధోరణిని పెంచడమూ, ముడిసరకులను పొదుపుగా వాడేలా చూడడమూ, ఈ మార్పు లక్ష్యమ"ని 'ట్రిబ్యూనా లుడు' తెలిపింది

ఈ ప్రయోగం సఫలమయితే, దీనిని దేశంలోని రసాయనిక పరిశ్రమలన్నింటి విస్తరింపచేస్తారని తెలిపింది.

రెండవ టెస్టులో ఆస్ట్రేలియా జట్టుచే 7 వికెట్లకు 263 పరుగులు

మెల్బోర్న్, డిసెంబరు 29

ఆస్ట్రేలియా ఇంగ్లండు టెస్టు జట్లుకు నేడిక్కడ ప్రారంభమైన రెండవ టెస్టు పోటీలో, ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్సులో ఆట ముగిసేసరికి 7 వికెట్ల నష్టానికి 263 పరుగులు చేసింది.

హైద్రాబాద్ - ఆంధ్ర క్రికెట్ పోటీ

అనంతపురం, డిసెంబరు 28

హైద్రాబాదు, ఆంధ్ర క్రికెట్ జట్లుకు నేడిక్కడ ప్రారంభమయిన రంజీ ట్రోఫీ పోటీల్లో (దక్షిణ మండలం), ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్సులో 98 పరుగులు చేసింది. హైద్రాబాదు జట్టు మొదటి ఇన్నింగులో ఆట ముగిసేసరికి 7 వికెట్లకు 282 పరుగులు చేసింది



దర్శకత్వం తిలక్ సంగీతం: పెండ్యాల

కిబితూ, మనిగాంగ్ పరిపాలక బృందాల పయనం

తేజపూర్, డిసెంబరు 28

పౌరపరిపాలనాశాఖ ఒకటి కిబితూలో పరిపాలనను పునరుద్ధరించటానికి తేజా నుండి బయలుదేరి వెళ్ళిందని నేడిక్కడకు సమాచారం అందింది.

కిబితూ లోహిత్ డివిజన్‌లో తూర్పు సరిహద్దునవున్న పరిపాలక స్థావరం ఆ డివిజన్‌లో చైనాదాడికి అది మొట్టమొదట గురయింది.

సియాంగ్ డివిజన్‌లోని మచుకాకు ఉత్తరంగావున్న మనిగాంగ్‌కు మరొక బృందం బయలుదేరినట్లు తెలుస్తోంది

రాయనపాడువద్ద ఎక్స్‌ప్రెస్ రైలుపట్టాలు తొలగిన ఉదంతం

అయితే ఎవరికీ ప్రమాదంలేదు

విజయవాడ, డిసెంబరు 29

[illegible] మైళ్ళ దూరాన రాయనపాడు స్టేషన్ సమీపంలో మద్రాసుపోయే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక బోగీ పట్టాలు తప్పింది. అందుచేత సెంట్రల్ రైల్వే నుంచి వచ్చేబళ్ళన్నీ చాలా గంటలు ఆలస్యంగా వస్తున్నాయి కొన్ని లోపాల కారణంచేత స్టేషన్‌లో బండి కదలగానే ఒక బోగీ పట్టాలుతప్పి బండి కదలికకు ఆటంకం కలిగించింది ఏ విధమైన నష్టం కలగలేదని తెలుస్తోంది

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, మద్రాసుపోయే జనతా ఎక్స్‌ప్రెస్ ఆరుగంటలు ఆలస్యంగా వచ్చాయి ఉత్తరాన్నుంచి వచ్చే ఇతరబళ్ళు, ఉత్తరానికి పోయేవికూడా ఆలస్యంగా వచ్చాయి

ప్రాగ్‌లో డాంగే

జెక్కు నాయకులతో సరిహద్దుసమస్యపై చర్చ

ప్రాగ్, డిసెంబరు 28

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు ఎస్ ఏ డాంగే నేడు జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టీ నాయకులతో, భారత-చైనాసరిహద్దు సమస్యపై భారత కమ్యూనిస్టుపార్టీ దృక్పథం గురించి చర్చించారు ఆయన ఈ వేళ జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయానికి వచ్చి ఈ సంభాషణలు జరిపారని జెకోస్లోవేకియా వార్తాసంస్థ 'సెటెకా' ప్రకటించింది

జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి అయిన జిరి హెండ్రిక్‌తో వివు సంభాషణ జరిపారని "సెటెకా" తెలిపింది.

"శాంతిని కాపాడి పటిష్టంచేయడం కోసం, ఈ సరిహద్దు తగాదాను శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకోవడంఅవసరమ"ని హెండ్రిక్ నొక్కి చెప్పారని 'సెటెకా' తెలిపింది

సుబాన్సిరి డివిజన్‌లోని జిరోవాసులతో జనరల్ మానెక్‌షా

పి టి ఐ వార్తాసంస్థ ఉద్యోగులు రక్షణనిధికి ఏడువేల రెండువందల రూపాయల విరాళం యిచ్చారు

కృష్ణమీనన్‌ను తిరిగి తీసుకొనే సమస్య

అమెరికా పత్రికలకిచ్చిన ఇంటర్వ్యూ వార్తపై ప్రధాని నెహ్రూ వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 28

శ్రీకృష్ణమీనన్ మంత్రివర్గంలోకి తిరిగి రావచ్చునని తాను చెప్పినట్లు అమెరికా పత్రిక యిటీవల ప్రకటించిన వార్తపై లేచిన "దుమారానికి" ప్రధాని నెహ్రూ ఒకరకమైన ఆశ్చర్యాన్ని వెల్లడించినట్లు అమెరికా పత్రిక "బాల్టిమోర్ సన్" ఢిల్లీవిలేకరి నేడు వ్రాస్తున్నాడు

శ్రీ నెహ్రూ ఇంతకు ముందు 'హార్స్' గ్రూపు వార్తాపత్రికల ప్రధాన సంపాదకుని కిచ్చిన ఇంటర్వ్యూలో, శ్రీ కృష్ణమీనన్ తిరిగి మంత్రివర్గంలోకి తీసుకోబడే అవకాశాన్ని గురించి ప్రస్తావించారు

'బాల్టిమోర్ సన్' విలేకరి, నెహ్రూతో యిలాఅన్నట్లు తెలుపుతున్నాడు

"కృష్ణమీనన్ తిరిగి మంత్రివర్గంలోకి తీసుకొనబడే విషయాన్ని గురించి ఒక పద్ధతిలో అడిగారు దానికి నేను చెప్పిన సమాధానమిది 'నాకెలా తెలుసుంది?'

"ఆయన (మీనన్) మంత్రివర్గంలో తిరిగి వచ్చే సమస్య ప్రస్తుతానికి లేదు ఇంకా సుదీర్ఘ భవిష్యత్తులో ఏమి జరుగుతుందో నాకు తెలియదు"

'ఏరూపంలో ఆయన తిరిగి మంత్రివర్గంలోకి రాగలరని మీరు అనుకొంటున్నారు' అని మరల నన్ను ప్రశ్నించారు. దానికి నేనిలా సమాధానమిచ్చాను "దాని విషయమై నేనింకా ఆలోచన చేయలేదు ఆ సమస్య యింకా నా మనస్సులోకి రాలేదు"

ప్రతిపక్షాలను పౌరరక్షణకృషికి దూరంగా వుంచరాదు

ఫార్వర్డ్ బ్లాక్ నాయకుని విమర్శ

భోపాల్, డిసెంబరు 28

జాతీయ రక్షణకోసం తీసుకునే చర్యలన్నింటికీ తమపార్టీ హృదయపూర్వకమయిన సహకారం ఇస్తుందని అఖిల భారత ఫార్వర్డుబ్లాకు అధ్యక్షుడు శ్రీ హేమంతకుమార్ బాసు నేడన్నారు

ఇక్కడ పార్టీ ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ చైనా దురాక్రమణతో వ్యవహరించే సందర్భంలో భారత ప్రభుత్వం పొరపాట్లనేకం చేసిన్నదనీ, మన విదేశాంగ విధానంలో బలహీనతలు లేకపోలేదనీ ఆయన అన్నారు

"పొరపాట్లు గతంలో జరిగినప్పటికీ, భారతప్రభుత్వం ఈ నాడుసరైన నిర్ణయాం తీసుకుని, శత్రువులతో పోరాడటానికి సిద్ధంగా వుంది ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నెహ్రూను, ఆయన ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను ఈ విధానానికే వారు కట్టుబడివుంటారని ఆశిస్తున్నాను

దేశ రక్షణకోసం ఫార్వర్డు బ్లాక్ సర్వదా పాటుబడుతూనే వచ్చింది మనసరిహద్దులను ఎవరు అతిక్రమించినా. చైనాగాని, పాకిస్తాన్ గానీ - అందుకు వ్యతిరేకంగా పోరాడాగ పశ్చిమ బెంగాల్‌లోని బెరుబారిని పాకిస్తాన్‌కు దఖలు పర్చటానికి వ్యతిరేకంగా ఈ పార్టీ ఉద్యమాన్ని లేవదీసింది చైనా పెద్దఎత్తున దురాక్రమణ చేసింగని 1959 లో వారణాసిలో ఈ పార్టీ పెద్దఎత్తున ఉద్యమాన్ని లేవదీసింది చైనాకు వ్యతిరేకంగా ప్రభుత్వం దృఢమైన చర్యల్ని తీసుకోవాలని మొదటినుండి తాము చెపుతూనే వచ్చారని శ్రీ బాసు అన్నారు

ప్రతిపక్షపార్టీలను పౌరరక్షణ కార్యక్రమాలకు దూరంగావుంచే ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ, ఈ ఏకపక్షమైన పాక్షిక దృక్పథాన్ని విడనాడమని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

* * *

హైద్రాబాద్, డిసెంబరు 27

జనవరిలో జరుగబోయే భారతఅంతర్ కళాశాల ఎథ్లెటిక్ పోటీలలో పాల్గొనేటందుకు, ముగ్గురితో కూడిన ఒక జట్టు పేర్లను ఉస్మానియా యూనివర్సిటీ నేడు ప్రకటించింది

ఈ జట్టులో ఓంప్రకాశ్, హబీబ్, డేడ్ రెడ్డి ఉన్నారు. వీరు రేపు చండిగర్ వెళతారు.

సోషలిస్టుదేశాల ఆర్థిక విజయాల ప్రాధాన్యం

ప్రపంచ విప్లవాన్ని ప్రప్రధానంగాప్రభావితంచేసేవి ఇవే అని లెనిన్ చెప్పినమాట రుజువవుతున్నదని పెకింగ్ విందులో సెడెంబాల్ ఉద్ఘాటన

పెకింగ్, డిసెంబరు 28

"సోషలిజం విజయవంతమయిన దేశాలు, ప్రధానంగా తమ ఆర్థిక వ్యవస్థల నిర్మాణాలద్వారానూ, తమ ఆర్థిక విజయాలద్వారానే, ప్రపంచ విప్లవ పరిణామంపై తమ ప్రభావాన్ని ప్రసరిస్తాయని, లెనిన్ మహాశయుడు అన్నాడు ప్రపంచంలో నేటి సామాజిక పరిణామాలు లెనిన్ చెప్పినది నిజమని రుజువు చేస్తున్నాయ"ని, మంగోలియా ప్రజా రిపబ్లిక్ ప్రధాని యుమ్జాగిన్ సెడెన్‌బాల్, గతరాత్రి పెకింగ్‌లో, తనకు వీడ్కోలుగా జరిగిన విందులో ప్రసంగిస్తూ అన్నారు

చైనా-మంగోలియా సరిహద్దు ఒడంబడికపై సంతకాలకై వచ్చిన సెడెంబాల్, తిరిగి తన దేశం వెళ్ళిపోతున్న సందర్భంలో, చైనా ప్రభుత్వం ఆయనకు వీడ్కోలు విందు చేసింది చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు లీ షావ్ చి, ప్రధాని చౌఎన్ లై మొదలయిన ముఖ్యులు ఈ విందులో పాల్గొన్నారు

మొదట చౌ ఎన్ లై ప్రసంగిస్తూ, సోషలిస్టు దేశాల కుటుంబంలో చైనా, మంగోలియాలు ఇరుగుపొరుగు సన్నిహిత సంబంధాలుగల సోదర దేశాలని అన్నారు

"సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించి, శాంతిని కాపాడడం మన ఉమ్మడి లక్ష్యం ఈ ఉమ్మడి లక్ష్యాని, దాని సాధనకై జరిగే ఉమ్మడి కృషికీ, భంగకరమైనదానిని దేనినికూడా మన ఉభయ దేశాల ప్రజలూ, ఇతర సోషలిస్టుదేశాలూ సహించవు" అని చౌ-ఎన్-లై తన ప్రసంగంలో అన్నారు

తరువాత మంగోలియా ప్రధాని సెడెన్‌బాల్ ప్రసంగిస్తూ, లెనిన్‌సూక్తిని ఉదహరించారు

"శాంతిని సుస్థిరపరచి, పటిష్టం చేయడం కోసం తిరుగులేని దీక్షతో పోరాటం సాగించడం ప్రపంచ ప్రజలందరి పవిత్ర కర్తవ్యం" అనికూడా అన్నారు

సోవియట్ అనుసరిస్తున్న శాంతియుత సహజీవన విధానాన్నీ, [illegible] దేశాలతో ఆర్థిక పోటీ విధానాన్నీ, మంగోలియా రిపబ్లిక్ పూర్తిగా బలపరుస్తున్నదని కూడా సెడెన్‌బాల్ మరొకసారి నొక్కి చెప్పారు

చైనా, మంగోలియా మైత్రిని ఆయన ప్రస్తుతించారు

ఈ వేళ రాత్రి సెడెన్‌బాల్ పెకింగ్ నుండి మంగోలియా రాజధాని ఉలాన్ బటోర్‌కి బయలుదేరి వెళ్ళారు

బాలలూ వేచి చూడకండి ఎన్. సి. సి. లో చేరండి.

జెక్ సహాయంతో యంత్రపరికరాల సంస్థ

న్యూఢిల్లీ, డిసెంబరు 28

బెంగుళూరులో కేంద్ర యంత్రపరికరాల ఇన్‌స్టిట్యూట్ ఒకదానిని ఏర్పర్చటందుకు జెకోస్లోవేకియానుండి సాంకేతిక ఆర్థిక సహాయాలను పొందేటందుకు భారత జెకోస్లోవేకియా దేశాలమధ్య ఒక ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి

యంత్రపరికరాల పరిశ్రమకు అవసరమయిన పరిశోధనా కార్యకలాపాలను ఈ ఇన్‌స్టిట్యూట్ [illegible]

దాని అవసరముయిన విదేశీ మారకద్రవ్యం జెకోస్లోవేకియా, ఇచ్చిన రు. 60 లక్షల గ్రాంటునుండి యివ్వడం జరుగుతుంది ఈ గ్రాంటును జెకోస్లోవేకియా, భారతదేశాలమధ్య ఆర్థిక సహకారం ద్వారా ఇవ్వడం జరిగింది

ఇన్‌స్టిట్యూట్‌కు అవసరమయిన యంత్రాలను, యంత్రపరికరాల సాంకేతిక నిపుణులను జెకోస్లోవేకియా అందించునున్నది భారత సాంకేతిక బృందానికి జెకోస్లోవేకియాలో శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు కూడా వున్నాయి

* * *

ఈ సంవత్సరం జరిగిన అంతర్విశ్వవిద్యాలయ రేడియో నాటికల పోటీకి గాను ఇంగ్లీషు నూ, 13 భారతీయ ప్రధానభాషల్లోను 110 నాటికలొచ్చాయి

కాటూరి మృతికి శ్రీ రామమూర్తి విచారం

హైద్రాబాద్, డిసెంబరు 27

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి మృతికి విచారం తెలియజేస్తూ శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ ఎ శ్రీరామమూర్తిగారు క్రింది ప్రకటన చేశారు

నవ్యాంధ్ర రచయితల్లో పేరెన్నికగన్న కవి, సాహిత్యవేత్త శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి నిర్యాణం పట్ల ఉపాధ్యాయలోకం విచారిస్తూంది వారి కుటుంబానికి సానుభూతిని తెల్పుతున్నది

* * *

తాళ్ళూరు పంచాయతీసమితిబ్లాకులోని ఎరెసగ్రామంలో నిర్మించబడిన ప్రాథమిక పాఠశాలాభవనమునకు 28 వ తేదీన శ్రీ చేబోలు హనుమయ్యగారు ఎ ఎల్ ఏ ప్రారంభోత్సవమును జరిపారు.

నిర్బంధ సైనిక శిక్షణ విద్యఅమలుపరచాలి

అ. భా. విద్యా మహాసభలో శ్రీ అయ్యంగార్ ఉపన్యాసం

లక్నో, డిసెంబరు 28

దేశ యువకులకు నిర్బంధ సైనిక శిక్షణ గరపవలసిన అవసరాన్ని గూర్చి బీహార్ గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఈ రోజు 37 వ అఖిల భారత విద్యా మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.

"యుద్ధంద్వారా, కమ్యూనిజాన్ని వ్యాప్తిచేయుటలోనమ్మకం, భారతదేశానికి శత్రుత్వంగా దురాక్రమణ ప్రవృత్తి, నీచ ఆలోచనలు కొనసాగించే కార్యకలాపాలు చైనా చేపట్టినంత కాలంనిర్బంధ సైనిక విద్య, శిక్షణ అవసరమని నేను భావిస్తున్నాను" అని శ్రీ అయ్యంగారు చెప్పారు.

అన్ని విశ్వవిద్యాలయాలలో సైనిక శాస్త్రాన్ని ప్రవేశపెట్టాలనికూడా ఆయన అన్నారు. దానితోపాటు భారతదేశ ప్రాచీన చరిత్రను, రామాయణ, మహాభారత వీరుల చరిత్రను, మత, నైతిక విద్యను విద్యార్థులకు బోధించాలని ఆయన అన్నారు.

దేశవ్యవహారాలలో తమ పాత్రను నిర్వహించుటకు యువకులకు భారత స్వాతంత్ర్య ఉద్యమ సమాచారాన్ని, ప్రజాస్వామ్య లక్షణాన్ని, పౌర హక్కులు, బాధ్యతల్ని గూర్చి వివరించాలని ఆయన అన్నారు

గ్రామీణ ప్రాంతపు పాఠశాలలో వ్యవసాయాన్ని కూడా ప్రవేశపెట్టాలని, హైస్కూలులో 'వ్యవసాయం' నిర్బంధ పాఠ్యాంశముగా చేయాలని శ్రీ అయ్యంగారు అన్నారు.

ఎక్కువమంది శాస్త్రజ్ఞులను తయారుచేయాలని అందువలన కళాశాల, ఉన్నత పాఠశాలలో శాస్త్ర విజ్ఞాన కోర్సులలో ఎక్కువ విద్యార్థులు చేరాలని ఆయన అన్నారు

"సాంకేతిక విద్యాసంస్థలను వివిధ ప్రాంతాలలో పెట్టాలి వైద్య, సాంకేతిక విద్యలను ఉచితంగా నేర్పాలి"

"విద్యలో ఉన్నత ప్రమాణాన్ని సాధించేందుకు, భారతదేశ అధునాతన చరిత్ర మీద, మన స్వాతంత్ర్య పోరాటంమీద, మన జాతీయ వీరుల, సంస్కృతిమీద, శాంతియుతసహజీవనం మీద సరియైన పాఠ్యగ్రంథాలు వ్రాయబడలేద"ని ఆయన అన్నారు.

శ్రీమతి సావిత్రి

ప్రశంసలుపొందిన 'లక్ష్మి' పాత్ర

'లక్ష్మి'గా శ్రీమతి సావిత్రి తన సహజ నైపుణ్యంతో నటించింది —విశాలాంధ్ర

లక్ష్మిగా సావిత్రి తనపాత్ర సార్థకం చేసుకొని నటించింది —ఆంధ్రజ్యోతి

'లక్ష్మి'గా శ్రీమతి సావిత్రి తన అపూర్వ మేరకు చక్కగా నటించింది —ఆంధ్రప్రభ

కోపిష్టి అయిన భర్తతో కాపురం ఎలా చేయాలో దిక్కులేని లక్ష్మిగా నటించిన శ్రీమతి సావిత్రికే బాగా తెలుసునని చిత్రం చూస్తానే గ్రహించవచ్చు —ఆంధ్ర పత్రిక

లక్ష్మిగా సావిత్రి పరిణతి పొందిన నటనను ప్రదర్శించినది —ఆంధ్ర సచిత్ర వారపత్రిక

శ్రీ సారథీ స్టూడియోస్ చిత్రం

ఆత్మ బంధువు

విశాలాంధ్ర

బట్టల మార్కెట్టులో సంక్షోభం

జవుళి మిల్లుల్లో గుడ్డ విడుదల కాక విపరీతంగా నిల్వవుండటంవల, బట్టల మార్కెట్టు, గత ఐదారేళ్ళుగా ఎన్నడూ లేనంత తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్టు వార్తలు వస్తున్నాయి

అప్పుడే అహమ్మదాబాదులో కొన్ని మిల్లులు మూసివేశారు మరి కొన్నింటిలో షిప్పులు తగించి, ఉత్పత్తి తగ్గిస్తున్నారు పరకాయించిచూస్తే రేపో మాపో మిగతా జవుళి కేంద్రాలుకూడా ఇదే మార్గం అనుసరించే లక్షణాలు కనబడుతున్నాయి

ఇది పసికట్టి ప్రభుత్వం జవుళి మిల్లులకు విపరీతంగా అప్పులు జారీచేస్తుండటంవల్లా, అలా జవుళి మిల్లుల సమాఖ్యకూడా పెద్దయెత్తున ఆర్థిక సహాయం చేస్తుండటంవల్లా, ఈ సంక్షోభం మూకవుమ్మడిగా అన్ని మిల్లులకూ పాకకపోవచ్చునని అభిజ్ఞుల అంచనా

ఒకవక్క బట్ట ఉత్పత్తి తగ్గుతూ వుంటే, ఇంకొకవక్క నిల్వలు పెరుగుతూ వుండటం మరీ విడూరంగా వున్నది ఈసంవత్సరం మే నెలలో 42 కోట్ల 30లక్షల గజాలు ఉత్పత్తి అయి 3 కోట్ల 22లక్షల బేళ్లు నిల్వ వుంటే అక్టోబరునెలలో 36కోట్ల 40 లక్షల గజాలు ఉత్పత్తి అయి 4 కోట్ల 31 లక్షల బేళ్లు నిల్వవున్నాయి

ముతకబట్ట ఎక్కువగా ఉత్పత్తి చేయమని ప్రభుత్వం నిర్బంధించటంవల్ల నిల్వలు ఇలా పేరుకుపోతున్నాయని మిల్లర్ల వాదం

ఈ ముతకబట్టను చౌకడిపోల ద్వారా అమ్మితే విడుదల అవుతుందని, కాని అదివరకే తక్కువగా వున్న బట్టధర ఇందువల ఇంకా తగ్గుతుందన్న భయంతో మిల్లు యజమానులు చౌకడిపోల కంగీకరించటం లేదనీ, ఫలితంగా సరుకు నిల్వ వుంటున్నదనీ మరొక వాదం

కొందరు మిల్లు యజమానులు పాత హోల్ సేల్ వర్తకుల్ని వదలిపెట్టి తమ బంధువరాన్ని హోల్ సేలర్లుగా నియమించడంవల ఈ కొత్తవాళ్ళకు బ్యాంకులో పరపతి పుట్టడం లేదనీ, ఫలితంగా వారు సరుకుకొని విల్వచేసికోలేకపోవడం వల్ల మిల్లుల్లోసరుకు విడుదలవడం లేదని కొంతమంది హోల్ సేల్ వర్తకుల వాదం

ధరలు ముద్రలు వేసే విధానంలో లోపముండి తక్కువ నాణ్యం గుడ్డకు యెక్కువ ధర పెట్టడంవల్ల సరుకు సరిగావిడుదల కావడంలేదని అహమ్మదాబాద్ కార్మికనాయకుల ఆరోపణ

గుడ్డ అమ్ముడు కాక ఇబ్బంది పడుతున్నాము కాబట్టి అసలు కంట్రోలే ఎత్తివేయాలని మిల్లర్ల వాదం.

ఈ సంవత్సరం మొదటి నెలల్లోనూ, అంటే అక్టోబరు ఆఖరు వరకూ 40 కోట్ల 60 లక్షల గజాల గుడ్డ మాత్రమే ఎగుమతి అయిందనీ, నిరుడు ఆ సమయంలో ఎగుమతి అయినదానికన్నా ఇది 7 కోట్ల 50 లక్షల గజాలు తక్కువనీ, సంవత్సరం ఆఖరుకు లెక్క చూస్తే 10 కోట్ల గజాలు దాకా తగుతుందనీ, సరుకు నిల్వ ఉండటానికి అదే కారణమని మిల్లర్ల ఉద్దేశం.

హోల్ సేల్ ధరల పటీ 1953 లో నూరు వుంటే 1962 సెప్టెంబరు 8 కి 130 8 అయిందని, అది నిరుటికన్నాకూడా ఐదు శాతం హెచ్చని, ఆహార ధరలపట్టి చూస్తే నిరుడు 121 3 ఉన్నది ఈఏడు 130 6 అయిందని, అందుచేత జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజల కొనుగోలుశక్తి పడిపోవటం గుడ్డ అమ్ముడుకాక పోవడానికి ప్రధాన కారణమని కొంత మంది ఆర్థిక వేత్తల అభిప్రాయం

ఏది ఏమైనా, దేశంలో పత్తి బాగా పంట అవుతున్నప్పుడూ, దేశం ఆపదలో వున్నప్పుడూ ఈ సంక్షోభం పొటమరించటం మాత్రం చాల ఆందోళనకరం

దేశంలో పత్తి బాగా పండింది; దీనికితోడు దిగుమతులుకూడా హెచ్చుగా ఉన్నాయి ఈ ఏడు సెప్టెంబరునుంచి వచ్చేసంవత్సరం అక్టోబరు వరకూ మన పత్తి ఉత్పత్తి 54 లక్షల బేళ్ళుదాకా ఉండవచ్చునని అంచనా నిరుడిది 45 లక్షల బేళ్ళు మాత్రమే ఇలాగే అమెరికా పి యల్ 480 కింద ఇస్తానన్న పత్తి విషయంలో ఎన్నోపేచీలుపెట్టి చివరకు 3 లక్షల 75 వేల బేళ్ళు దిగుమతి చేస్తానని మొన్ననే ఒడంబడిక కుదుర్చుకొన్నది. ఒకవక్క పత్తి బాగాపంట అవుతూ ఇంకొకవక్క దేశంవిపత్తులో వున్న ఇటువంటి పరిస్థితులో ఈ సంక్షోభం జవుళి పరిశ్రమకూ, దేశానికికూడ చాల నష్టకరం

ఈ సంక్షోభాన్ని పురస్కరించుకొని మిల్లులు మూసివేయడం, షిప్పులు తగించడం ఇప్పటికే జవుళి కార్మికులలో పెదయెత్తున నిరుద్యోగానికి దారితీసి తీవ్రమైన అలజడి రేకెత్తించింది

సంక్షోభం త్వరలో సమసిపోకుండా ఇంకా తీవ్రమైతే దేశంమరిన్ని అనర్థాలకూ ఆర్థిక యిబ్బందులకూ లోనవడం ఖాయం

ప్రభుత్వం త్వరలో మేల్కొని దీన్ని పరిష్కరించడానికి తక్షణం తగు చర్యలు తీసుకోవడం అవసరం.

గణితశాస్త్ర పాఠ్యక్రమంలో ముఖ్యమయిన మార్పులు

హైస్కూలు దశనుండీ అవసరమని అఖిల భారత గణితశాస్త్రజ్ఞుల సభ అధ్యక్షుని సూచన

గణితశాస్త్రాభివృద్ధికి భారతదేశంఎంతోకృషి చేసిందని శ్రీ ఎ.ఎల్. నారాయణగారి వివరణ

విశాఖపట్నం, డిసెంబరు 27

గణితశాస్త్ర పాఠ్యక్రమంలో హైస్కూలు దశనుండీ చాల ముఖ్యమయిన మార్పులను తీసుకొనిరావలసి వుందని, ఇది ఈనాటి దేశావసరాల దృష్ట్యా, శాస్త్ర విజ్ఞానాభివృద్ధి దృష్ట్యా అవసరమని, అఖిలభారత గణితశాస్త్రజ్ఞుల మహాసభ 28 వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ శ్రీనివాసఅయ్యంగార్ పేర్కొన్నారు

ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయ భవనాల్లో ఈ నెల 26న ప్రారంభమయిన ఈ మహాసభకు 120 మంది ప్రతినిధులు వివిధ ప్రాంతాలనుండి హాజరయ్యారు

పదిహేను సంవత్సరాల పిమ్మట ఈ మహాసభ తిరిగి ఇక్కడ జరగడం ఇదే మొదటిసారి

ఈ సమావేశం టి ఎల్ ఎన్ సభా భవనంలో జరిగింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు డా॥ ఎ ఎల్ నారాయణగారు ప్రారంభోపన్యాసమిచ్చారు. మహాసభకు ధార్వార్ లోని కర్ణాటక విశ్వవిద్యాలయ గణిత శాస్త్రాచార్యులు శ్రీ సి యస్ శ్రీనివాసయ్యంగార్ అధ్యక్షత వహించారు

తొలుత, ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ ఆంధ్ర విశ్వ విద్యాలయ కళాశాలల ప్రిన్సిపాల్, ఆచార్య యస్ వెంకటరామన్ గారు, ప్రఖ్యాత భారత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజం గారి 75 వ జయంతి జరుపుతున్న యీ యేడాది యిక్కడ యీ మహాసభ జరగడం ఆంధ్రవిశ్వవిద్యాలయంఅదృష్టమన్నారు అన్ని శాస్త్రాలకు రాణివంటిదైన గణిత శాస్త్రంలో మౌలిక పరిశోధనలు ఇంకా విస్తృతంగా జరపడానికి దేశంలో మరిన్ని కేంద్ర పరిశోధనా సంస్థల అవసరం వున్నదని అన్నారు.

డా ఎ ఎల్. నారాయణగారు తమ ప్రారంభోపన్యాసంలో - గణిత శాస్త్రం మిగతా జ్ఞాన సముపార్జనకై మానవ కృషికి మూలకందమనీ దీని అధ్యయనం మిగతాఅన్ని శాస్త్రాలకన్నా తక్కువ ఖర్చుతో కూడుకొన్నదని అన్నారు. అయితే మానవ మేధస్సు, ఓరిమి, విస్తారంగా కావలసిన శాస్త్రమన్నారు దీనిలో మన దేశం అదికాలం నుండే పేరుపొందినదనీ, గణితశాస్త్రంలో లెక్కలకు మూలమయిన అరబిక్ సంఖ్యలు, అంకెలకు స్థానవిలువ, దశాంశపద్ధతి మొదలైన వాటికి భారతదేశం పుట్టినిల్లని అన్నారు. గణిత శాస్త్రం యథార్థంగా భారత శాస్త్రంగా పేర్కొనవచ్చునన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేటు ఈ మహాసభ నిర్వాహణఖర్చులకు రూ 1000 మంజూరు చేసినదని ప్రకటించారు.

మహాసభ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాస అయ్యంగార్ తమఅధ్యక్షోపన్యాసంలో గణిత శాస్త్ర పాఠ్యక్రమాల్లో హైస్కూలు దశనుండికూడా చాలా ముఖ్యమైన మార్పులు తీసుకురావాల్సిన అవసరం యీనాటి దేశ అవసరాల, శాస్త్ర విజ్ఞానాభివృద్ధుల దృష్ట్యా యెంతైనా వున్నదన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

ఎం ఏ., డిగ్రీలో ప్రత్యేక శిక్షణ నిమిత్తం గనుక దాని కాలాన్ని మూడు ఏళ్ళకు పెంచాల్సిన సమయం వచ్చింది

బోధనకు, పరిశోధనకు సిద్ధపడినవారు కాలేజీల్లో ఉద్యోగానికి గాని, పరిశోధనలో డాక్టర్ డిగ్రీకోసం గానీ, సిద్ధపడే ముందు యం ఏ డిగ్రీ పొందిన తర్వాత మరొక 2, 3 సంవత్సరాల పాటు తీక్షణమైన అధ్యయనం చేయవలెనని ఆదేశించాల్సివుంది పరిశోధనడిగ్రీకి చేరిన 6 నెలలలోగా తీసిపోయిల్ని కోరడం, పెండ్లయిన యేడాదిలోపునే బిడ్డను కనమని శాసించడం లాంటిదే ఈ పద్ధతిలోకూడా మార్పురావాలి.

మన పూర్వీకుల గణిత శాస్త్రం, నక్షత్రశాస్త్రాలను పరిశోధనచేసి, విమర్శనాయుతంగా పరిష్కారంచేసి గ్రంథస్థం చేయడం యెంత ముఖ్యమో, మన పూర్వీకులు వ్రాసిపెట్టిన గణిత గ్రంథాలను భద్రపరచడం కూడా అంతే ముఖ్యం ఇందుకు యీ సొసైటీ పూనుకోవాలని అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ గణిత భౌతికశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య మీనాక్షిసుందరంగారు యీ మహాసభ నిర్వహణ నిమిత్తం యూనివర్శిటీ గ్రాంట్సుకమిషన్ రూ 2 వేలు, ఆంధ్ర [illegible] మయిన కళాశాలల అధ్యాపకులు, మిత్రులు రూ 2 వేలు విరాళంగా యిచ్చారని ప్రకటించి, అందుకు కృతజ్ఞతను తెల్పడించారు

అఖిలభారత సొసైటీ కార్యదర్శి ఆచార్య ఎస్ మహాదేవన్ గారు వందన సమర్పణ చేస్తూ గణితశాస్త్రంలో విద్యార్థి వేతనాలు, ఉపకార వేతనాలు యివ్వడానికి అభ్యర్థుల ఎన్నిక చేయడంలో యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ తమ సొసైటీకికూడా భాగస్వామ్యం యివ్వాలని కోరారు

మహాసభ 26, 27, తేదీల్లోకూడా జరుగుతుంది.

26 సాయంత్రం యూనివర్సిటీ సెనేట్ హాలులో మహాసభ ప్రతినిధుల గౌరవార్థం డా॥ ఎ ఎల్ నారాయణ గారు అల్పాహారవిందు చేశారు (వి వి)

సుప్రీమ్ జాతీయ సమితి ఏర్పరచాలట

జనసంఘం అధ్యక్షుని వింత కోర్కె

భోపాల్, డిసెంబరు 29

చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా, భారతదేశ రక్షణ విషయాలన్నిటినీ నిర్వహించుటకుగాను 'సుప్రీం జాతీయ సమితి' నొకదానిని ఏర్పాటు చేయాలని, జనసంఘం అధ్యక్షుడు శ్రీ రఘువీర తన అధ్యక్షోపన్యాసంలో కోరారు.

జనసంఘం 10 వ సమావేశానికి శ్రీ రఘువీర అధ్యక్షతవహిస్తూ యింకా ఇలా చెప్పారు

విదేశ సహాయమూ, విదేశాలతో కలయిక వగైరా విషయాలతో సహా, యావత్తు రక్షణ విధానాన్ని నిర్ణయించే అధికారం ఈ సమితికి ఉండాలి చైనా కొత్తదాడి చేయకుండా నివారించడం ఈ సమితి లక్ష్యం

కమ్యూనిస్టులు మినహాగా, తతిమ్మా పార్టీల ప్రతినిధులందరితోనూ ఈ సమితి ఏర్పరచాలి

కేంద్ర మంత్రివర్గంలో కొద్దిమంది కాంగ్రెసేతరులను తీసుకోవడంవలన, పెద్ద ప్రయోజనం కలుగదనీ, వీరిసంఖ్య మైనారిటీగా వుండడం వలన, ప్రభుత్వ విధానంపై పెద్దగా తమ ప్రభావాన్ని చూపలేరనీ ఆయన చెప్పారు.

భారత - పాకిస్తాన్‌ల మధ్య న్యాయంగా వుండే ప్రాతిపదికపై పరిష్కారం కావాలనీ యనుసీ, చైనా భారతదేశానికెంత ప్రమాదకారో, పాకిస్తాన్‌కూ అంతే ప్రమాదకారి అనీ పాకిస్తాన్‌ను శ్రీ రఘువీర హెచ్చరించారు

ఇంగ్లీషును నిరవధికంగా కొనసాగిస్తే జాతీ భావాలు స్వయంగా వ్యక్తం కాకుండా అరికడుతుందని ఆయన చెప్పారు.

కమ్యూనిజంపై జనసంఘం ద్వేషం

కార్యవర్గ తీర్మానాలు

భోపాల్, డిసెంబరు 28

చైనా దురాక్రమణను గురించీ, ప్రస్తుత భారత-పాకిస్తాన్ సంప్రతింపులను గురించీ, అఖిల భారత జనసంఘం కార్యవర్గం రెండు తీర్మానాలను చేసింది. ఈ సమావేశం రెండు రోజులనుండి ఇక్కడ జరుగుతోంది రేపు వార్షిక సమావేశం ప్రారంభమవుతుంది.

భారత పాకిస్తాన్ సంభాషణల ఫలితంపై సందేహాన్ని వెలిబుచ్చుతూ, భారతదేశం పాకిస్తాన్‌తో తనకుగల వివాదాలన్ని [illegible] రించుకోవాలని చూస్తోందని, అట్టి పరిష్కారానికి పాకిస్తాన్ తన సుముఖతను ప్రదర్శించలేదని ఆ తీర్మానం పేర్కొంది

పైపెచ్చు పాకిస్తాన్ చైనాతో సన్నిహితమైంది పాకిస్తాన్ వైఖరిపట్ల భ్రమలను పెట్టుకోరాదని ఆతీర్మానం హెచ్చరించింది

భారత-పాకిస్తాన్ సంభాషణలకు వాంఛీగా ఆరెండు దేశాలూ నిరాక్రమణ సంధి చేసుకోవాలని ఆ తీర్మానం సూచించింది

చైనా వలన యేర్పడిన ఉమ్మడి ప్రమాదం దృష్ట్యా పాకిస్తాన్‌తో భారతదేశం తన సకల వివాదాలను పరిష్కరించుకోవలసిన ఆవశ్యకతను గురించి ఆ తీర్మానం నొక్కి చెప్పింది కాశ్మీర్ సమస్యకే ప్రథమస్థానం యివ్వకుండా ఈ రెండుదేశాలకు గల ప్రధాన సమస్యలన్నింటినీ చర్చించాలని సూచించింది

చైనా ఉద్దేశ్యమేమిటో స్పష్టమనీ, ముందుగా తీ చొరవతీసుకొని, తిరుగు దెబ్బ తీయడానికి భారత ప్రభుత్వం మన బలగాలన్నింటినీ బలవత్తరం చేయాలనీ తీర్మానం సూచించింది

మన సైనికబలాన్ని ఈ చలికాలాంతానికి 30 లక్షలకు పెంచాల, 31 సంవత్సరాలుగలవారందరూ నిర్బంధంగా సైన్యంలో చేరాలని ప్రభుత్వం ప్రకటించాలని ఆతీర్మానం కోరింది

చైనాతో భారతదేశం దౌత్యసంబంధాలను తెగతెంపులు చేసుకోవాలనీ, ఆ దేశంతో ఎట్టి సంప్రతింపులకు దిగరాదనీ, టిబెటును విముక్తిచేయాలనీ ఆతీర్మానం కోరింది.

సింగరేణి గనులలో బొగ్గు అధికోత్పత్తి

హైదరాబాద్, డిసెంబరు 28

సింగరేణి బొగ్గుగనులలో గత సెప్టెంబరు మాసంలో 2,78,808 1 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది ఆగస్టు నెలలో 2,71,946 9 టన్నులు ఉత్పత్తి అయింది 1961 సెప్టెంబరు నెలలో 2,49,195 5 టన్నులు ఉత్పత్తి జరిగింది.

1962 సంవత్సరం సెప్టెంబరు చివరినాటికి మొత్తం 22,50,158 9 టన్నులు ఉత్పత్తి జరిగింది గత సంవత్సరం ఇదే కాలంలో 0,00,028 8టన్నులఉత్పత్తి అయింది.

ఈ కంపెనీ 1961-62 సంవత్సరంలో 28 లక్షల యాభై వేల టన్నులు ఉత్పత్తి చేసింది. మూడవ ప్రణాళిక కాలంలో, 1965-66 నాటికి 61 లక్షల టన్నుల ఉత్పత్తిలక్ష్యాన్ని సాధించవలసియున్నది (వి వి)

మంచిసూత్రాలపై ఆధారపడని ఐక్యత

ప్రమాదకరమని శ్రీ లోహియా

ఖాంత్ పూర్, డిసెంబరు 28

దేశంలో సోషలిస్టు ఐక్యత, ప్రయత్నం జరగడం మంచిదే కాని, మంచి సూత్రాలపై ఆధారపడని ఐక్యత ప్రమాదకరమనీ, కొద్దికాలమే ఆ ఐక్యత నిలుస్తుందని సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రామమనోహర లోహియా తన పార్టీ కార్యకర్తలను హెచ్చరించారు

సోషలిస్టుపార్టీ 6 వ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ పైవిధంగా చెప్పారు. ఉత్తరప్రదేశ్ శాసన సభలో పి యస్ పి, సోషలిస్టు సభ్యులు ఐక్యమయిన సంఘటననుగురించి ఆయనప్రస్తావిస్తూ తాత్కాలికంగా ఆ ప్రయత్నం తప్పని కాని, ఐక్యమయిన యునైటెడ్ పార్టీ, తరువాత సోషలిస్టుపార్టీ ప్రణాళికను ఆమోదించడంవలన, చెడుకొంత తగ్గిందని ఆయన అన్నారు.

సోషలిస్టుపార్టీ 1955 లో చేసిన విధాన ప్రకటన ప్రాతిపదికపై జరిగే ఐక్యతఅయితే తనకు బాగుంటుందని ఆయనన్నారు

ఐక్యతాక్రమంలో తాను కల్పించుకోననీ, సంప్రతింపులు జరపడంలో తనంత శ్రద్ధకూడాలేదనీ ఆయన చెప్పారు సోషలిస్టుపార్టీ జాతీయ సంఘాన్ని సంప్రదించకుండా సోషలిస్టు పార్టీలో పి యస్ పి వారితో ఐక్యం అయిన [illegible] సరైందికాదని ఆయన స్పష్టం చేశారు.

సోషలిస్టు ఐక్యతపై

ప్రేమభాసిన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 28

సోషలిస్టుపార్టీ జాతీయ సంఘం, సోషలిస్టు ఐక్యతపై చేసిన ముసాయిదా తీర్మానంలో "హర్షించదగిన అంశాలు చాలా వున్నాయి" అని ప్రజాసోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రేమభాసిన్ నేడొక ప్రకటన చేశారు.

కాని, సోషలిస్టుపార్టీ తన ఎన్నికల ప్రణాళికను ముందుగా ఆమోదించాలని పట్టుబట్టడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

కేంద్ర ఎక్సైజ్ శాఖ పునర్నిర్మాణ కమిటీ

జనవరి 11, 12 తేదీలలో హైదరాబాద్ రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 29

కేంద్ర ఎక్సైజ్ శాఖ నిర్మాణ, పరిపాలనా వ్యవస్థ నియమావళి, పాటివర్తింపు విధానాలను పరిశీలించి, ఈ శాఖను పనులను సుసంఘటితం చేసే ఉద్దేశంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం నియమించిన కేంద్ర ఎక్సైజు శాఖ పునర్నిర్మాణ కమిటీ జనవరి 11, 12 లలో హైదరాబాదుకు రానున్నది ఈ కమిటీకి భారత ప్రభుత్వ మాజీ కంట్రోలర్ ఆడిటర్ జనరల్ అయిన శ్రీ ఎ కె చాందా అధ్యక్షుడుగానున్నారు ఈకమిటీ మద్రాసు, శివకాశి ప్రాంతాలలో వాణిజ్య, పారిశ్రామిక ప్రతినిధులు కలుసుకొని అభిప్రాయాలు తెలుసుకున్న పిదపట హైదరాబాదుకు రానున్నారు

ఈ కమిటీ ఇంతకుముందే కలకత్తా, అహమ్మదాబాద్, కొచ్చిన్, కాన్పూర్, బొంబాయి పట్టణాలు సందర్శించి ఈవిషయమై అక్కడ కొంత సమాచారం సేకరించింది

యుద్ధ అవసరాలకు ఇతరులపై ఆధారపడరాదు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ ప్రసంగం

పూనా, డిసెంబరు 28

'మనం అవసరాలలో ఇతరులపై పూర్తిగా ఆధారపడకూడదు విపరీతంగా శ్రమించి, మన భుజస్కంధాలపైనే మనం ఆధారపడదాం' అని మహారాష్ట్ర ముఖ్య మంత్రి యం ఎస్ కన్నంవార్ నేడు ప్రజల నుద్బోధించారు

ఈ రోజు బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు

'ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో, ఆహార పదార్థాల ఉత్పత్తిని అధికం చేసి యుద్ధ ప్రయత్నాలలో జాతికి తోడ్పడాలి చైనావారిని మన భూభాగంనుండి పారద్రోలటానికి శ్రమించటం ఒక్కటే మార్గం

యుద్ధప్రయత్నాలనుండి ప్రజలను విముఖులను చెయ్యాలని ప్రయత్నిస్తున్న జాతీయ వ్యతిరేక శక్తులను గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మీరు వారినుండి జాగ్రత్తగా ఉండాలన్నారు.

పాకిస్తాన్ భారత్ పట్ల మార్పు వున్న స్వభావాన్ని విమర్శిస్తూ భారతదేశం పాకిస్తాన్‌తో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించుకో చూస్తోంది కాని పాకిస్తాన్ స్వభావం సహాయ నిరాకరణధోరణిలో ఉంది నేడు, చైనా దండయాత్రని సమర్థిస్తున్నారు చైనాతో సరిహద్దు సమస్యనె సంతకాలు చేసుకున్నారు. నిజంగా పాకిస్తాన్ భారతదేశంతో స్నేహంగా వ్యవహరించదలిస్తే మనతో అమితర్యలను వారనుసరించి వుండేవారుకాదు వారిచర్యలమూలంగా వారి స్వభావాన్ని అసహ్యంగుని వ్యక్తం చేశారు కాబట్టి వారితో స్నేహపూరితమైన ఒడంబడికలు కుదరటం దుస్సాధ్యం అన్నారు.

తిండిగింజల వ్యాపారస్తులకు శ్రీ పాటిల్ అభినందనలు

అసాధారణ పరిస్థితులలో ధరలు పెంచకుండా క్రమంగా తిండిగింజలను సరఫరా చేసినందుకు

బొంబాయి, డిసెంబరు 28

నేడు ఏర్పడిన అసాధారణ పరిస్థితులలో ధరలను అదుపులోవుంచి, ప్రజలకు క్రమంగా తిండి గింజలను సరఫరా చేయడంలో స్వయంగానే సరియైన పద్ధతులను అవలంబించినందుకు కేంద్ర, ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యస్ కె పాటిల్ వర్తకులను, ధాన్యం వ్యాపారస్తులను అభినందించారు.

దేశమంతటిలో వున్న నాలుగైదు లక్షలమంది తిండిగింజల వ్యాపారులు అవలంబించిన ఈ విధానాన్నే యితర వ్యాపార రంగాలకు చెందిన వారుకూడా అనుసరించడం చాలా బాగుంటుందని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

అఖిలభారత మోటారుకారు విడిభాగాల వ్యాపారస్తుల సంఘాల సమాఖ్యకు ప్రారంభోత్సవం జరుపుతూ నేడిక్కడ శ్రీ పాటిల్ ప్రసంగించారు

ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయిలలోవున్న మోటారు విడిభాగాలను అమ్మే వ్యాపారసుల సంఘాలు విలీనమై ఒక సమాఖ్యగా ఏర్పడినాయి భారతదేశం మొత్తంమీద వ్యాపారస్తులు అయిదు వేల మందివరకూ వున్నారు.

సమాఖ్య, బొంబాయిశాఖ కార్యదర్శి శ్రీ కులదీప్‌సింగ్ ప్రసంగిస్తూ దేశంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడిన తరువాత మోటారు విడిభాగాల ధరలను ఒక్క శాతం కూడా పెంచలేదని తెలియజేశారు తమ వ్యాపారానికి సంబంధించిన వారంతా స్వయంగా క్రమశిక్షణను అమలు జరుపుతామని మంత్రికి హామీ యిచ్చారు

రక్షణ మంత్రిత్వశాఖకు తమ నుండి ఏ సహాయం కావలసివస్తే, ఆ సహాయాన్ని అందించడానికి సిద్ధంగావున్నామనికూడ ఆయన తెలియజేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ గురువచన్ సింగ్ యాభైయొక్క వేలను రక్షణ నిధికిగాను శ్రీ పాటిల్‌కు అందజేశారు అంతకుముందు తమ సమాఖ్య తరఫున పదిలక్షల రూపాయలవరకూ విరాళమిచ్చామని చెప్పారు.

టిబెట్‌లో చైనా సైన్య సమీకరణ

తేజ్‌పూర్, డిసెంబరు 28

యుద్ధవిరమణ ప్రకటన చేసిన తరువాత టిబెట్ ప్రాంతంలో చైనా పెద్ద ఎత్తున సైనిక స్థావరాలను నిర్మించుకుంటున్నదని నేడిక్కడకు అందుతున్న సమాచారాన్ని బట్టి విశదమవుతున్నది.

సైనికులను సమీకరించుకోవడంతో బాటు, రోడ్లను విమానాశ్రయాలను నిర్మించుకొని టిబెట్‌లో సైనిక భారం పెంచుకొంటున్నారు.

టిబెట్టు రాజధాని నగరమైన లాసా, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలూ ఒక సైనిక శిబిరంలావుంది. రోజురోజుకూ చైనా సైన్యాలు వస్తూనే వున్నాయి.

ఇక్కడకందిన సమాచారాన్నిబట్టి, టిబెట్టులో పన్నెండూ, పద్నాలుగు డివిజన్ల చైనా సైన్యాలున్నట్లు తెలుస్తోంది

ఒక్కొక్క చైనా డివిజనులో పన్నెండూ, పదిహేను వేలమంది సైనికు లుంటారు.

ఈ సైన్యాలుగాక, టిబెట్టులో చైనా ప్రభుత్వం, 19-23 ఏండ్ల మధ్యగల టిబెట్టు యువ సైన్యాన్ని తయారు చేసింది.

టిబెట్టు సైన్యంలో సుమారు 7 వేల మంది ఉన్నారు వారికి ఉధృతమైన శిక్షణ యివ్వబడింది గాలి గుమ్మటాల ద్వారా సరఫరాలు పడవేయడం కూడ వారికి నేర్పబడింది

కొంతకాలం లామాలను కూడా కొంత సైనిక శిక్షణను పొందవలసిందిగా వత్తిడిచేస్తున్నట్లు కన్పిస్తోంది.

సైనిక వ్యూహంలో ఉన్నత విద్యాభ్యాసానికి గాను కొంతమంది టిబెటన్లను పెకింగ్‌కు పంపారు.

స్వల్ప కాలంలోనే, మెక్‌మాహన్ రేఖకు సమాంతరంగా ఉండే విధంగా మోటార్లు ప్రయాణం చేయడానికి వీలైన రోడ్లను చైనావారు నిర్మించారు. ఆరోడ్లను టిబెట్టులోపలి భాగంతో కలపడానికి వీలుగా వారు రోడ్లు వేశారు. మెయిన్ రోడ్డు కొన్నిచోట్ల మంచుతో కప్పబడినప్పటికీ, ప్రయాణానికి అవరోధంలేకుండా వుండేవిధంగా ఆ రోడ్లున్నాయి

టిబెట్టులో ఇప్పుడున్న మూడు విమానాశ్రయాలుకాక, మరో మూడింటిని నిర్మిస్తున్నారు. అవి పూర్తి కావస్తున్నాయి వాటి నిర్మాణంలో 7 వేల మంది టిబెట్టు కార్మికులు పాల్గొంటున్నారు. ఈ విమానాశ్రయాలు రాడార్ పరికరాలతో అమర్చబడ్డాయి

ఈ సైనిక సన్నాహాలదృష్ట్యా, చైనా చేసిన యుద్ధవిరమణ, తాను తిరిగి భారతదేశంపై కొత్తగా దాడిచేయడానికి సన్నాహాలకోసం వ్యవధిని పొందడానికేనని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

అమ్మకం పన్ను చట్టం సవరించాలి

డా. పి. యస్. లోకనాధన్‌కు పదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 29

ప్రస్తుతం అమలులోవున్న సేల్స్‌టాక్స్ చట్టంవల్ల వ్యాపారస్తులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని అందుచేత ఈ చట్టాన్ని సవరించాలని, ఆంధ్ర పదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రతినిధివర్గం ఇటీవల రాష్ట్రప్రభుత్వంచే రాష్ట్రంలో అమ్మకపుపన్నుల చట్ట వ్యాఖ్యానం పరిశీలించడానికై నియమించబడిన అధికారి డాక్టర్ పి యస్ లోకనాధన్‌కు విజ్ఞప్తి చేశారు

ఈ ప్రతినిధి వర్గంలో రాష్ట్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ బదరీ లోహాడే, ఉపాధ్యక్షులు శ్రీ మాచర్ల రామారావు, కార్యదర్శులు శ్రీ వాసుదేవ నాయర్, శ్రీ ఎ ఎస్ రాజగోపాల్, శ్రీ డి వి సూర్యనారాయణ, శ్రీ కె సి మెహతా వున్నారు

ప్రతినిధి వర్గం డా లోకనాధన్‌తో జరిపిన చర్చల్లో, ప్రత్యేకంగా క్రింది విషయాలపై నొక్కి వాదించారు

1 ఎక్సైజ్ డ్యూటీతోపాటు అమ్మకం పన్నుకూడా విధించబడే వస్తువులపై, జౌళీ వస్త్రాలు, పొగాకు, పంచదారలమీద విధించే రీతిగా అమ్మకం పన్నును అదనపు ఎక్సైజ్ డ్యూటీగా మార్చాలి

2 రాష్ట్రంలో తయారు కాబడే వస్తువులూ, దిగుమతి చేసుకోబడే వస్తువులపైనా మొదటిసారి విక్రయం సందర్భంగా మాత్రమే పన్ను విధించాలి

రాష్ట్రంలో తయారయ్యే వస్తువులపై ఈ విధంగా పన్ను విధించే విషయంలో ఉభయులకు ఏకాభిప్రాయం కుదిరిందిట గాని దిగుమతి చేసుకోబడే వస్తువుల విషయంలో పరిపాలనా సంబంధమైన వివరాలు సేకరించాల్సి వుందట

3 వ్యవసాయోత్పత్తి సరుకులమీద రాష్ట్రంలో మొదటిదఫా కొనుగోలు సందర్భంగా సింగిల్ పాయింట్ పన్ను విధించాలి

4 నిర్ణయించబడిన పన్నుకు వ్యతిరేకంగా (కోర్టుకు అప్పీలు కేసు విచారణయంలో) పన్ను చెల్లించకుండానే కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చును దీనికి 'స్టే' ఆర్డరు యిచ్చే అధికారం అప్పిలేట్ అథారిటీకి వుండదు అంటే సేల్స్ టాక్స్ అధికారులకు పన్ను వసూళ్ళు కొనసాగించడానికి గాని లేదా వసూలు నిలుపుదల చేయడానికి గాని అధికారం వుంటుంది

5 రాష్ట్రేతర ప్రభుత్వాలతో వ్యాపారం సాగించే సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం 'సి' ఫారాలపై సంతకాలు చేయకపోయినా, పన్ను విధింపుకు ప్రభుత్వంతో వ్యాపారం జరిపినట్లు సాక్ష్యాధారంవుంటే చాలు.

6 ఆంధ్రప్రదేశ్ అమ్మకపు పన్ను చట్టం ప్రకారం, వ్యాపారస్తులు ప్రభుత్వంతో జరిపే వ్యాపార సరకుల మీద 'టర్నోవరు' పై తో 1% అమ్మకం పన్ను చెల్లించాల్సివుంది. ఈ 'టర్నోవరు' పద్ధతి చాల దారుణంగా వుంది అందుచేత ఈ చట్టాన్ని సవరించాల్సిన అవసరం ఉన్నది.

7 రాష్ట్రంలో అగ్గిపెట్టెలమీద పన్ను 1% దాకా వున్నది ఇది కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ½% కన్నా కూడా ఎక్కువగా ఉంది అందువల్ల ఈ పన్నును కూడా బాగా తగ్గించడమో లేక, ఈ పన్నును ఎక్సైజ్ డ్యూటీలో కలిపి వేయడమో జరగాలి

నిర్బంధంగా ప్రావిడెంటు ఫండు

వందరూపాయల లోపు జీతం వున్నవారికి కూడా

మద్రాసు, డిసెంబరు 28

నెలకు వందరూపాయలకు తక్కువ జీతం వచ్చే ప్రభుత్వోద్యోగులు కూడా యికనుండి ప్రావిడెంటుఫండుకు తప్పనిసరిగా చెల్లించాలని నెలకొనివున్న జాతీయ అసాధారణ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయించింది

ఇప్పటివరకూ వంద రూపాయల లోపు జీతమున్న ఉద్యోగులకు ఈ నిర్బంధం లేదు

వందరూపాయలకు పైగా జీతం వచ్చే ఉద్యోగులు ప్రావిడెంటు ఫండుకు చెల్లించే రేటును హెచ్చించాలనికూడా ప్రభుత్వం నిర్ణయించింది

ఈ పథకం 1963 జనవరి మాసం జీతంనుండి అమలులోకివస్తుంది.

స్థానిక సంస్థలు, ఎయిడెడ్ స్కూళ్ళలోని ఉపాధ్యాయులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు వెలువడిన పత్రికాప్రకటనలో తెలియజేయబడింది.

హైద్రాబాద్‌లో జాతీయ రక్షణనిధికి విరాళాలు

హైదరాబాద్, డిసెంబరు 28

దక్షిణ మండలం ఉపాధ్యాయులు ఒకరోజు జీతం 1840 రూ॥లు జాతీయ రక్షణ నిధికి ఇచ్చారు

ఇదిగాక ఒకరోజు భోజనం టిక్కెట్లు అమ్మగావచ్చిన 192 రూపాయలు పిల్లలు సమకూర్చిన 55 రూపాయలు విరాళంగా వచ్చిన రెండు చేతి గడియారాలనూ వేలం వేయగా వచ్చిన 148 రూపాయలు ఇచ్చారు.

ఒక అటెండర్ శ్రీ మోహన్ దాస్ ప్రతినెల 2 రూ లు తమ జీతంనుండి ఇస్తామన్నారు.

హాలికావాడ ప్రైమరీస్కూలు హెడ్ మాస్టర్ శ్రీధర్ ఒకనెలజీతం, శ్రీ లియాకత్ అలీ, అబుల్ అజీద్ (హెడ్‌మాస్టర్లు) చేతి గడియారాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు ప్రతి నెలా రూ 300 లు వసూలు చేసి ఇస్తున్నారు.

ఉపాధ్యాయులలో దేశరక్షణ కర్తవ్యాన్ని పెంపొందించటానికి, బోధనా పద్ధతులను మెరుగుపరచటానికి "ప్రాథమిక విద్య" అనే మాసపత్రికను ప్రారంభించడానికి నిర్ణయించారు.

(వి వి.)

శ్రీ యం ముకురాయలింగ శేఖర్ వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజి ఆసుపత్రిలో ప్రత్యేకమైన చికిత్స కోసం చేర్పబడ్డారు.

బంగారు, వెండి ధరలు

విజయవాడ, డిసెంబరు 29

మధ్యాహ్నం 1 గంట

మేలిమి పాట్లా 10 గ్రా.	రు. 10 .00
మూలు 10 గ్రాములు	రు. 105.00
సవరను 8 గ్రాములు	రు. 87.00
వెండి 1 కిలోగ్రాం	రు. 301.00
వెండి 10 గ్రాములు	రు. 3.15

అటార్నీ జనరల్ నియామక సమస్య

రాజ్యాంగాన్ని సవరించడానికి భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 28

కేంద్ర న్యాయశాఖామంత్రి నే భారత అటార్నీ జనరల్ గా నియమించడానికి అనుగుణ్యంగా రాజ్యాంగాన్ని సవరించేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తోంది.

అవసరమైన యోగ్యతలు కలిగిన ఏమంత్రిఅయినా అటార్నీ జనరల్ గా వ్యవహరించడానికి వీలుగా రాజ్యాంగంలోని 76వ నిబంధనను సవరిస్తారు.

ఇందుకు సంబంధించిన బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెడతారు.

న్యాయశాఖామంత్రి నే అటార్నీ జనరల్ గా నియమించడాన్ని "ఒక రాజకీయ నిర్ణయం" గా ఇక్కడ అధికారవర్గాల్లో వ్యాఖ్యానించుతున్నారు.

అటార్నీ జనరల్ ఎప్పుడూ స్వతంత్ర ఆఫీసర్ గా లేదనీ, ప్రభుత్వ విధానాలను చర్యలనూ లీగల్ గా పున్యాయని వాదించడానికి మాత్రమే అతడు వుంటాడని ఈ వర్గాలవారు తెలుపుతున్నారు

రాజకీయ కారణాలతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానాలు న్యాయశాస్త్రదృష్ట్యా వున్నదీ, లేనిదీ పరిశీలించి చెప్పే స్వాతంత్ర్యం న్యాయశాఖామంత్రికి మొదటినుండీ వుందని, ఇందుకు అనేక ఉదాహరణలు చూపవచ్చుననీ కూడా అంటున్నారు.

ప్రాథమికోపాధ్యాయుల తొలగింపుపై ఐ. ఎన్. టి. యు. సి. నాయకుల ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 27

దేశరక్షణ ప్రయోజనాల దృష్ట్యా ప్రాథమికోపాధ్యాయుల రిట్రెంచిమెంటును రద్దుచేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం వచ్చే, రిపబ్లిక్ దినోత్సవం నాటినుంచి అమలుపరచనున్న గ్రామీణ వలంటీరు దళాలలో ఈ ఉపాధ్యాయుల సేవను వినియోగించుకోవచ్చునని రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు శ్రీయుతులు నవాబ్ ఖాన్, ఎస్ వెంకటస్వామి, కె ఎం ఖాన్ లు ఇటీవల ఒక సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (వి వి)

ఒంగోలు తాలూకాలో కలరా: 7 మంది మృతి

ఒంగోలు, డిసెంబరు 27

గుళ్ళకమ్మ నదిప్రక్క గ్రామం ఇనమనమెళ్ళూరులో కలరా తగిలి 5 మంది చనిపోయారు మద్దిరాలపాడు గ్రామంలో ఇద్దరు చనిపోయారు.

విశాలాంధ్ర

శాంతి, శాంతియుత సహజీవనవిధానాల ఆచరణ

సుప్రీం సోవియట్‌లో క్రుశ్చేవ్ నివేదికను వివరిస్తూ 'న్యూఏజ్' సంపాదకీయం

సోవియట్ యూనియన్ ప్రభుత్వాధిపతి చేసిన అతి ముఖ్యమైన విధాన ప్రకటన ఏ సమయంలోనైనా, యావత్ప్రపంచానికీ అత్యంత ప్రాధాన్యం కలిగిన ఘటన అవుతుంది. కాని, డిసెంబరు న సుప్రీంసోవియట్ సమావేశంలో ప్రధాని నికిటా క్రుశ్చేవ్ సమర్పించిన నివేదిక ముఖ్యమైన విధాన ప్రకటన మాత్రమేకాదు శాంతికై విశ్వవ్యాప్తంగా సాగే పోరాట పరిణామంలో నిర్ణయాత్మక ప్రాముఖ్యం కల్గినట్టి ప్రకటన అది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం తన చరిత్రలో ఒక ప్రధాన ఘట్టానికి చేరుకున్నట్లు ప్రస్ఫుటంగా నిరూపిస్తున్న ప్రకటన అది.

క్యూబా సమస్యపై ఇటీవల ఏర్పడిన అత్యంత ప్రమాదకరపరిస్థితిని సోవియట్ యూనియన్ పరిష్కరించినందులకు మానవాళి ఆ దేశాన్ని ప్రగాఢంగా ప్రశంసించింది. అట్టి మానవాళి క్యూబా ఘటనలపై క్రుశ్చేవ్ తన నివేదికలో ఇచ్చిన సునిశితమైన పరిశీలనను ఆహ్వానించింది, ఆ పరిశీలనను బలపరిచింది. అమెరికా సామ్రాజ్యవాదంయొక్క దురాక్రమణ శక్తులు క్యూబాపై దాడిచేసే ప్రమాదం ఏర్పడిన కాలంలో ప్రపంచం అణుయుద్ధపుటంచుకు చేరుకున్నంతగా ఇది వరకెన్నడూ చేరలేదు. మానవాళికి ఆ అణుయుద్ధగండం తప్పడానికి ప్రధాన కారణం క్రుశ్చేవ్, సోవియట్ ప్రభుత్వమూ చూపిన వివేకమూ, శాంతిపట్లగల భక్తీను. దాంతో ప్రపంచ శాంతి రక్షింపబడింది! క్యూబా భద్రతా, స్వాతంత్ర్యాలు సంరక్షింపబడ్డాయి.

గతవారాల్లో అణుయుద్ధ తీవ్ర ప్రమాదాన్ని తుడిచివేయడమన్నది, శాంతి విధానానికి ఘనమైన రాజకీయ, నైతిక విజయమని క్రుశ్చేవ్ సుప్రీంసోవియట్‌కు సమర్పించిన నివేదికలో సరిగ్గా వక్కాణించారు.

సోషలిజంయొక్క ఘనవిజయాలనూ, శాంతినీ సంరక్షించడం కోసం, మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలకు దృఢంగా కట్టుబడి, వివేకవంతమైన రాజకీయ రాజీలను ఆమోదించటానికీ, సోవియట్ యూనియన్ సర్వదా సిద్ధమేనని క్రుశ్చేవ్ స్పష్టంగా ప్రకటించారు. ఆ ప్రకటనను ప్రపంచమంతా హర్షించింది. శాంతియుత పద్ధతులద్వారా, పరస్పర సమస్యల పరిష్కారానికి పరస్పరం ఇచ్చిపుచ్చుకోవాలూ, రాజీలు అవసరం. అదే "ఆచరణలో శాంతియుత సహజీవనం"

క్యూబా సంక్షోభ సమస్యలో సోవియట్ యూనియన్ ఈవిధానాన్ని ఆచరణలో ప్రదర్శించింది. ఆ విధానపు ప్రధాన నిర్మాత, ఆ విధానానికే కట్టుబడి వుంటానని ఇప్పుడు పునః ప్రకటించింది.

యుద్ధానికై తహతహలాడే "పిచ్చివాళ్లు" ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోకూడదు, ప్రపంచాధిపత్యానికై తమ పిచ్చిపథకాలను కొనసాగించడానికి ఈ విధానం అనుమతిస్తుందని భావించరాదు. దురాక్రమణ శక్తులు తమ దురాగ్రహపు కుట్రలను కొనసాగించడానికి ప్రపంచ శాంతిశక్తులు అనుమతించవని, క్రుశ్చేవ్ ఈ పెద్దమనుష్యులను హెచ్చరించారు. వాస్తవంగా, శాంతి, సోషలిజమూ కోరే శక్తులు, సామ్రాజ్యవాద దురాక్రమణ శక్తులను అణచివేయగలవనీ, ప్రజల అభీష్టాన్ని పాటించేట్లు సామ్రాజ్యవాదాన్ని ఒత్తిడిచేయగలవనీ, క్యూబా ఘటనలు ఖచ్చితంగా రుజువుచేశాయి.

శాంతికై అచంచల పోరాటం జరపాలి

శాంతికి హామీ ఏర్పడేటందుకుగానూ, పట్టుసడలనట్టి నిర్విరామమైన పోరాటం జరపాలని, అదే సమయంలో క్రుశ్చేవ్ హెచ్చరించారు. న్యాయసమ్మతమైన రాజీసహాయంతో, క్యూబా సమస్యలో శాంతిశక్తులు యుద్ధాన్ని నివారించాయి. కాని, క్యూబాసంక్షోభం అంతటి స్థాయిలోనో, అంతకన్నా పెద్ద స్థాయిలోనో గనుక సామ్రాజ్యవాదులు మరోసంక్షోభాన్ని తెచ్చిపెడితే, శాంతిశక్తులు ప్రపంచాన్ని ఆ ప్రమాదంనుండి తప్పించగలవనే ఖచ్చితమైన పూర్తి హామీని ఎవరూ ఇవ్వజాలరు.

ప్రపంచ ప్రజలముందు ప్రగాఢమైన విశ్వాసమే క్రుశ్చేవ్ నివేదికలో ద్యోతకమవుతూంది. శాంతికై జరిగే పోరాటంలో ప్రజలు తమ నిర్ణయాత్మకమైన మాటను చెప్పగలరు, వారలా చెప్పితీరాలి కూడాను. శాంతి పోరాటంలో అత్యంత సత్వర సమస్యలివి: సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ, జర్మనీతో శాంతిసంధి, దాని ప్రాతిపదికపై పశ్చిమ బెర్లిన్‌లో మామూలు పరిస్థితి ఏర్పడడం.

నేటి అంతర్జాతీయ పరిస్థితి సందర్భంగా, శాంతిపోరాట వాదులకు, క్రుశ్చేవ్ సమర్పించిన నివేదిక చరిత్రలో ఒక పాఠ్యగ్రంథం, అంతేకాదు, పిడివాదంవలన ఉత్పన్నమయ్యే తీవ్రమైన ప్రమాదాలను సమగ్రంగా బట్టబయలు చేస్తుంది. క్యూబాఘటనల కాలంలోనూ, ఆఘటనల వ్యాఖ్యానంలోనూ పిడివాదం ప్రధాన ప్రమాదమని తేలింది.

నేడు పిడివాద ప్రమాదం, రివిజనిజం ప్రమాదం కన్నా తక్కువ ఏమీలేదు. అట్టి పిడివాదానికి వ్యతిరేకంగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం దృఢసంకల్పంతో పోరాటం సాగించాలని, కూడా ఆనివేదిక పిలుపు ఇచ్చింది.

బల్గేరియా, హంగరీ, జెకోస్లొవేకియా ఇటలీ దేశాలకమ్యూనిస్టు, వర్కర్సుపార్టీల మహాసభలు గతవారాల్లో జరిగాయి.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రవేశపెట్టబడిన పిడివాద దృక్పథాలను ఆమహాసభలు సరిగా విమర్శించాయి.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఇప్పటికే చీలదీసే దుస్సాహసిక కార్యకలాపాలకు పిడివాద దృక్పథాలు ప్రాతిపదికలైనాయి.

ట్రాట్స్కీ విధానాల్లో పడిపోతున్న పిడివాదులు

క్రుశ్చేవ్ ఈ విమర్శలను మరింత ముందుకు తీసుకువెళ్ళి, పిడివాదుల అవగాహనకుగల మూలాన్ని ఎట్టి తప్పు లేకుండా వేలెత్తిచూపారు. పిడివాదులు తమ సాహసాన్ని గురించి గొప్పలుచెబుతారు. కాని, నిజంగా వారికి సామ్రాజ్యవాదమంటే భయం, శాంతియుత ఆర్థిక పోటీద్వారా పెట్టుబడిదారీ విధానాన్ని ఓడించుట సాధ్యమనే విషయమందు వారికి అవిశ్వాసం, శాంతి, శాంతియుత సహజీవనపు లెనిన్ విధానాలతో పోరాడుతున్నారు, వారు ట్రాట్స్కీ విధానాల్లో పడిపోతూ, సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాలు ప్రపంచ యుద్ధాన్ని తెచ్చిపెట్టేందుకు ప్రోత్సహిస్తున్నారు, యుద్ధం లేకుండా సోషలిజం నెగ్గగలదన్న దానిలో వారు విశ్వాసాన్ని కోల్పోయారు.

నేడు పిడివాదంవలన ఏర్పడిన ప్రమాదం, సిద్ధాంతరంగంలో నిర్దిష్టమైన చర్చలకుమాత్రమే పరిమితమైలేదు. ఈ వైరితనం, కోట్లాది ప్రజలను భయపెట్టడంమాత్రమే చేయగలదు, తత్ఫలితంగా కోట్లాది ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమానికి దూరంచేస్తుందని క్రుశ్చేవ్ నొక్కి చెప్పారు.

యుద్ధంవలనా, లక్షలాది ప్రజలను చంపుటద్వారా మాత్రమే కమ్యూనిజం గమ్యాన్ని చేరుకోగలమని బహుశా ఆ వైరివాళ్లు నమ్మినట్లు కన్పిస్తారు.

అంతేకాదు అతివాదంయొక్క ఒంటెత్తు పోకడను పెంచి, పోషించేది సంకుచిత జాతీయవాదం, అది తిరిగిఅట్టి సంకుచిత జాతీయతత్వాన్ని పెంచుతుందని క్రుశ్చేవ్ చెప్పారు. పాలకవర్గ పార్టీ విధానాలపై ప్రజల భవిష్యత్తు చాలవరకు ఆధారపడివుంటుంది. అటువంటి పార్టీ అతివాద ఒంటెత్తు పోకడ పాలకవర్గ పార్టీ కార్యకలాపాల్లో ప్రదర్శితం కావడం సహించరానిది. శాంతి, యుద్ధమూ అనే కీలక సమస్యలపై, మానవజాతి భవిష్యత్తు ఆధారపడివుంది. అట్టి కీలకసమస్యలపై కమ్యూనిస్టు ఉద్యమం చేబట్టిన విధానానికి వ్యతిరేకంగా ఈ ఒంటెత్తు పోకడ ప్రదర్శించబడ్డది గనుక, అది మరింత ప్రమాదకారి అవుతుంది.

క్రుశ్చేవ్ సుప్రీం సోవియట్‌కు తన నివేదిక సమర్పించిన మూడురోజులకు, డిసెంబరు 15న, పెకింగునుండి వెలువడే 'పీపుల్సు డెయిలీ' పత్రిక ఒక సంపాదకీయం వ్రాసింది. ఆ సంపాదకీయంలో, ఇటీవల జరిగిన కమ్యూనిస్టు వర్కర్సు పార్టీలమహాసభల్లో పిడివాదం గురించి వచ్చిన విమర్శలపై దాడి సాగించింది. సోదర పార్టీలు చేసిన సౌహార్ద్ర విమర్శలను చైనా పార్టీ నిరాకరించినట్లుగా ఆ సంపాదకీయం ద్వారా ప్రకటించుకుంది. ఆ సంపాదకీయంలో క్రుశ్చేవ్ నివేదికను గురించి పేర్కొనలేదు. కాని, నివేదికలో పిడివాదులపై చేసిన విమర్శలకు సమాధానంగానే ఆ సంపాదకీయం ఉద్దేశింపబడిందనేది స్పష్టం. చైనా కమ్యూనిస్టుపార్టీని ఉద్దేశించి, ఈ విమర్శలన్నీ సాగాయని "పీపుల్సు డెయిలీ" భావించినదనేది స్పష్టం.

భారత కమ్యూనిస్టు సమితి కేంద్ర కార్యవర్గం డిసెంబరు 1వ తారీకున తన వైఖరిని స్పష్టంగా ఇట్లా చెప్పింది! "చైనా నాయకత్వమూ, ప్రభుత్వమూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సూత్రాలనూ, సిద్ధాంతాలనూ, ఘోరంగా ఉల్లంఘిస్తూంది"

భారత కమ్యూనిస్టుపార్టీ సమితి అంతకుముందు ఒకనెల క్రితం, సమావేశమై నెహ్రూ ప్రభుత్వంపట్ల చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుల తప్పు అవగాహనను, నిరాకరిస్తూ తీర్మానించింది.

శాంతియుత సహజీవనమూ, నూతనంగా విముక్తి పొందిన దేశాలపట్ల వైఖరీ, యుద్ధమూ-శాంతిసమస్యలపట్ల అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ఉమ్మడి అవగాహన ఏర్పడింది. అట్టి ఉమ్మడి అవగాహనను చైనా కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ఉల్లంఘించిందని భారత కమ్యూనిస్టుపార్టీకి నిశ్చయం ఏర్పడింది. భారతదేశంపట్ల చైనా పార్టీ తీసుకున్న వైఖరి ప్రపంచ శాంతికీ సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రయోజనాలకు భంగం కల్గించే సంకుచిత జాతీయ భావాలకు లోనైంది.

భారత - చైనా సరిహద్దు సమస్యపై, చైనాపార్టీ "సరైన వైఖరిని" తీసుకుంటే "చైనాయే విత్తును కొనసాగిస్తోందని" "కొంతమంది" చైనాను అభిశంసిస్తున్నారని, 'పీపుల్సుడెయిలీ' ముఖ్యంగా బాధను వెలిబుచ్చింది.

క్రుశ్చేవ్, భారతదేశ తటస్థ విధానాన్ని స్పష్టంగా తన నివేదికలో ప్రశంసించారు. ఆ విధానంవలన భారతదేశానికి ప్రపంచంలో ఘనమైన నైతిక, రాజకీయ విలువ పెరిగిందని ఆయన చెప్పారు. ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో భారతదేశ పురోగతిని ఆయన ప్రశంసించారు.

భారతదేశంపట్ల చైనావైఖరికి ప్రముఖ ప్రపంచ కమ్యూనిస్టులు చేసిన విమర్శలకు 'పీపుల్సు డైలీ' తన ఆగ్రహాన్ని వెల్లడిస్తూ యీ విధంగా వ్రాసింది: "నెహ్రూ ప్రభుత్వాన్ని, పాశ్చాత్య రాజ్యాలవైపుకు చైనా నెట్టిందని నిందించేవారు ఫలితాన్ని కారణంగా ఎంచి పొరబడుతున్నారు. చైనా - భారత వివాదం అంతటా ఏది తప్పు-ఒప్పు అన్న విషయంలో వారు గందరగోళపడుతున్నారు: "తటస్థంగా" ఉన్నట్లు నటిస్తూ చైనాను "సోవఒడంటూ" భారత అభివృద్ధి నిరోధకులకూ తమ రక్తబంధువులకూ వారు వాస్తవంలో దూస్తున్నారు."

భారతదేశంపై చైనా పెద్దఎత్తున దాడి చేసినప్పటినుండీ, చైనా కమ్యూనిస్టుపార్టీ అది ఆలోచించినట్లే ఆలోచించేవారూ కూడా ఈ భారత-చైనా సరిహద్దు వివాదంలో కమ్యూనిస్టులందరూ భారతదేశానికి వ్యతిరేకంగా చైనావైపు ఉన్నారనీ, లేకా ఉండాలనీ చెపుతున్నారు. భారతదేశంలో అభివృద్ధినిరోధకులు చైనా దురాక్రమణనుండి భారతదేశ రక్షణను, కమ్యూనిజంనుండి రక్షణగా చిత్రిస్తున్నారు.

అన్ని సోషలిస్టు దేశాలూ, అన్ని కమ్యూనిస్టుపార్టీలు, భారతదేశానికి వ్యతిరేకంగా చైనాను బలపరుస్తున్నాయని ప్రచారం చేస్తున్నారు. వారి ప్రచారమూ, పిరప్రచారమూ ఏకీభవించడంలో ఆశ్చర్యంలేదు.

అసలు నిజం పూర్తిగా తద్విరుద్ధమని ఇప్పుడు స్పష్టపడింది. భారతదేశంపట్ల చైనావైఖరికి కారణం, చైనాకమ్యూనిస్టు పార్టీకిగల పిడివాదపు అవగాహనయే. ఈ అవగాహనకూ, మార్క్సిజం - లెనినిజం సూత్రాలకూ, కమ్యూనిజం సూత్రాలకూ ఏమాత్రం సంబంధం లేదు.

ప్రపంచ శాంతికై గతంలో కన్నా మరింత ఉత్సాహంతో పని చెయ్యాలనీ, యుద్ధ మార్గాలను వదలకుండా వున్న సామ్రాజ్యవాద దురాక్రమణ శక్తులకు వ్యతిరేకంగా దృఢ నిర్ణయంతో పోరాడాలని క్రుశ్చేవ్, ఆత్మవిశ్వాసంతో తన నివేదికలో ప్రపంచ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కార్యాచరణలో శాంతియుత సహజీవనమంటే ఏమిటో క్రుశ్చేవ్ చెప్పారు. ఈ శాంతియుత సహజీవన విధానానికి ప్రపంచ కమ్యూనిస్టుఉద్యమం దృఢంగా కట్టుబడివుంది, ఈ విధానానికి వ్యతిరేకంగా చెప్పబడుతున్న వక్రభాష్యాలన్నింటినీ దృఢ సంకల్పంతో పోరాడాలనీ ఆయన విజ్ఞప్తిచేశారు.

మార్క్సిజం - లెనినిజాన్ని 81 కమ్యూనిస్టు వర్కర్సుపార్టీలు సృజనాత్మకంగా వర్తింపచేసిన తీరును క్రుశ్చేవ్ అద్భుతంగా ముందుకు తీసుకువెళ్ళారు. క్రుశ్చేవ్ మాట్లాడింది ఒక్క సుప్రీం సోవియట్‌ను ఉద్దేశించి మాత్రమే కాదు ఆయన యావత్ప్రపంచ ప్రజలనుద్దేశించి మాట్లాడారు ఆయన పలుకులు మనకు క్రొత్త విశ్వాసాన్ని, క్రొత్త ఆశనూ కల్గిస్తున్నాయి ఆయన పలుకులు మన అవగాహనకు అభివృద్ధి చేస్తాయి అవి, శాంతి, జాతీయ స్వాతంత్ర్యమూ, ప్రజాస్వామ్యమూ, సోషలిజముల కై మానవజాతి పోరాటాన్ని బలవత్తరం చేస్తాయి.

'న్యూఏజ్' (డిసెంబరు 19

మిణుగురులు

"కౌముది"

'పువ్వులలో యెవరమ్మా ?
దివ్వెలు ముట్టించినారు
కొమ్మకొమ్మ కెవరు మరి
తమ్ముల నతికించినారు
రాసులు పోశారేమే ?
బోసిపాప చిరునవ్వులు,
అమ్మా తలు కొత్తెను, పూ
రెమ్మలపై శశిరేఖలు!
ఇలపై మొలకెత్తినవా ?
మిలమిల మెరిసే చుక్కలు
చెట్లపైని, చూడే ఎంచక్కని
వెలుతురు ముక్కలు,'
అనగా విని అమ్మనవ్వి
అన్నది అన్నయ్యతో
కొంటీ, కావివి మింటను
మిలమిల మెరిసే చుక్కలు
దివ్వెలు కానేరవురా
మణులు కావు మిణుగురులు
శలభమ్మొక పురుగే మరి
మిణుగురులును పురుగులేను
అది వెలుగుల ద్వేషించును
ఇది వెలుతురు విరజిమ్మును
మంచిని ద్వేషించువాడు
నశించురా శలభం వలె
మార్పును పొదల దాల్చిన
ఘనుడు 'జ్యోతి'యై వెలుగును

సోవియట్ రష్యాలో ధరల అజమాయిషీ

సోవియట్ ప్రభుత్వం అస్తిత్వంలోకి వచ్చినదిలగాయతు ధరలను అజమాయిషీచేస్తూ తద్వారా ఆర్థిక కార్యకలాపాలను ఒక క్రమపద్ధతిలోకి తీసుకొని రావటానికి ప్రయత్నిస్తూ వచ్చింది.

కాని మొదటిరోజుల్లో యిది కష్టమైన పనే అయింది 1924 కు పూర్వం అంతర్యుద్ధం మూలంగా, విదేశీ సైనికజోక్యం మూలంగా దేశంలో స్థిరమైన కరెన్సీ లేకపోయింది అందువల్ల ధరలలో కూడా స్థిరీకరణ లేకపోవటం జరిగింది. తర్వాత ద్రవ్యసంస్కరణల ఫలితంగా కరెన్సీ స్థిరీకరింపబడింది. అయినప్పటికీ చిందరవందరగా వుంటూవచ్చిన వ్యవసాయోత్పత్తివల్లా, వ్యాపారంలో, చిన్నరకం పరిశ్రమల్లో, రవాణాలో వ్యక్తిగత యజమానుల ఆధిపత్యం వుండటంవల్లా అనేక యిబ్బందులు యేర్పడ్డాయి.

వ్యవసాయోత్పత్తి రెండుకోట్ల యాభైలక్షల కమతాల్లో చిన్నాభిన్నమై వుంటూ, చిల్లరవ్యాపారంలో 80 శాతం వ్యక్తిగత పెట్టుబడదార్ల చేతిలోవున్న స్థితిలో ప్రభుత్వం యొక్క ధరల అజమాయిషీ పరోక్షంగానే వుండగలుగుతుంది అందువల్ల ఈపని సమగ్రవంతంగా కొనసాగటానికి వీలుండదు. కాని ప్రజల ప్రయోజనాలపట్ల ఆసక్తిగల సోవియట్ ప్రభుత్వం ధరలను విపరీత లాభాలస్థాయికి పోనివ్వకుండా చర్యలు తీసుకొంటూ వచ్చింది ప్రభుత్వసంస్థలు ఉత్పత్తిచేసిన వస్తువుల ధరలను స్థిరీకరిస్తూ వచ్చింది.

మొత్తంమీద సరియైన ధరల అజమాయిషీ 1930-1940 దశ ఆరంభంలో మాత్రమే అనగా పారిశ్రామిక వ్యవసాయరంగాలకు సంబంధించిన అన్ని శాఖల్లో సంపూర్ణంగా, లేదా దాదాపు సంపూర్ణంగా జాతీయీకరణ జరిగిన తర్వాత మాత్రమే సాధ్యమయింది. ధరలను అజమాయిషీలో వుంచటానికి అప్పుడు మాత్రమే ప్రభుత్వానికి సమర్థవంతమైన ఆర్థిక సాధనాలు చేకూరాయి.

గత 30 సంవత్సరాల్లో సోవియట్ ప్రభుత్వం గొప్ప అనుభవాన్ని గడించింది ఈ అనుభవం యితర దేశాలకు కూడా చాలా ఉపయోగ పడుతుంది.

వివిధరకాల ధరల అజమాయిషీ

సోవియట్ దేశంలో నాలుగు విధాలైన ధరలువున్నాయి. దేశ పరివ్యాప్తంగా అమ్మకం అయ్యేవస్తువుల ధరలు ఒకరకం, సాధారణంగా యేదో ఒకే రిపబ్లిక్‌లో అమ్ముడయ్యే వస్తువుల ధరలు రెండవరకం. కేవలం స్థానిక మార్కెట్లలోనే అమ్ముడయ్యే వస్తువుల ధరలు మూడవరకం, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లో ఉత్పత్తిఅయ్యే వస్తువులు, రైతుల కమతాల్లో ఉత్పత్తిఅయ్యే వస్తువుల ధరలు నాల్గవ రకం.

ధరలను అదుపులో వుంచే మార్గాలు యీవివిధ రకాల వస్తువులకు వేరువేరుగా వుంటాయి.

మొదటి రకం వస్తువుల ధరలను అనగా బొగ్గు, నూనె, లోహాలు, యంత్రాలు, నిర్మాణాలకు కావలసిన వస్తువులు, ధాన్యం, పత్తి మొదలైన వాటి ధరలు సోవియట్ దేశ ప్రభుత్వ ప్లానింగు కమిటీచేత నిర్ణయింపబడతాయి. ఈ సంస్థ ఉత్పత్తిదార్లు సూచించిన ధరలను పరిశీలించి వాటిని గురించి వినియోగదార్ల అభిప్రాయాలను తీసుకొని ధరలను నిర్ణయిస్తుంది.

ఏదైనా ఒక కొత్తరకం యంత్రం నిర్మించబడి, అది ఇంకా పెద్ద యెత్తున నిర్మాణం కొనసాగని సందర్భంలో ప్లానింగు కమిటీ దానికి తాత్కాలిక ధరను నిర్ణయిస్తుంది ఇలా నిర్ణయింపబడే ధరలు సాధారణంగా ఒక సంవత్సరం వరకే అమల్లో వుంటాయి. ఆ తర్వాత క్రమమైన ధరలు నిర్ణయింపబడుతాయి.

రచన.

ప్రొఫెసర్ ఎ.ఎమ్.బిర్మన్

ప్రధానంగా ఏదో ఒక రిపబ్లిక్‌లోనే అమ్ముడుపోయే వస్తువుల ధరలను ఆ రిపబ్లిక్‌కు చెందిన ప్లానింగు కమిటీ నిర్ణయిస్తుంది అటువంటి వస్తువులు యితర రిపబ్లిక్‌లలో అమ్మబడినా వాటి ధరల్లో మార్పేమీ వుండదు. అమ్మబడే స్థలం చాలా దూరంలో వున్నప్పుడు మాత్రమే ధరల్లో రవాణాఖర్చులు చేర్చబడుతాయి. అటువంటి సందర్భాల్లో ఆయా మండలాలకు సంబంధించిన ధరలు అమలులో వుంటాయి.

దేశమంతా ధరల అమలుకోసం వివిధ మండలాలుగా విభజింపబడింది. దూరాన్నిబట్టి ఒక మండలంలో కంటే మరొక మండలంలో ధరలు ఎక్కువగా వుంటాయి. కొన్ని వస్తువులకు మూడు, నాలుగు మండలాలువుంటాయి. రవాణాకు యెక్కువ అవసరం అయితే ఆరు, యేడు మండలాలు వుంటాయి.

స్థానిక అవసరాలనుబట్టి స్థానికంగా ఉత్పత్తి చేయబడే వస్తువులకు శ్రామిక ప్రజా ప్రతినిధుల సోవియట్ల మండల నిర్వాహక సంఘాలు ధరలను నిర్ణయిస్తాయి సాధారణంగా యిలాంటి వస్తువులు ఆయా మండలాలకు బయట అమ్మబడవు అందువల్ల ధరల తేడాసమస్య రానేరాదు.

ఉత్పత్తి ఖర్చులపై - కొంతశాతం లాభం

పైన ఉదహరింపబడిన అన్ని సరకుల ధరల్లోనూ ఉత్పత్తిఖర్చులకు కొంతశాతం లాభం చేర్చబడి ధరలు నిర్ణయింపబడుతాయి.

సోవియట్ దేశ సంస్థల ఉత్పత్తిఖర్చుల్లో ఇతర దేశాల్లోలేని ఖర్చులు కొన్నివున్నాయి.

తాత్కాలికంగా అశక్తులైన వారికి అవసరంగా యిచ్చేధనం [illegible] ప్రధానమైనది. సోవియట్ దేశంలో శ్రామిక ప్రజలందరూ జబ్బులకు, ప్రమాదాలకు, తాత్కాలికంగా అశక్తులయ్యే యితర విషయాలకు భీమా చేయబడుతారు. ఇందుకు సంబంధించిన ఖర్చులు సాంఘిక భీమానిధినుండి చెల్లింపబడుతాయి ఈ నిధి కార్మికులు పనిచేస్తున్న ఆయా సంస్థలనుండే వస్తుంది. ఎక్కువ క్లిష్టతతో కూడిన పరిశ్రమల్లో ఇందుకు యెక్కువ మొత్తాలు కేటాయింపబడుతాయి.

కార్మికులకు ఉన్నత శిక్షణ నివ్వటానికీ, కొత్త విషయాలను కనిపెట్టటానికీ, [illegible], కార్మికులకు సాంస్కృతిక సౌకర్యాలను కల్పించటానికీ అయ్యేవ్యయం, ధరలకు చేర్చబడుతాయి.

ఇలా అయ్యే ఖర్చుల మొత్తం వేతనాల కయ్యే మొత్తంలో ఐదు మొదలుకొని పన్నెండు శాతంవరకూ వుంటుంది. మొత్తం దేశంమీద తీసుకొంటే యీ మొత్తం బ్రహ్మాండమైనదిగా వుంటుంది. ఇది ప్రధానంగా కార్మిక సంఘాలకే పోతుంది. అవే యీ మొత్తాలను ఖర్చు చేస్తున్నాయి.

ఇది వరకే తెలియ జేసినట్లు ధరల్లో లాభాలకూడా చేర్చబడుతాయి పోటీలు, ఉత్పత్తి సాధనాలు వ్యక్తిగత ఆస్తిగా వుండే స్థితిలేని సోవియట్ దేశ పరిస్థితుల్లో వ్యయంపైన మూడు మొదలుకొని ఐదుశాతం వరకు లాభం వేసుకోటం న్యాయమైన విషయంగా పరిగణింపబడుతున్నది అనగా వివిధరకాల వస్తువులకు వాటికయ్యే ఖర్చులనుసరించి ధరలు వుంటాయన్న మాట - బాలల దుస్తులు, పాదరక్షలు, పాఠ్యగ్రంథాలు, చాలారకాల ఔషధాలు, రసాయనిక పదార్థాలు, అనేకరకాల యంత్రాలు భవన నిర్మాణవస్తువులు మాత్రం లాభాలు లేకుండానే అమ్మబడుతాయి కాని ప్రజలచేత వినియోగాన్ని పరిమితంచేయవలసిన సారాయి, పేకలలాంటి వస్తువుల పైన లాభాలు మూడు మొదలుకొని ఐదు శాతంకంటె యెక్కువగా వేయబడుతాయి గృహోపకరణాలు, కొన్నిరకాల బట్టలు, రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్ సెట్లు, కొన్ని ఆహారపదార్థాలు మొదలైనవాటి వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించదలచుకొన్నా వాటిగిరాకీ (డిమాండు) యెక్కువగా వుండటంవల్ల గిరాకీనీ, సరఫరాను సంతృప్తిపరిచే ఉద్దేశ్యంతో వాటిపై లాభాలను కొద్దిగా యెక్కువగా వేయవలసి వస్తున్నది.

ప్రతి సంవత్సరం పరిశీలన

సోవియట్ దేశంలో జాతీయార్థిక రంగం ఒక పథకం ప్రకారం అభివృద్ధి చెందుతూవుంది గాబట్టి, ఆర్థికక్లిష్టతలు, స్పెక్యులేషను, ఇతర విషయాల ప్రభావం ధరలపైన పడదుగాబట్టి అవి స్థిరంగా వుంటాయి.

"సింగారింపు"

యం శంకరరావు

అయినప్పటికీ ధరలు మారకుండా వుంటాయనుకోకూడదు. ఏదైనా ఒక వస్తువు ఉత్పత్తి హెచ్చయి, ఉత్పత్తి ఖర్చులు తగ్గినప్పుడు దాని ధర పునఃపరిశీలింపబడుతుంది. సాలీనా వేలాది వస్తువుల ధరలు యీవిధంగా పునఃపరిశీలింపబడుతుంటాయి అలా పరిశీలింపబడి సాధారణంగా ధరలు తగ్గింపబడుతాయి.

~~కొన్ని సంవత్సరాల్లో~~ ఆదాయం పెరిగి, కొన్నిరకాల వస్తువులకు గిరాకీ బాగా పెరిగి ఆ గిరాకీ ఉత్పత్తి కంటే యెక్కువగా వున్నప్పుడుమాత్రం ఆయా వస్తువు ధరలు తాత్కాలికంగా హెచ్చింపబడుతాయి. ఇటీవలి సంవత్సరాల్లో యిదే విధంగా ప్యాసింజర్ కార్లు కొన్నిరకాల రగ్గులు, గృహోపకరణాల ధరలు, ఈ సంవత్సరం మాంసం, వెన్నల ధరలు కూడా పెంచబడ్డాయి. ఉత్పత్తి హెచ్చినకొద్దీ యీ వస్తువుల ధరలు తగ్గింపబడుతాయి.

పరోక్ష పద్ధతిని ధరల అజమాయిషీ

పైనచెప్పిన విషయాలు ప్రభుత్వ సహకార సంస్థలకు వర్తిస్తాయి ప్రభుత్వ సంస్థలకు వినియోగదార్ల సహకార సంస్థలకు, సమిష్టివ్యవసాయక్షేత్రాలు అమ్మే వస్తువులకుకూడా యివి వర్తిస్తాయి కానీ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు పట్టణాల్లోని సమిష్టివ్యవసాయక్షేత్రమార్కెట్లలో పౌరులకు వ్యక్తిగతంగా కూడా వస్తువులను అమ్ముతుంటాయి ఇదేవిధంగా సమిష్టి వ్యవసాయ క్షేత్రరైతులుసమిష్టిక్షేత్రాలనుండి తమకు వస్తురూపంలో లభించిన వస్తువులనూ, తమ వ్యక్తిగత కమతాల్లో ఉత్పత్తి చేసుకొన్న వస్తువులనూ అమ్ముకుంటారు పట్టణాల్లోని కొందరు ప్రజలుతాము పండించుకొన్న కూరగాయలు, పండ్లు, పువ్వులు, మొదలైన వాటినికూడా మార్కెట్టులో అమ్ముకుంటూంటారు దేశ ప్రమాణాన్నిబట్టి చూస్తే యీ మార్కెట్లు చిన్నవే. ఐనా వాటిలో వ్యాపారం బాగానే జరుగుతుంటుంది. ప్రభుత్వం ఇక్కడి వస్తువుల ధరలను ప్రభుత్వ వాణిజ్య వ్యవస్థలో వలెగాక వేరే విధంగా అజమాయిషీలో పెడుతుంది.

ఖచ్చితంగా చెప్పాలంటే యిక్కడి ధరలపై ప్రత్యక్షంగా అజమాయిషీ జరగదు ఇక్కడి వస్తువులగిరాకీ, సరఫరాల పరిస్థితినిబట్టి రూపొందిన ధరలకు అమ్మబడుతూ వుంటాయి.

అయినప్పటికీ యిక్కడ ధరలు పరోక్షంగా అజమాయిషీ చేయబడుతుంటాయి. ప్రభుత్వ, వినియోగదార్ల సహకారసంస్థల షాపుల్లో ఇదేరకం వస్తువులకువుండే ధరలనుబట్టి ఈ మార్కెట్టులోనిధరలు అజమాయిషీఅవుతుంటాయి.

ఈ స్థానికమార్కెట్లలోజరిగే వ్యాపారం దేశం మొత్తంమీదజరిగే వ్యాపారంలో అర శాతం మాత్రమే వుంటుందన్న విషయాన్ని యిక్కడ గమనించవలసివుంటుంది. అందువల్ల ఇక్కడ అమ్మబడే వస్తువుల ప్రభావం దేశం మొత్తం మీద ధరల స్థాయిపైన యేమాత్రం పడదు.

బెర్లిన్ నగరంలో బౌద్ధాలయం

సింహళంనుంచి వచ్చిన ముగ్గురు బౌద్ధ భిక్షువులు పశ్చిమ బెర్లిన్‌లో వున్న బౌద్ధాలయాన్ని నిర్వహించడానికి నిర్ణయించారు. వీరంతా కొలంబోలో వున్న ధర్మదూత సంఘం సభ్యులు.

1926 లో 'డెహ్లెన్' వైద్యుడొకడు, పశ్చిమ బెర్లిన్‌లోని ప్రహనాలో ఈ ఆలయాన్ని కట్టించారు ఈ ఆలయం ఆసియాలోవున్న బౌద్ధదేవాలయాలని పోలివుంటుంది.

చైనా తన పంథాను తిరిగి పరిశీలించుకోవాలి

జెక్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ప్రధాన కార్యదర్శి నొవోత్నీ ఉపన్యాసం

జెకోస్లొవేకియన్ కమ్యూనిస్టుపార్టీ 12వ మహాసభనుముగిస్తూ ప్రధాన కార్యదర్శి అంటోనిన్ నొవోత్నీ చేసిన ఉపన్యాసంలో మహాసభకు చైనా ప్రతినిధివర్గం అందజేసిన లేఖను ప్రస్తావించారు ఆ లేఖను చదివారు దానికి సమాధానం ఇచ్చారు పెకింగ్ పీపుల్సు డైలీ ఈ ఉపన్యాసాన్ని "చైనా వ్యతిరేకమ"ని పేర్కొంది ఆయన ఉపన్యాసంలో కొన్ని ముఖ్యభాగాలను టాస్ రిపోర్టునుంచి దిగువ యిస్తున్నాము.

మన మహాసభ ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను ప్రకటించారు. సోదర కమ్యూనిస్టు-కార్మిక పార్టీల ప్రతినిధి వర్గాలు తమ తమ సందేశాలను వినిపించారు. ఆ రెండింటికీ అనుగుణంగా వుండేటట్లుగా ముగింపు ఉపన్యాసం ఇస్తున్నాను. చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గ నాయకుడు కామ్రేడ్ వూ సియూ-చ్యాన్ ఉపన్యాసం గురించి రెండు మాటలు చెపుతాను. ఆ ప్రతినిధివర్గం అందజేసిన ఉత్తరాన్ని చదువుతాను.

[ఎ నొవోత్నీ ఆ లేఖను చదివేరు అల్బేనియను నాయకులు విభేదాలు కలిగిస్తున్నారని మహాసభలో చేసిన విమర్శల వలన విభేదాలు మరింత బిగిసిపోతాయనీ, సమైక్యభావం లోపిస్తుందనీ ఆ ఉత్తరం సారాంశం]

మన పార్టీ ఎప్పుడూ తన అంతరంగిక వ్యవహారాలలో కీలక విషయాలపై శ్రద్ధగా పనిచేసింది మన దేశంలో సోషలిజం నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై పనిచేసింది. ఆ పనినిర్వహణలో మన పార్టీ సాధారణ సభ్యులూ, శ్రామిక ప్రజానీకమూ మనతో చాలా సన్నిహితంగా సహకరించారు.

చర్చలు

కేంద్ర కమిటీ యావత్తు పార్టీ, శ్రామిక ప్రజానీకానికి ఎదుట అనేక విషయాలనూ, సూచనలనూ చర్చకు పెడుతుంది వాటిమీద దేశవ్యాపితంగా చర్చలుజరుగుతాయి ప్రజల దృక్పథాలనూ అభిప్రాయాలనూ జాగ్రత్తగా పరిశీలించి అంతిమనిర్ణయం తీసుకుంటుంది ఆ విషయం అందరికీ తెలుసు ప్రజానీకంలో మన పనీ, అసలు మొత్తం పార్టీపనీ ఈ అవిభక్తి నియమాన్నే అనుసరిస్తూంది.

ఈ సూత్రాన్ని అనుసరించటం వలన పార్టీ జీవితాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంఅయింది. పార్టీలో మహోన్నత సంస్థ అయిన మహాసభ కార్యకలాపాలకు, దాని కేంద్ర కమిటీ కార్యకలాపాలకు కూడ ఇది ఎంతో లాభకరం.

మనం సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలంటే ఆ నిర్మాణానికి సూత్రాలేమిటో ఎటువంటి పరిస్థితులుండాలో శ్రామిక ప్రజానీకానికి తెలిసివుండాలి అదీ మన అభిప్రాయం ప్రజానీకం పార్టీ నాయకత్వాన సోషలిజాన్ని నిర్మిస్తారు. వస్తు నిర్మాతలు వారే.

కేంద్రకమిటీ నిర్ణయాలు సరియైనవనే విశ్వాసం ఏర్పడినప్పుడు, తమ దృక్పథాలకూ, అభిప్రాయాలకూ అవి అనుగుణంగా ఉన్నాయని గమనించినప్పుడు శ్రామిక ప్రజానీకం వానిని అమలుజరుపుతారు అల్లాం

(మిగతా 4వ పేజీలో)

పండుగ బొట్లు

చిత్రం : పిరిశెట్ట అమ్మిరాజు

మన జీవాంగము లన్నియు నిర్ణీతమైన పద్ధతులలో పనిచేసినప్పుడే మనము లయబద్ధమైన జీవితాన్ని అనుభవిస్తాము. కానిఅందులో ఏ ఒక్కటైనా పని చేయనప్పుడు జీవిత క్రమం తప్పుతుంది సాధనా సిద్ధమకరధ్వజ అన్ని విధాల బలవర్ధకమైన ఔషధం ఇది తిరిగి త్వరగా ఆరోగ్యమును చేకూర్చి మరియుఅప్పటినుండి లయబద్ధమైన జీవితాన్ని నిర్వహించ గలుగుతుంది

సాధనాసిద్ధ మకరధ్వజ

సాధనా ఔషధాలయ
ఢాకా
సాధనా ఔషధాలయరోడ్, కలకత్తా - 48.
అధ్యక్ష - డా॥ యోగేష్‌చంద్రఘోష్,
యమ్ ఏ ఆయుర్వేద-శాస్త్రి, ఎఫ్ సి యస్ (లండన్)
ఎమ్ సి యస్ (అమెరికా) భాగల్పూర్ కాలేజి
మాజీ ప్రొఫెసర్
కలకత్తా కేంద్రం ఆయుర్వేదాచార్య
డా॥ నరేష్‌చంద్రఘోష్, ఎమ్ బి బి యస్ (క

జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో ఆంధ్ర జట్టు ఓటమి

బెంగుళూరులో జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్పు పోటీల్లో, రైల్వేజట్టు ఆంధ్రప్రదేశ్ జట్టును రెండు గోలులతో ఓడించి, సెమీఫైనల్సుకు చేరింది.

ఆంధ్రజట్టు ఓటమి ఆంధ్రులకు తీవ్ర ఆశాభంగాన్ని కల్గించిందని చెప్ప వచ్చు. ఎందువల్లనంటే, భారతదేశంలో అత్యంత ప్రముఖ ఫుట్‌బాల్ జట్లలో ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టుఒకటి గతంలో ఆ జట్టు సాధించిన విజయాలనుబట్టి, ఆజట్టుకుగల పేరునుబట్టి, ఈ జాతీయ పోటీల్లో ఘనవిజయాన్ని సాధిస్తుందని ఆశించడం అత్యాశ కానేరదు. కాని మనం ఆశించినట్లుగా జరగదనుకోండి. అందులోనూ ఆటల్లో మన ఆశలు నిల బెట్టలేకపోయిందడంకూడా కద్దు.

అయితే, ఆంధ్రజట్టు ఏ చిన్న జట్టు మీదనో మాత్రం ఓడిపోలేదు. జాతీయ ఛాంపియన్లుగా వున్న రైల్వే జట్టుపై ఓడిపోయింది.

రైల్వేజట్టు ఘన విజయాన్ని సాధించడంలో సందేహంలేదు. వారి విజయానికి వారి ఆటలో రెండు అంశాలు ప్రధాన కారణాలు. (1) ఆ జట్టులో ఫార్వర్డు గోలుకు సమీపంలో వున్నప్పుడు, బంతిని గోలులోకి కొట్టడంలో నేర్పుగానూ, తుపాకీ గుండులా దూసుకుపోయేటట్లు కొట్టడంలో నూ ప్రావీణ్యం చూపారు. (2) ఆ జటు



బెంగుళూరులో జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో ఈనెల 25న ఢిల్లీజట్టు ఆంధ్రకు రెండవసారి గోలుకొడుతున్న దృశ్యం

డిఫెన్సు ఆటగాండ్రు, ముఖ్యంగా గోలుకీపరు బర్కత్ అద్భుతనైపుణ్యాన్ని ప్రదర్శించడం.

ఆటను చూడడానికి 25 వేల మంది ప్రేక్షకులు వచ్చారు. ఆట మొదటి అర్ధ భాగంలోనే రైల్వే జట్టు ఆంధ్ర జట్టుపై రెండు గోలులు చేసింది. ఆ తర్వాత అర్ధ భాగంలో ఆంధ్రజట్టు ఎంత ఉంటూలుపడినా, ప్రయోజనం లేకపోయింది. రెండవ అర్ధ భాగంలో ఆంధ్ర జట్టు చాలా కష్టపడి ఆడింది. మన జట్టు ఆటలో ఒక బలహీనత వుంది. డిఫెన్సు ఆటగాండ్రమధ్య సరైన అవగాహన లేకపోయింది. ఫార్వర్డ్సు బంతిని గోలులోకి కొట్టడంలో నేర్పు తక్కువ.

అంతకుముందు ఆంధ్రజట్టు ఢిల్లీ జట్టును 4 గోలులలో ఓడించింది.

నిన్న జరిగిన పోటీల్లో మద్రాసు గుజరాతు జట్టును రెండు గోలులలో ఓడించింది. ఆట ఏ మాత్రం ఆసక్తిదాయకంగా లేదు.

డేవిస్‌కప్పు టెన్నిస్

ప్రపంచ ప్రసిద్ధిపొందిన డేవిస్‌కప్పు టెన్నిస్ ఫైనల్సులో ఆస్ట్రేలియా జట్టు, ఛాంపియన్ షిప్పును నిలబెట్టుకుంది.

వింబుల్డన్ ఛాంపియన్ రాడ్‌లావర్, (ఆస్ట్రేలియా) మెక్సికో ఛాంపియన్ ఓసునాను అతి సునాయాసంగా ఓడించాడు. సింగిల్స్ ఆట చాలా బాగుంటుందని, ఓసునా గట్టిపోటీ ఇవ్వగలడనీ ఆశించారు. కాని అతడు తన నేర్పును చూపలేకపోయాడు.

మరో ఆస్ట్రేలియా ఆటగాడు, మాజీ వింబుల్డన్ ఛాంపియన్ నీల్ ఫ్రేజరు పాలఫాక్సును అతికష్టంతో ఓడించాడు.

డబుల్సులో లావర్, ఎమర్సన్‌లు, ఓసునా, పాలఫాక్సులను సునాయాసంగా ఓడించి, ఆస్ట్రేలియా దేశానికి పేరు తెచ్చారు.

గత పదమూడు సంవత్సరాల్లోనూ ఈ డేవిస్ కప్పును ఆస్ట్రేలియాజట్టు గెలువడం ఇది పదకొండోసారి.

ఆస్ట్రేలియా జట్టుపై ఓడిన మెక్సికో ఆటగాండ్రు, భారతదేశ ఆటగాండ్రపై ఈ డేవిస్ కప్పు పోటీలో నెగారు. భారతదేశంలో ఈ నెలలో ఈ పోటీ జరిగింది.

క్రికెటు

దక్షిణమండలి పాఠశాలల క్రికెటు పోటీల్లో హైదరాబాదుజట్టు ఆంధ్రజట్టుపై ఇన్నింగ్సూ, 44 పరుగుల తేడాతో సునాయాసంగా గెల్చింది. ఇంటివరకు అయిన హైదరాబాద్ జట్టు, మద్రాసు జట్టుతో ఈనెల 29, 80, 81 తేదీలలో తిరువనంతపురంలో ఆడుతుంది.

హైదరాబాద్ జట్టు ఆంధ్రజట్టు కన్నా, అన్నిరంగాలలోను అధిక్యతగల్గిన జట్టు. హైదరాబాద్ మొదటి ఇన్నింగ్సులో ఆంధ్రజట్టును 86 పరుగులకూ, రెండవ యిన్నింగులో 103 పరుగులకూ ఔట్ చేసింది. హైదరాబాద్ జట్టు 233 పరుగులు చేసింది.

అంతకుముందు ఆంధ్రజట్టు కేరళపై నెగ్గింది.

గంజీ ట్రాఫీ పోటీల్లో హైదరాబాద్ జట్టు మైసూరుజట్టుపై 6 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది ఈ విజయానికి ప్రధాన కారకుడు జయసింహా అని చెప్పవచ్చు. అబ్బాస్ అలీ బేగ్ పెద్దగా నైపుణ్యాన్ని ప్రదర్శించలేకపోయాడు.

హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్సు 860, రెండవ ఇన్నింగ్సు 4 వికెట్లకు 128, మైసూరు మొదటి ఇన్నింగ్సు 261, రెండవ ఇన్నింగ్సు 220

ఈ విజయంతో ఇప్పటికి దక్షిణ మండలంలో హైదరాబాద్‌జట్టు ప్రథమ స్థానం పొందింది. హైదరాబాదుకు 25, మద్రాసుకు 28 పాయింట్లు వచ్చాయి. ఈ రెండుజట్లూ, ఆంధ్రజట్టుతో ఆడవలసి వుంది.

నౌహోత్సి ఉపన్యాసం

(8వ పేజీ తరువాయి)

టప్పుడే ఆ నిర్ణయాలు వారి స్వంత నిర్ణయాలు అవుతాయి.

అంతర్జాతీయ విధానంలోని మూల సమస్యలమీద ఒకే విధానాన్ని మనం అనుసరిస్తాం. మధ్య మధ్య ఆ సమస్య యొక్క ప్రాముఖ్యతనుబట్టి, యాలిబట్టు పార్టీకి దానిని నివేదిస్తాం. అదీ మనం పనిచేసేపద్ధతి ఆ పద్ధతిని మనం విడకం. పైపెచ్చు దానిని విస్తరింపచేస్తాం.

యూనిట్లు కేవలం ప్రజానీకం యొక్క అత్యధికంగా పాల్గొనేటట్లూ, దేశఅంతరంగ జీవితంలోని సమస్యలన్నింటినీ పరిష్కరించేటందుకూ మా పార్టీ సభ్యులంగా గాఢమైనపరిజ్ఞానం, విశాలదృష్టి, కలిగి మన పని సమస్యలను, మన అభివృద్ధిని గురించి యదార్థంగా కృషి చేసేటట్లూ, అంతర్జాతీయ సమస్యల విషయంలో శ్రద్ధ తీసుకొని వాని అర్థం చేసుకొనేటట్లూ చేయడానికి మనం చేసిన పని చాలా తక్కువ అనికూడా చెప్తాము.

అందుచేత కొత్త అల్బేనియన్ లేబర్‌పార్టీ పరిస్థితిని బయటపెట్టడం వలన మన మహోన్నత అంతర్జాతీయ క్రామిక వర్గ విక్యత కు నష్టం కలిగిస్తారాందనీ, ఆ పార్టీమీద బహిరంగంగా ఏకపక్ష కృతంగా దాడి చేస్తూందనీ చైనా కమ్యూనిస్టుపార్టీ, రాయబారవర్గ నాయకుడు కామ్రేడ్ చౌ ఎన్‌లై వ్యక్తపరచిన అభిప్రాయంతో ఏకీభవించలేకపోతున్నాము

దాపరికం వద్దు

కృశ్చేవ్ మాటుకొని, అల్బేనియన్ లేబర్ పార్టీలోవున్న ప్రమాదకర పరిస్థితికి సంబంధించిన సత్యాన్ని దాచమనా? ఆ పార్టీలో ఏం జరుగుతూందో తెలియని విధంగా మేము ప్రపంచ జీవితానికి బలిగాలేము.

ఆల్బేనియా నాయకులు తాము చేస్తున్న పనులద్వారా తమ్ము సోషలిస్టు శిబిరానికి దూరం చేసుకొంటున్నారు. తమ విధానంద్వారానూ, లెనినిస్టు ధ్యేయానికి విరుద్ధమైన చాదులద్వారానూ తామే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వారికి దూరం అవుతున్నారు. ఈ విషయాన్ని మా పార్టీ కంతకూ తెలియకుండా దాచిపుంచమని ఎవ్వరూ చెప్పజాలరు.

అల్బేనియా నాయకులు చేసిన ప్రకటనలనుగాని, వానికి చైనా కమ్యూనిస్టుపార్టీ ఇచ్చిన తోడ్పాటునుగాని అంగీకరించలేము

ఈ సందర్భంలో నేను మళ్ళీ ఇంకో మాట చాలకుండి ప్రతినిధుల తమ ఉపన్యాసాలలో పేర్కొన్న అంశాన్ని చెప్తాను. తన విప్లవాత్మక మార్గంలో చైనా కమ్యూనిస్టుపార్టీ సాగించిన కార్యకలాపాలను మన పార్టీ, మన ప్రజల్లూ ఎంతో గొప్పగా భావిస్తాయి. అభివృద్ధి నిరోధక బూర్జువావర్గాన్ని, సామ్రాజ్యవాదుల్నీ, దేశ వ్యవహారాలలో జోక్యం పెట్టుకొన్న విదేశీయుల్నీ ఎన్నో ఏళ్ళపాటు అది ఎదుర్కొంది. చాంగ్ కై - షేక్‌ను ఓడించడం ద్వారా చైనాలో స్వాతంత్ర్యం, సోషలిజం, సంపన్నత నెలకొల్పింది

మీ యందు మా కున్న ఈ గౌరవభావంతోనే అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ ఐక్యతతో అవినాభావంగా ముడిపడి వున్న ప్రధాన అంతర్జాతీయ సమస్యల యెడ మీ దృక్పథాన్ని తిరిగి పరిశీలించు కోవలసిందిగా కోరుతున్నాము 1957 నాటి ప్రకటన, 1960 నాటి 81 దేశాల కమ్యూనిస్టు - కార్మిక పార్టీ ప్రతినిధుల ప్రకటన వచ్చిన తర్వాత కూడ ఆ దృక్పథం ఒకేమాదిరిగా వున్నదుతూంది.

క్యూబా సముద్రప్రాంత సంక్షోభంలో సోవియటు యూనియను సరియైన పంథానే అనుసరించింది. ప్రపంచం ఆనాడున్న పరిస్థితులలో అంతకన్న మంచి మార్గంలేదు - అని ఆఖరున మళ్ళీ ఇంకోమారు చెప్తున్నా.

అమెరికను సామ్రాజ్యవాదులకు కావలసిందేమిటి? క్యూబా విప్లవ విజయాలను నిర్మూలించి, అక్కడ పెట్టుబడిదారీ ప్రభుత్వాన్ని నెలకొల్పడం. ఎన్నో ఏళ్ళుగా వారి ప్రయత్నంలో వున్నారు.

స్వతంత్ర క్యూబా

అయితే విప్లవకర క్యూబా స్వతంత్రంగానే వుండగలిగింది అమెరికనులు వెనక్కి తగ్గవలసి వచ్చింది భవిష్యత్తులో క్యూబా ప్రజలు తమ అభీష్టాల కనుగుణంగానే తమ జీవితాలను తీర్చిదిద్దు కొంటారు

దాని అర్థం మనం చేతులు ముడుచుకు కూర్చొంటామని కాదు. ఈ విషయం నా నివేదికలోనే ఒకమారు చెప్పాను మళ్ళీ చెప్తున్నా. భవిష్యత్తులో కూడ సామ్రాజ్యవాదం శాంతికి భంగం కలిగించే పనులు చేస్తుంది. వాటిని మనం జాగ్రత్తగా కనిపెట్టి వుండాలి మనం ప్రతుత్తులం కాకూడదు అందుచేత భవిష్యత్తులో కూడ దేశరక్షణ కార్యకలాపాలను బలపరచుకొంటాము

మనము క్యూబా ప్రజలకు అండదండగా వుంటాము వారంటే మనకు చాల సదభిప్రాయం వుంది. నూతన సోషలిస్టు జీవిత నిర్మాణంలో వారికి యథాశక్తి తోడ్పడుతాం

ఈ మహాసభలో వ్యక్తంఅయిన మన పార్టీలోని ఐక్యతా, మన ప్రజల స్నేహ భావికతము, స్వార్థరహితము, న్యాయబద్ధమూ అయిన శమ ఇవి మనం చూపిన పథకాలు విజయవంతంగా నిర్వహింపబడతాయనడానికి సూచిస్తున్నాయి.

వింతలు - విశేషాలు :

చిత్రలేఖనంలో ఆరితేరిన వానరాలు

బ్రిటన్‌లోని మన్‌చెస్టర్ విశ్వవిద్యాలయంలోని జంతుశాస్త్రశాఖకు చెందిన ప్రొఫెసర్ మి. రాక్స్ ఒక మూడేళ్ళ, కోతికీ, ఏడేళ్ళ వయస్సుగల ఆడ, మగ 'చింపాంజీ' కోతులకూ, చిత్రలేఖనం, పెన్సిల్‌తో రేఖాచిత్రాలువ్రాయడం,కుంచెలతో వాటికి రంగువేయడం నేర్పాడు. ఆ పని అవి అతి సరదాతో, ఉత్సాహంతో నేర్చుకున్నాయి. అవి వేసిన చిత్రాలలో కొన్ని అందంగావున్న వాటిని ఏరి, వివిధ దేశాలలోని కళాశాలల అధికారులకీ, కళయొక్క చరిత్ర తెల్సిన నిపుణులకీ, కళాఖండాలు అమ్మేవారికీ, అవి కోతులు వేసినవని చెప్పకుండా, పరిశీలనకి పంపారు. కొన్ని విమర్శకులు, చాలామంది అవి అందంగా వున్నాయనీ, బాగున్నాయనీ అభిప్రాయపడ్డారు.

కాగా అనివేసిన చిత్రాలలో చాలా బాగున్న చిత్రాలుకూడా మనలోవీ చాదిరంజేశ్‌లో పు వాలబాలకులు వేసిన బొమ్మలులా ఉన్నాయనీ, అవి ఒక క్రమపద్ధతిలేకుండా ఏవో వంకర టింకర చిత్రాలుగీస్తాయనీ, రంగులని ముక్కుమక్కలుకింద వేస్తాయని ప్రొఫెసర్ రాక్స్ తెలియచేశారు అయినా వీటిని కోతిపురులు మాత్రం, వాటిలో ఆధునిక కళలో వరెనే ఒక సమన్వయత, సందులశక్తి ఉందనీ, కాగా వాటి లక్ష్యమేమిటో తెలియచేయటలేక కనుగొనటంలేదని వివరించారు. అందుచేత ప్రొఫెసర్ రాక్స్ వానరాలకి కూడా సౌందర్యమున్న జ్ఞానం వుందని వాదిస్తాయి ఒకకోతికి ఒకకుంచె, రంగు పెన్సిలుయిచ్చి, వాటికి అది ఉపయోగించడం నేర్పినట్లయితే అవి ఎంతో సరదాగా ఏవోబొమ్మలు వేస్తాయనికూడా వాటికి అనివేసే బొమ్మలు మనయిచ్చే రంగులమీద కాగితం యొక్క వైశాల్యం మీద ఆధారపడి ఉంటుందని అంటాడు ఒక కాగితంమీద చదరపు గీతలూ, చుక్కాలూ చుట్టి యిస్తే అవి అటువంటి బొమ్మలే గీయడానికి ప్రయత్నిస్తాయట.

ఎలుకలులేని నగరాలు

అన్ని దేశాల పౌరకులలోనూ ఎలుకలని చంపే కార్యంతో, అన్ని ఎలుకలనీ పూర్తిగా నాశనం చేయక కొద్దిమట్టు ఎలుకలనీ, ఆడ ఎలుకలనీ చంపకుండా, వదిలివేస్తారనీ, అవి కొద్దిరోజులలో మళ్ళీ పెరగడంచేత వాని వృద్ధికి భంగంరాదు, అనడం పరిపాటి. దీనికోసం కాకపోయినా, ఎలుకలని పూర్తిగా ధ్వంసంచేసి ప్రజలకీ, నగరాలకీయిబ్బంది లేకుండా, చేయడంకోసం చాలా పాశ్చాత్య నగరాలలో కొత్త కొత్త పద్ధతుల అనుసరిస్తున్నారు. ఇటలీలో ఎర్ని నదీతీరాన ఉన్న స్టేడ్ నగరంలో జంతుశాస్త్రనిపుణులు, నగరాలలో ఎలుకల బాధ పూర్తిగా లేకుండా చేయాలంటే ఏ నగరానికి ఆ నగరం, ఏ గ్రామానికి ఆ గ్రామం ప్రత్యేకంగా కృషిచేస్తే సాధ్యపడదనీ, విస్తృత ప్రాంతాలలో ఒకేసారి ఒకే పద్ధతిలో వాటిని చంపాలనీ, అభిప్రాయపడ్డారు. హాంబర్గు, హెర్ బర్గు, పురపాలక సంఘం చేసుకే ప్రసిద్ధికెక్కిన కోపెన్‌హేగన్, బేవర్ కు సెన్, డెల్ ఫ్ట్ హార్లెట్, హెల్సింగోర్‌లాంటి దీవుల పురపాలక సంఘాలుకూడా ఆ పద్ధతిని ఆమోదించాయి

కాగా వాటిని శాశ్వతంగా నాశనం చేయడంలో, వారు మామూలు పద్ధతులం కాక, కొత్త విధానాలం అనుసరిస్తున్నారు వాటిని ఏ మందో పెట్టి చంపడం ఎంత ముఖ్యమో కొత్తవి రాకుండా చూడడం కూడా అంత ముఖ్యం అందుచేత, కొత్తపద్ధతుల ప్రకారం ఎలుకలని నాశనం చేయడానికి ఒక ప్రాంతం అంతటికీ ఒకనికే కంట్రాక్టు యిస్తారు అతడు ఎలుకలన్నీ పూర్తిగా నాశనం అయ్యాయని అందరికీ అంగీకార మయిన తర్వాత నే తన కంట్రాక్టుసొమ్ము పుచ్చుకుంటాడు. ఎలుకలు పూర్తిగా నాశనమయ్యాయన్న విషయం నిర్ణయించే బాధ్యత పురపాలకశాఖలపై ఉంటుంది దీనివల్ల ఆ కంట్రాక్టరు నగరంలో అన్నిచోట్లా, అంటే ఫ్యాక్టరీలలోనూ, యిళ్ళలోనూ, హార్బరులలోనూ, పొలాలలోనూ, ఒకేసారి ఎలుకలని చంపడానికి ప్రయత్నిస్తూంటాడు అంతేకాకుండా, కంట్రాక్టు మళ్ళీ పని ఏర్పడకూ ఎలుకలవల్ల బాధలేకుండా మాస్తానని పూచీపడతాడు వాటిని చంపడానికిప్పుడు అమెరికాలో కనిపెట్టిన "కూమెరిన్" అనే పదార్థం వాడుతున్నారు. దీనివల్ల ఎలుకలు చనిపోవడం మాత్రమే కాక ఇతర ఎలుకలకి అవిఎందుకు చనిపోయాయో పసికట్టడానికివీలు కాదు.



చిత్రం: కె. శేషయ్య

గ్రంథ సమీక్ష

మృత్యువు నీడల్లో

రచన: మహీధరరామ మోహన రావు

అభ్యుదయ ప్రచురణలు
484 ఎ-27 ప్రకాశ్ క్రీనగర్.
విజయవాడ-2

పే 314] [వెల 4-00

శ్రీ మహీధరరామమోహనరావు గారు రచించిన "మృత్యువునీడల్లో" చదువు తుంటూపోతూవుంటే, మధ్య, మధ్య, శరత్ బాబు రచించిన "భారతి, చార్లెస్ డికెన్సు రచించిన "రెండు మహానగరాలు" జ్ఞప్తికి వస్తున్నాయని ఒక పత్రిక తెలియ అన్నారు

చదవడం మొదలు పెట్టిందగ్గరనుండి ఒక దాన్ని మించిన ఘటన ఇంకొకటి త్రోసుకవస్తూనే వుంటే, ఎప్పటి కప్పుడు ఉత్కంఠతతో క్రొత్త రూపం క్రొత్త పరిసరాలు సృష్టించుకొంటూ, ఒకానొక సమాజపు వివిధ ముఖాలకు ప్రాతినిధ్యంవహించే పాత్రల సమస్యలను ఆవేశ కావేశాలను, చిత్రిస్తూ చేయిపట్టుకొని ముందుకు లాక్కొనిపోయే చారిత్రిక ప్రవాహాల ఆటుపోటులలో ముందుకు సాగుతూ నడుస్తుంది ఈ నవల

భారత దేశ స్వాతంత్ర్య చరిత్రలో నిజాం వ్యతిరేక తెలంగాణా పోరాటం ఒక మహోజ్వల ఘట్టమని చెప్పకోవాలి. ఒక తోటఊరింటితోట్ల ఇనుప పాదాల క్రింద, దుబ్బడి బరువుతో అణగార్చిన నిరంకుశ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా ఒక జాతి తనను తాను ఉద్ధించుకోవడానికి తన మనుగడను నిలబెట్టుకోవడానికి జరిపిన వీరోచిత పోరాట గాథ అది. విశాలాంధ్రలో ప్రజారాజ్యమన్న నినాదానికి ఆ చారిత్రిక ప్రాధాన్యతను అవరాన్ని నిర్ద్వంద్వంగా విస్పష్టపరిచి, ముక్కోటి ఆంధ్రుల చరిత్రను పురోగమన పథానికి మళ్ళించడంలో అదొక కీలక మయిన ఘట్టంబు.

అభివృద్ధి సామ్రాజ్యవాదానికి ప్రాతదికగా నిలచిన సుదేశీ సంస్థానాధీశులలో నైజాం నవాబు అందరికంటే ముఖ్యమయినవాడు తన క్రిందవున్న ప్రదేశమంతటా జాగీర్దారులను, దేశముఖులను నెలకొల్పాడు. ఈజాగీరుదారులను, దేశముఖులను అంటిపెట్టుకొనివుంటూ, పట్వారీలు, పెద్దలు తమ ముష్కరిపాలనను సాగించు కొంటూ వచ్చారు.

ప్రభువు ముస్లిం మతస్థుడు. కాబట్టి ముస్లింలంతా ఈ దోపిడి ప్రభుత్వం తమదేనని నమ్మించాలని ప్రయత్నించారు వారికి మతంపిచ్చి, తల కెక్కించి రజాకారు ఉద్యమానికి పాలుపోసి పెంచారు. స్వాతంత్ర్యోద్యమాన్ని నాశనం చేయాలని చూశారు.

మిగతా భారతదేశానికంటే కి 1947 లో స్వాతంత్ర్యం ఇచ్చామనిచెప్పి బ్రిటిష్‌వారు వెళ్ళిపోయారు. ఢిల్లీలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. సంస్థానాలలోని ప్రజా పోరాటాలు క్రొత్తతీవ్రతతో ఊరకలు వేశాయి.

తీవ్రమయిన ప్రజాపోరాటాలు, వాటిని ఎదుర్కోవడానికి ఏర్పరచిన అడ్డంకులు బహుముఖంగా, తీవ్రంగా తెలంగాణాలో ప్రారంభమైపోయాయి. జాతీయోద్యమంలో భాగస్వాములుగా అన్నిరాజకీయపార్టీలు, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి అయితే, మొదటి నుండి, స్పష్టమయిన రాజకీయ అభిప్రాయాలు, అందు కనుగుణమయిన ఆచరణ ప్రాధాన్యతగలకమ్యూనిస్టుపార్టీ ప్రజలలోనికి బాగా వ్యాపించింది మొత్తం తెలంగాణా ఉద్యమానికి నాయకత్వం వహించింది.

తెలంగాణా పోరాటంలో కమ్యూనిస్టుల పలుకుబడి, నాయకత్వం ఎంత ఉన్నతస్థితిలో వున్నాయంటే, మొత్తం తెలంగాణా పోరాటమంతా కమ్యూనిస్టు ఉద్యమ మని పేరుపెట్టినవారుకూడా వున్నారు తెలంగాణా ఉద్యమంపట్ల నే ఒక పాక్షిక దృక్పథాన్ని పెంపొందింప చేయాలని ప్రయత్నించేవారూ వున్నారు. అని చారిత్రికంగా తెలంగాణాలో జరిగిన ఘటనలను అవజ్ఞ చేయడానికో, లేక తప్పుడుఅవగాహనకో దారితీస్తాయి మొత్తం తెలంగాణా ప్రజలలో అత్యధిక భాగం ఆ ఉద్యమంలో ప్రత్యక్షపాత్ర వహించారన్నది ఒక వాస్తవం. ఎవరెవరు ఎంతవరకు పాల్గొన్నారు, ఎంత దూరం పోయారు అన్నది మరొక విషయం.

తెలంగాణా ప్రజా పోరాటాన్ని పరసృతను, ఘటనల మలుపులను, వాస్తవిక దృష్టితో, సాధ్యమయినంతవరకు ఎటు, ఏ పార్టీపై పు మొగ్గకుండా చిత్రించవలెనని శ్రీ మహీధరవారు ప్రయత్నం. ఈ ప్రయత్నంలో వారు గణనీయమైన విజయాన్ని సాధించారన్న దానికి వారు వ్రాసిన ఈ పుస్తకమే సాక్ష్యం.

మృత్యువునీడలు వ్రాయక ముందు వారు ఓనమాలు అన్న నవలను రచించి, ప్రజాదరణ పొందారు. ఓనమాలులోని ఇతివృత్తం కూడా తెలంగాణా జీవితానికి సంబంధించినదే తెలంగాణా అభివృద్ధి పథంలో ఓనమాలు ఎలా నేర్చుకున్నదో అందులో వివరించబడింది

పత్తెమ్మ అనే వితంతువయిన తెలంగాణా వనితను, ఆమె ప్రేమించిన వెంకటయ్యను మధ్య ఉత్పన్న మయిన సమస్యలు, దానిపై సమాజం తీసుకున్న వైఖరి తెలియచేస్తూనూ సాగిన ఓనమాలు, క్రమంగా, సంఘం, సంఘానికి దొరలకు మధ్య వైరుధ్యాలు, పోరాటాలను వర్ణించుకుంది.

ఓనమాలలో ప్రారంభమైన ఘర్షణ, మరింత తీవ్రరూపం దాల్చి మృత్యువు నీడల్లో సాక్షాత్కరిస్తుంది.

ధాతలి మంగమ్మ దొరలకు సంబంధించిన సమాచారమేదో మహాలక్ష్మమ్మ ఆఖరు కొడుకు భాగ్యరెడ్డికి అందచేసింది. ఆ దూతి మహాలక్ష్మమ్మ వారిద్దరికి వ్యభిచారం అంటగట్టుతూ పూహించి, భయపడిపోతుంది. కొడుకు తిరుగుడుపనికి దిగాడే అన్న బాధకన్న మంగమ్మ పాదసేవ మంచిది కాదని ఆమె విచారం మంగమ్మ కట్టుకున్న భర్తను పోలీసులు కొట్టి చంపాయి మంగమ్మ, అందచందాలకు, తళుకు బెళుకులకు మురిసిపోయి, మాటలకోని, ఆమెను పొందలేక ఆ కడుపుతో పోలీసు అధికారి రఘునారెడ్డి, ఆమె భర్తను చంపించుకొన్నాడు. మంగమ్మ కక్షింంపే కాంక్షను పెంచుకున్న రఘునారెడ్డి ఆమె సాంగత్యం పొందలేకపోగా, తన కుటుంబంలోనే చిచ్చుపెట్టుకున్నాడు.

సమాజంలోని క్లిష్టమయిన పరిస్థితులను చూపించడంలోను, అందులో భాగస్వాములయిన వ్యక్తుల మనసులను తేటపరచడంలోను ఇటువంటి ఘటనలు ఎంతగానో తోడ్పడతాయి

నవలలో వర్ణించిన పరిస్థితులన్నీ తెలంగాణా ఉద్యమంలో ఎక్కడో ఒక చోట జరిగినవే ఆ జరిగిన ఘటనలకు సంబంధించిన వివిధ సాంఘిక దృక్పథాలను వివరించే విధంగా వివిధ కోణాల నుండి పరిశీలించడం రచయిత కున్న ప్రత్యేకత.

ఈ నవల ఇంతకుముందు 'దవానలం' అన్న పేరుతో 'విశాలాంధ్ర'లో సీరియల్‌గా ప్రచురించబడి ప్రజాదరణ పొందింది. ఇప్పుడు "మృత్యువు నీడల్లో" అన్న పేరుతో పుస్తక రూపంలో వెలువడింది

ఆంధ్రదేశంలో ఇప్పుడు అధికంగా ప్రజాదరణ పొందుతున్న నవలా సాహిత్యంలో శ్రీ మహీధర వారి ఇతర నవలలతోపాటు, దీనికి కూడా ఒక విశిష్ట స్థానం వున్నది. ఒక రకంగా ఆలోచించి చూస్తే ఈ నవల ప్రాముఖ్యత ఇంకా ఎక్కువ అని చెప్పుకోవచ్చు.

—రంగారావు

గోపీచంద్

(5వ పేజీ తరువాయి)

కాన్పించనివి లేక పోలేదు. ప్రతి కథా రచయితకు ఏదో ఒక పద్ధతి అవుతుంది ఏ పద్ధతిలో ఇమడకపోతే అది క్రొత్త పద్ధతి అవుతుంది ఒక వ్యక్తిని ఒక దృక్కోణంనుండే పరిశీలించి వ్రాయడమూ లేక వివిధ దృక్కోణాలతో తరచిచూచి చిత్రించడమూ

"కథా వస్తువులో మంచి చెడ్డలన్నవి కథకుని దృష్టినిబట్టి ఉంటుంది అతను శక్తిగలవాడైతే, రిక్షావాణ్ణి గురించి వ్రాయవచ్చు. గుండెల్ని పిండగా చేయ వచ్చుకూడాను. అసమర్థుడైతే, కథం తలా దుమ్ముంయుల గాథనుకూడా ధ్వంసం చేసి పారేస్తాడు .." అంటూ వుండే వారు. ఆయన కలం పట్టుకుంటే జీవితంలోని క్లిష్టసమస్యలను గురించే వ్రాసే వారు. వ్రాసింది వ్యాఖ్యానికి చెందేట్టుకూడా ప్రక్కాయదగినట్లు వ్రాయడమే కాక, వాటిన్నీ అందంగా వ్రాసేవారు. ఎన్నో రకాల మన స్తత్వాలను అద్భుతంగా చిత్రించేవారు. ప్రతి సంఘటనను బహుముఖాల ఎంతో నిశితంగా పరిశీలించేవారు. ఎంతటి జటిలసమస్యనైనా అతి ప్రతిభావంతంగా విమర్శించి, పరిష్కరించేవారు. ఏది చెప్పినా శక్తివంతంగా చెప్పేవారు. ఎవ్వరిని పరామర్శించినా అందులో సెన్సియారిటీ వినిపిస్తుంది. న్యాయం కనిపిస్తుంది.

చలనచిత్ర దర్శకుడు

1949 నుండి 1958 వరకూ వారి జీవితం మద్రాసులో గడిచింది. ఆకాలంలో "ప్రియురాలు, లక్ష్మమ్మ, పేరంటాలు, వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. అంతకు ముందుగానే, రైతుబిడ్డ, గృహప్రవేశం చిత్రాలకు సంభాషణలు వ్రాశారు. రైతుబిడ్డకు సహాయ దర్శకుడుగాకూడా పనిచేశారు ఇటీవల వెలువడిన 'కలిమిలేములు'లో గోపీచంద్ గారు వారికలంబలంమూపారు అన్నపూర్ణా పిక్చర్సువారి మరో రెండు చిత్రాలకీకూడా వారు సంభాషణలు వ్రాశారు హాస్యరసపోషణలోనూ, భావోద్రేక పరిస్థితి విశ్వవిద్యాలయోనూ ఆయన అందెవేసిన చేయి. తెలుగుతనం తొణికిసలాడుతూవున్న అతుత్తమ చిత్రాలలో 'లక్ష్మమ్మ' చిత్రం ఒకటి.

"మీరు సినిమారంగంలోకి ఎందుకు ప్రవేశించారు?'అని ఒకసారి నేనడిగాను. "చాలామంది అనుకోవడం మీరు డబ్బు సంపాదించడంకోసమే అందులోకి వెళ్ళారని, ఇది నిజమేనా. "

ఆయన మందహాసంతో "కాదు సుబ్బారావ్, కాదు" అన్నారు. "డబ్బు సంపాదించడమే ముఖ్యమైతే, సినిమా రంగమెందుకూ అందుకు అనువైనదని నేననుకోను. ఇదే నిజమైతే ధనార్జన చెయ్యాలన్న ప్రతివాళ్ళూ, ఈ పరిశ్రమలోకే రావలసి ఉంది కాని, అలా జరగడంలేదుగదా. " అన్నా రాయన.

"మీరెండు కళ్ళేనట్లో చెప్పలేదు"

"చెబుతాను." అంటూ కళ్ళజోడు తీసి బల్లమీద పెట్టారు ఓక్షణం కళ్ళు మూసుకొని, తల వెనక్కు వంచారు. కంఠంవంటి మెడమీద సన్నని రేఖలు బంగారు తీగల్లా మెరిశాయి కొంచెం సేపటికి ఆయన ఇలా అన్నారు

"ప్రతి రచయితకూ తన రచనలద్వారా పాఠకులకు ఏదో చెప్పాలని ఉంటుంది. అ చెప్పదలచిందాన్ని చెప్పడంకోసం తనకు అందుబాటులో ఉన్న సాహిత్య ప్రక్రియను ఎన్నుకొంటాడు ఆప్రక్రియ చాలనప్పుడు, మరో రూపాన్ని ఎన్నుకొంటాడు చిన్నకథలో ఇముడని విషయం కోసం రచయిత 'నవల'ను ఎన్నుకొంటాడు. అలాగే నేనూ సినిమాలను ఎన్నుకొన్నాను. 'రైతుబిడ్డ' ద్వారా నేను చెప్పదలచుకొన్న విషయాలను చెప్పాను.

"కొన్ని సినిమాలు డబ్బు తీసుకు రాలేదుగా మరి .." అన్నాను."

"అంతమాత్రాన అవి మంచివి కావను కోవడంకన్నా, వాటిల్లో డబ్బు తెచ్చే లక్షణాలు లేవనుకోవటమే న్యాయం. అటు చదువుకున్న పట్టణవాసులకూ, ఇటు చదువురాని పల్లె ప్రజలకూ మనం చెప్పదలచుకొన్నదేదో, వారికి దగ్గరగా వెళ్ళి చెప్పాలి. వారికి అర్థమయ్యే పద్ధతిలో కథ నవరసభరితంగా చెప్పాలి. అలా జరగనప్పుడు, వారు మనం చెప్పేది వినరు. వినాలనుకోవడంకూడా తప్పే మనం ఏం చెబుతున్నామోకూడా వారికి తెలియనప్పుడు, వాళ్లెలా వింటారు?" అనే వారాయన.

ఏ విషయాన్ని గురించి అయినా వ్రాయదలచుకొన్నప్పుడు, దాని అనుపానుల్ని సమగ్రంగా ముందుగానే పరిశీలించేవారు. ఆలోచించడం, వ్రాయడం వారి తత్వానికే విరుద్ధం. గూడవల్లి రామబ్రహ్మంగారు 'పల్నాటి యుద్ధం' చిత్రంగా తీయదలచినప్పుడు, విషయసేకరణ బాధ్యతను గోపీచంద్ గారికి అప్పగించారు. ఆ పనిమీద వారు మాసాల పర్యంతం పలనాడంతా పర్యటించారు. ఆయా ప్రదేశాలను ఫోటోలు తీసుకున్నారు. ఎందరో వృద్ధులను కలుసుకొని, అనూచానంగా వస్తున్న కథలను సేకరించారు రమారమిగా వేయిపుటలు గ్రంథం వారు తయారుచేశారు. అయితే ఆ చిత్రం అనుకొన్న సమయానికి రామబ్రహ్మంగారు ప్రారంభించకపోవటమూ, వారు ప్రారంభించే సమయానికి గోపీచంద్ గారు అక్కడ లేకపోవటమూ సంభవించింది. పలనాటి వీరచరిత్రను గురించి, చాలా కాలం క్రిందట కొన్ని వ్యాసాలు మాత్రం పత్రికలలో వెలువడ్డాయి.

సమాచారశాఖా డైరెక్టరు

1958 సంవత్సరము అక్టోబరు 1వ తేదీన మద్రాసురాష్ట్రంనుండి ఆంధ్ర ప్రాంతం విడిపోయింది ఆంధ్రులందరూ మూటాముల్లె సర్దుకొని కర్నూలుకు ప్రయాణమవుతున్నారు. ఆంధ్ర ప్రభుత్వం గోపీచంద్ గారిని సమాచారశాఖకు డైరక్టరుగా ఆహ్వానించింది. దాన్ని వారు ఆమోదించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి సహాయపడటం తన విధిగా భావించారు. మద్రాసునుండి కర్నూలుకు వచ్చి, కార్యదీక్ష, పరిపాలనా సమర్థత, అప్పటి గవర్నరు శ్రీ త్రివేదిగార్ని ముగ్ధుణ్ణి చేసింది. ఈవిధంగా కర్నూలులో వారి జీవితం గడచిపోయింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయిన తరువాతకూడా, కొంతకాలంపాటు సంయుక్త నియంత్రణాధికారిగా పనిచేశారు. కొన్ని అనివార్య కారణాలవలన ఆ పదవి పరిత్యజించవలసి వచ్చింది.

కొద్ది రోజుల్లోనే ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో గ్రామస్థుల కార్యక్రమాల ప్రయోక్తగా, చిరకాలం వరకూ పనిచేశారు. ఆరోగ్యం సరిగా లేకపోయినప్పటికీ ఆకాశవాణి కేంద్రానికి వెళ్లి జాతీయ రక్షణ నిధికి రు 116 లు సమర్పించిన అసలుసిసలు దేశభక్తు డాయన

ఇటీవలనే ఆదివాసులను గురించి ఒక నవలను వ్రాయడానికి సంకల్పించారు. వారిజీవిత విధానాలను అధ్యయనం చేయడంకోసం ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు ప్రాంతంలో పర్యటించారు వారిపాటలను, ఆచార వ్యవహారాలను రికార్డుచేసి తీసుకొన్నారు కొన్ని భాగాలుగా అవి ఆకాశవాణిలో ప్రసారం అయ్యాయికూడాను. ఆదివాసుల జీవితాన్ని చిత్రించేనవల వారు తెలిసి ఇంతవరకూ తెలుగులో ఇంతవరకూ లేదు ఇంగ్లీషులో కొన్ని ఉన్నా, అవి అభూతకల్పనలతో నిండి ఉన్నాయి వాస్తవికమైన ఘటనలతోనే నవలవ్రాసి, అలోటు తీర్చదలచుకొంటున్నాను" అన్నారు గోపీచంద్ గారు ఈమధ్యనే నాతో.

ప్రఖ్యాత నవలాకారుడు

గోపీచంద్ గారి కథలు పన్నెంత ముగ్ధుల్ని చేస్తాయో, అంతకన్నా వారి నవలలు పన్ను మరింతగా ముగ్ధుల్ని చేస్తాయి ఎంతో గంభీరమైన విషయాన్ని గోపీచంద్ గారు చాలా సులభమైన మాటలో పొదగగలరు. పదివాక్యాలలో ఇమిడిపోయే 'గల్ప'ను వ్రాసినా పదిపదుల పేజీలుండే పెద్ద కథ వ్రాసినా, అది పఠితమనస్సుమీద చెరగని ముద్రను ముద్రించి తీరుతుంది. పాఠకుని దిగ్భ్రాంతుల్ని చేస్తుంది. వారు 'అసమర్థుని జీవయాత్ర", "చీకటి గదులు", "మెరుపుల మరకలు", "పిల్లతెమ్మెర", "గడియపడని తలుపులు", "పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా", "శిథిలాలయం", "ప్రేమోపహారము" మొదలైన నవలలు వ్రాశారు. అసమర్థుని జీవయాత్ర చదివి ఎంతమంది తమను తాము "సీతారామారావు"తో పోల్చుకొన్నారో లెక్కలేదు. అటువంటి సర్వజనామోదం పొందిన నవల ఇంతకు ముందు లేదు. ఇక ముందు వెలువడుతుందన్న నమ్మకమూ లేదు.

చివరి దశలో, కేవలం ఆధ్యాత్మిక వాదులుగా మార్పుచెందారు. "మెరుపుల మరకలు" - "పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా" - "గడియ పడని తలుపులు" ఇందుకు ఉదాహరణలు.

"వీలునామా" లోని కథానాయకుడు, గోపీచంద్ గారి జీవితానికి చాలా సన్నిహితుడు. తాము ప్రయాణం చేసిన మార్గమంతా ఆ నవలలో వారు చిత్రించారు. కొన్ని మినహాయింపులతో ఆ గ్రంథం, వారి "ఆత్మకథ"గా మనం తీసుకోవచ్చు.

సుమారు 2,500 ల పేజీల గ్రంథం కావలసిన "పీఠికా దుఃఖం" యాదవ వంటుకూడా పూర్తికాలేదు "మహా పాకం" అసంపూర్తిగానే వుంది. "మావూరు" అన్న నవలను కొద్దిగా వ్రాసి వుంచారు. ఆదివాసుల జీవితం ఇతివృత్తంగా వ్రాయదలచిన నవలకు అవసరమైన సమాచారం సేకరించుకొన్నారు. "భారత్యావిలాసం" అన్న నవలను, చనిపోయే ముందటిరోజున వ్రాసిపెట్టారు.

"నేను వ్రాసినవి చాలాకొద్ది. వ్రాయవలసినవి ఎన్నో కొద్దిగానే వున్నాయి. వ్రాయాలనుకొన్న నవలలు యాభైదాకా వున్నాయి రెండువందల చిన్నకథలు వ్రాయడానికి కావలసిన విషయాన్ని సేకరించి ఉంచాను. తత్వవేత్తలు మరో రెండుభాగాలు యింకా వ్రాయాలి. సైన్సు వ్యాసాలు ఎన్నో వ్రాయాలి. వాటిలో "మానవ పరిణామ చరిత్ర" అంటూ సంగ్రహంగా కొన్ని ప్రసంగాలు వ్రాశాను. అ పనంతా అలాగే ఉండిపోయింది. అప్పటికే ఓక్షణంకూడా వృథా కానివ్వడంలేదు అయినా కాపని లేమలకుండా ఉంది." అంటుండేవారు నాతో.

తత్వవేత్త

గోపీచంద్ గారి రచనలన్నీ ఒక ఎత్తు. వారి తత్వశాస్త్రగ్రంథాలు మరొక ఎత్తు. వ్యావహారికభాష ఎంత శక్తివంతమయిందో తెలుసుకోవడానికి తాత్విక గ్రంథాలు తిరుగులేని ఉదాహరణలు.

ఇలాంటి తాత్విక గ్రంథాలు వ్రాయడంలో గోపీచంద్ గారికున్న అర్హతను గురించి వారే ఒకచోట ఇలా చెప్పుకొన్నారు:

"నేను పుట్టిపెరిగిన వాతావరణం ప్రభావం నామీద పూర్తిగా వున్నట్లే కనిపిస్తుంది. మా నాన్నగారి నాస్తికవాదం, వారు జరిపిన వాదోపవాదాలూ, వారి గ్రంథాలూ, విరుద్ధభావాలకు చెందిన వారికి, శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు గారికీ మధ్యగాఢంగా పెరిగిన స్నేహం, తిరువాతి నామీద పంతులుగారు చూపిన వాత్సల్యం, ఆ వాత్సల్యం నాలో కలిగిన కుతూహలం ఇవన్నీ కోటి నా ఈ పరిస్థితికి పూర్తిగా దోహదం చేసినట్లుగా కనిపిస్తున్నాయి. అందువల "నేను పుట్టి పెరిగిన ఈ ప్రత్యేక వాతావరణమే ఇటువంటి పుస్తకాలు వ్రాయడానికి నా అర్హత అని నేను అనుకొంటున్నాను."

ఆయన మొదట భౌతికవాదిగా వుండి ఆధ్యాత్మికవాదిగా మారడమన్నారని చాలామంది అనుకొంటుండేవారు. అందుచేత వారు మార్పునుగురించి "మార్పు ఎక్కడనుండో ఊడిపడదు. దాని బీజాలు ఇప్పుడు వెలిబుచ్చిన భావాలలోనే గర్భితంగా వుండివుంటాయి. ప్రతి వ్యక్తి మారతాడు. కానీ ఎవ్వరికివారు తమ గతాన్నిబట్టే మారతాడు. కాబట్టి మార్పులో ఎప్పటికప్పుడు ఒక పద్ధతి కనిపిస్తుంది. మార్పు విరతిలేక కాదు" అని వ్రాశారు.

రచనల విశిష్టత

చిన్న చిన్న వాక్యాలతో, తేలికమాటల

(మిగతా 7వ పేజీలో)

స్వీకారం

జంతుశాస్త్రం

రచన: వి. వలయేవ్, ఎస్. రకోవ్
అను: పుప్పల లక్ష్మణరావు.
వెల: రు. 1-13 న. పై.

అజయకుమార్ ఘోష్

వ్యాసాలు - ఉపన్యాసాలు

వెల: మూడు రూపాయలు

విలువ, ఖరీదు, లాభం

కారల్ మార్క్స్
అను: కంభంపాటి సత్యనారాయణ
వెల: రూపాయి

కూలిపని: పెట్టుబడి

కారల్ మార్క్స్
అను: కంభంపాటి సత్యనారాయణ
వెల: 80 నయాపైసలు.

సోవియట్ యూనియన్‌లో

అంటువ్యాధులను

అదుపులోకి తెచ్చుట
వి. జ్దానోవ్ - అను. గిడుతూరి సూర్యం
వెల: 44 న. పై.

అణుబాంబు ప్రేలుడు

ప్రపంచవ్యాపిత ప్రమాదం
ప్రొ. ఎ. ఎస్. కూబిక్
అను: గిడుతూరి సూర్యం.
వెల. 50 న. పై.

పై పుస్తకాలన్నింటికి

విశాలాంధ్రప్రచురణాలయం
విజయవాడ - 4

తెలుగు నాటకాలలో "ప్రజ"

మానవుడు సంఘజీవిగా మారిన తరవాత కొంతకాలం గణపరిపాలన సాగింది. క్రమంగా గణపరిపాలనను త్రోసిరాజని రాజరికం పరిపాలనను చేపట్టింది 'నావిష్ణుఃపృథ్వీపతి' అని రాజును దైవాంశ సంభవునిగా ఎంచి అనాడు పూజించారు. కాని ఆ రాజులు కాలం గడచినకొద్దీ ప్రజాపీడకులుగా తయారయారు. ప్రజా వెల్లువ వారి సింహాసనాలను తలక్రిందులు చేసింది నేడు ప్రపంచమంతటా ఏదో ఒక రూపంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నది. నేడు రాజ్యం రాజుది కాదు. ప్రజలది ప్రజలు తమ ప్రతినిధులద్వారా పరిపాలన సాగిస్తున్నారు. ప్రభుత్వాలను నెలకొల్పడానికి దించడానికి ప్రజలకు హక్కు ఏర్పడింది. శక్తి వచ్చింది.

నేడు ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి వివిధ రూపాలలో వచ్చిన ప్రజా విప్లవాలే కారణం. ప్రజలు తమలో నిబిడీకృతమై ఉన్న శక్తిని గుర్తించారు. సంఘటితులై ఆ శక్తిని సద్వినియోగ మొనర్చి ఘన కార్యాలు సాధించారు. ఈ విషయం ప్రపంచ చరిత్రే చాటుతున్నది

అయితే ఈ ప్రజను "మూక" అని ఈసడించేవారు లేకపోలేదు. గొర్రెల మందకింద జమకట్టేవారూ లేకపోలేదు. అందుకే నేమో నిన్న మొన్నటి వరకు ఏ దేశ సాహిత్యంలోనూ వ్యక్తులకేగాని, ప్రజా సందోహానికి ప్రాముఖ్యం లేకుండా పోయింది. ముఖ్యంగా నాటకాలలో 'ప్రజ'ను పాత్రగా చేసి వారికి ప్రాధాన్యం ఇస్తూ నాటకం నడిపించే యత్నమే అరుదై పోయింది

ఇంతకీ 'ప్రజ' అంటే ఎవరు?

ప్రజ అనే పదం సామూహిక వాచకం. వివిధవర్గాలవారు, వివిధ మతాలవారు, వివిధ దృక్పథాలవారు కలిసిన సమూహాన్ని మనం సాధారణంగా ప్రజ అంటున్నాం. ఈ సమూహంలో వ్యక్తులకు ప్రాధాన్యంలేదు. చివరకు వ్యక్తుల పేర్లతో కూడా నిమిత్తం లేదు. ప్రాధాన్యత సమూహానికే. వివిధ రకాలవ్యక్తులు సమూహంగా ఏక లక్ష్యంతో పనిచేయవచ్చు. ఒకొక్కప్పుడు అభిప్రాయ భేదాలవల్ల రెండు అంతకంటే ఎక్కువ పక్షాలుగా చీలిపోవచ్చు. అటువంటప్పుడు అధిక సంఖ్యాకుల అభిప్రాయాలు, చర్యలను ప్రజాభిప్రాయంగా, ప్రజల చర్యలుగా పరిగణించడం జరుగుతూంది

సంఘటిత శక్తితో ఎన్నో మహత్తర కార్యాలు సాధించి, నేటి ప్రపంచాన్ని తీర్చిదిద్దగలశక్తి అధికారం సంపాదించుకున్న ప్రజను పాత్రగాచేసి వారిని, వారి భావాలను తెలుగు నాటకాలలో ఎలా చిత్రించారో పరిశీలిద్దాం.

సంస్కృత నాటక యుగంలో ప్రజల శక్తి సామర్థ్యాలను గుర్తించలేదు ఆ నాటకాలలో వ్యక్తుల సుఖదుఃఖాలకే ప్రాధాన్యం హెచ్చు మృచ్ఛకటికలో మాత్రం ప్రజలు దుష్టరాజును గద్దెదించి కొత్త రాజును గద్దె ఎక్కించినట్లు కథ నడిచింది కాని అదంతా నేపథ్యంలోనే జరిగిపోతుంది వధ్యభూమి రంగంలో కూడా ప్రజలు నేపథ్యం నుంచే తమ భావాలను వెల్లడిస్తారు పాత్రగా ప్రజ రంగస్థలం మీదకు రాలేరారు భవభూతి ఉత్తర రామచరితలోకూడా అంతే.

పాశ్చాత్య దేశాలలో పెద్దలు (ఎల్డర్స్), పౌరులు (సిటిజన్స్), గుంపు (క్రౌడ్) అనే పేర్లతో ప్రజను పాత్రగా రంగస్థలంమీదకు ప్రవేశపెట్టారు. ప్రజ (పీపుల్) అనే అర్థం ఇచ్చే పదంతో ప్రజను మొదటిసారిగా ప్రవేశ పెట్టింది రష్యన్ మహాకవి పుష్కిన్. అయితే ఈ నాటకాలలో ప్రవేశ పెట్టిన ప్రజ కథాగమనానికి ఏవిధంగానూ దోహదం చేయలేదు. కొంచెం ఇంచుమించు సాక్షీభూతంగానే ఉండిపోయారు.

ధర్మవరంవారి నాటకాలు

తెలుగులో ప్రజను పాత్రగా రంగస్థలంమీదకు ప్రప్రథమంగా ప్రవేశపెట్టిన గౌరవం కీ. శే. ధర్మవరం రామకృష్ణమాచార్యులు గారికే దక్కింది. వీరు చిత్రనళీయ నాటకంలో ప్రజను పౌరులనే పేరుతో ప్రప్రథమ రంగంలోనే ప్రవేశపెట్టారు. ఈ పాత్రలకు 'ఒకటవ పౌరుడు, రెండవ పౌరుడు' అని ఇలాంటి పేర్లేగాని వ్యక్తిగతమైన పేర్లులేవు వీరు పుష్కరుడు పెట్టే కష్టాలను నలుడికి విన్నవించుకుంటారు నలుడు వారికి అభయమిచ్చి పుష్కరుడికి పురబహిష్కరణశిక్ష విధిస్తాడు. ప్రజమూలంగా నలపుష్కరులకు విరోధం ఏర్పడుతుంది. పుష్కరుడితో మాయాద్యూతంలో నలుడు ఓడిపోయి అడవులు పట్టుతాడు. కొంతకాలం గడుస్తుంది. పుష్కరుడి దుశ్చర్యలు సహించలేక ప్రజలు తిరగబడి అతనిని బంధీని చేస్తారు భీముపురికి వెళ్ళి అక్కడ నలుడికి రాజ్యం కైవసం చేస్తారు తిరుగుబాటును రంగస్థలంమీద చూపకపోయినా ధర్మవరంవారు నాటకం మొదటిలో చివరా ప్రజను పాత్రగా ప్రవేశపెట్టారు. ఈవిధంగా నలకథలో ప్రజ ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. నలుడికి పుష్కరుడితో విరోధం రావడానికి కారణం ప్రజ నలుడికి తిరిగి రాజ్యం కైవసం కావడానికి కారణం ప్రజ. ఇక్కడ గమనించవలసిన విశేషం ఇంకొకటుంది. చిత్రనళీయ నాటకానికి మూలం భారతం అరణ్యపర్వంలోని నలోపాఖ్యానం. అందులో ప్రజలు పుష్కరునిమీద తిరగబడి అతనిని బంధించి రాజ్యం నలుడికి కైవసం చేసినట్లు గాక నలుడు పుష్కరునితో తిరిగి జూదమాడి రాజ్యం గెలుచుకున్నట్లు అభివర్ణితమైంది. ధర్మవరంవారు దీనిని మార్చి ప్రజావిప్లవంవల్ల నలుడికి రాజ్యం లభించినట్లు చిత్రించారు ఇదే ధర్మవరం వారి విశిష్టత. వీరు ప్రజలశక్తిసామర్థ్యాలను గుర్తించి ఈ మార్పు చేశారని భావించవలసి ఉంటుంది.

ఇలాగే ధర్మవరంవారి పాదుకాపట్టాభిషేక నాటకంలోకూడా ప్రజలు రాము ప్రవాసవార్త విని కైకను, మంథరను, దశరథుని "అడచెదము, పొడిచెదము, రాతగొట్టెదము ... అగ్గిపెట్టెదం" అంటూ విజృంభిస్తారు కాని, రామ లక్ష్మణులు వారిని వారిస్తారు. ఈ నాటకంలోకూడా ప్రజలు ప్రత్యక్షంగా రంగం మీదకు వస్తారు. ప్రజల క్రోధాగ్ని ద్యోతకమవుతుంది. భాసుడు పాదుకా పట్టాభిషేక కథను సంస్కృతంలో ప్రతిమ అనే పేరుతో నాటకంగా వ్రాశాడు. కాని అందులో ఉన్నా భాసుడు ఇలా ప్రజల క్రోధాగ్నిని చిత్రించ లేదు

బలిజేపల్లి హరిశ్చంద్ర

తెలుగు హరిశ్చంద్ర నాటకాలకు మూలం శంకర కవి ప్రభృతుల శ్రవ్య కావ్యాలు ఆ శ్రవ్య కావ్యాలలో హరిశ్చంద్రుడు రాజ్యం గోల్పోయి చంద్రమతి మీద హత్యా నేరం వచ్చి పడినపుడు ప్రజలు తమ సంతాపాన్ని వెల్లడించి ఊరుకున్నట్లు ఆయా కవులు చిత్రించారు. శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారు మాత్రం ప్రజలను పాత్రలుగా రంగస్థలంమీదకు ప్రవేశపెట్టడమే గాకుండా హరిశ్చంద్రుడు రాజ్యం గోల్పోయినపుడు ప్రజలు "జలంబుమీరగాధిపుత్రుబట్టికొట్టి చంపుడీ" అంటూ విశ్వామిత్రుడి మీద తిరగబడి విజృంభించినట్లు చిత్రించారు. బలిజేపల్లివారి హరిశ్చంద్రలో ప్రజలు కార్యశూరులు, మూల కావ్యాలలోని ప్రజలు కార్యశూరులు కారు.

శ్రీనివాస చక్రవర్తి

ఆధునిక సాంఘిక రాజకీయ నాటకాలలో కథానాయకుడు ప్రజా బలంతో విజయం సాధించినట్లు అనేకులు చిత్రించారు. ఆ కథానాయకుల విజయం ప్రజావిజయమే. కాని ప్రజను పాత్రలుగా రంగస్థలంమీదకు తీసుకవచ్చి నాటకం నడిపించిన రచయితలు బహు తక్కువ.

ఆత్రేయ "అశోక్ సామ్రాట్"

ప్రజను పాత్రలుగా రంగస్థలంమీదకు తీసుకువచ్చి, వారికి ప్రాధాన్యం ఇనూ నాటకం నడిపించి, తుదకువారు తమ ఆశయం సాధించుకున్నట్లు చిత్రించిన ఆధునిక నాటక రచయిత ఆచార్య ఆత్రేయ. శ్రీ ఆత్రేయ రచించిన అశోక్ సామ్రాట్ అనే నాటకంలో ప్రజ పాత్రగా రంగస్థలం మీదకు అవతరిస్తారు. నాటకం నడుపుతారు. తమ ఆశయం సాధించుకుంటారు. ఒక విధంగా ఆలోచిస్తే ఈ నాటకానికి నాయకుడు ప్రజ, ప్రతినాయకుడు అశోక్ సామ్రాట్.



'రాజ్యం ప్రజదా? రాజుదా?' అనేదే అశోక్ సామ్రాట్ నాటక ఇతివృత్తం. ప్రజాభిప్రాయానికి నిరంకుశ రాజాజ్ఞకు సంఘర్షణే ఈ నాటకానికి పునాది 'కళింగదేశ దండయాత్ర ప్రజామోదం పొందలేదు. "యుద్ధవాతావరణంనుండి బైట పడాలని 'ప్రజలు' తహతహలాడి పోతున్నారు. నాటి 'సాంఘిక వ్యవస్థను విడిచి వెళ్ళిగా ఎక్కడికో పరుగెడుతున్నారు!' తమ మంచిని తామే నిర్ణయించుకోవాలని ప్రజలఆకాంక్ష కాని అశోకుడు 'ప్రచార ప్రలోభాలతో స్వర్గాన్ని నరకంగా, నరకాన్ని స్వర్గంగా చిత్రించి నమ్మించవచ్చు' అనీ, 'దేశభక్తి, వీరస్వర్గం అనే పదాలే మత్తుమందు' అనీ, 'కడుపును తొక్కిపడితే మిగిలిన కక్షలన్నీ పోదా, శాంతం కాగలవు' అని విశ్వసించాడు ఈ రెండు విభిన్నాభిప్రాయాలకు నాటకంలో సంఘర్షణ ప్రారంభమైంది. అశోకుడు 'రాజు ఒక్కడు' ప్రజ పదుగురు అనే యథార్థవిషయాన్ని విస్మరించాడు. శాంతి కాముకుల గొంతెత్తిన వారి గొంతులు నులిమివేశాడు అలా మరణించిన మహావీరుని భార్య శాంతి నాయకత్వాన, వృద్ధ సన్యాసి ప్రేమానందుడు అండగా నిలబడగా ప్రజలు శాంతి ఉద్యమం లేవదీసి తిరగబడతారు.

"ప్రజా హృదయము రగిలింది, విగలిత మానవలోకమ్మంతా, ధర్మము నిలుపగ కదిలింది" రాజు సైన్యం పోయింది. ప్రజే సైన్యం, ప్రజలదే సైన్యం 'ఆయుధాలన్నీ ప్రజల వశమైనాయి' ప్రజాప్రవాహం "కదుల సంభరిత యజ్ఞ విధ్వంస మహావేగవతీ నది ప్రవాహంలా, దాశరథీశరాసనవిముక్త బ్రహ్మాస్త్రంలా' వచ్చి రాజునగరు ముట్టడించింది'ఆ వేగానికి హిమాద్రికూడా ఆగదు. ప్రకృతంతా చెలరేగినట్లుంది. నగరు అదరిపోతూంది' అని సేనాని విన్నవించుకున్నా అశోకుడు లెక్కచేయలేదు ప్రజా ప్రవాహాన్ని చెదరగొట్టి ప్రజా ఉద్యమాన్ని అణచివేయవలసిందని తన సేనానులకు ఒకొక్కరికి అశోకుడు "ఆజ్ఞాపిస్తాడు. సేనానులు, ప్రజలు ఏర్పరచుకోని ప్రభువు కధికారం లేదు', 'మా వారిని నేను చంపలేను', 'ఈ ప్రజే రాజ్యం, రాదనగరు కాదు వారి మంచిని వారే నిర్ణయించుకుంటున్నారు. అది అనర్థంకాదు' అని జవాబిచ్చి రాజాజ్ఞను ధిక్కరిస్తారు. ప్రజలు 'బానిసలం, ఆశ్రితబంధకులం కాము' అని అశోకుని నిగ్గదీస్తారు. అశోకుడు స్వయముగా కత్తికట్టిపోతాడు ప్రజలు తిష్య, శాంతి, నిరుప, శాంతి అశోకుని నివారించి ప్రశ్నలవర్షం కురిపిస్తారు. అశోకుడు తెలివితెచ్చుకుని రాజాలంకారాలు ఒకొక్కటే తీసివేసి కాషాయాంబరాలు ధరించి, ప్రజాశక్తి ప్రతిభను గ్రహించి, తలవంచి 'రాజ్యం మీది' అని అంగీకరించి వదలిపోవడానికి ఉద్యుక్తుడవుతాడు. కాని ప్రజా హృదయం మెత్తనిది వారికి అశోకునిపై 'వ్యక్తిగత ద్వేషం ఏమాత్రం లేదు' అమాయకం, నిరంకుశం రెండూ లేకుండా చేయడానికి పరిపాలనలో స్థానం ప్రజలకు కావాలి వారి మంచిని వారే నిర్ణయించుకొనే హక్కు కావాలి. అంతే అందుకే ప్రజలు అశోకుని రాజుగా ఉండమని కోరతారు. ప్రజల కోర్కెలను అశోకుడు మన్నిస్తాడు ప్రజల ఆశయం సిద్ధిస్తుంది

రక్తసిక్తమైన యుద్ధభూమిని జూచి, కొడుకును కోల్పోయిన వృద్ధమాత ఆక్రందన విని అశోకునిమనసు మారిందని చరిత్ర చెబుతోంది. అయినా ఆచార్య ఆత్రేయ ధైర్యంగా ఈ మార్పు చేసి ప్రజల శక్తి సామర్థ్యాలను ఈ నాటకంలో ద్యోతకం చేశారు. అశోక్ సామ్రాట్ నాటకం ప్రజా హక్కుల శిలాశాసనం. ప్రజావిజయానికి పరాకాష్ఠ. శాంతికోసం, హక్కులకోసం ప్రజల తహతహకు రూపమే [illegible] నాటకం.

అశోక సామ్రాట్ నాటకంలోని ప్రజలు శాంతిప్రియులు, కార్యశూరులు, ధర్మశీలురు, నీతుల [illegible] న్యాయమైన హక్కులకోసం, శాంతి కోసం నిలబడి రాజుని సైతం ధిక్కరించిన ధీరోదాత్తులు. 'హింసకు హింసే మందన్నది' అని తాత్కాలిక ఉద్రేకంలో భావించినా వెంటనే సత్యాన్ని గ్రహించగల వివేకవంతులు మాయమాటలకు మోసపోని దృఢసంకల్పులు.

అతిథి

జనసందోహాన్ని పాత్రగా రంగస్థలం మీదకు తీసుకువచ్చి వారిచేతనే నాటకాన్ని ముగింపజేసిన ఇంకొక సుప్రసిద్ధ తెలుగు నాటక రచయిత శ్రీ బెల్లంకొండ రామదాసు. "ఎంతో మననం తర్వాత, జీవితానుభవం తర్వాత ..ఏర్పడిన తత్వదృష్టితో" శ్రీ రామదాసు అతిథి అనే నాటకం వ్రాశారు. మిలుకు మనిషికి, న్యాయానికి అన్యాయానికి జరిగిన సంఘర్షణే ఈనాటక ఇతివృత్తం. ఇందులో ప్రజలు ఉత్త అమాయకులు, అజ్ఞానులు, వారి మంచిచెడ్డలు వారికి తెలియవు గొర్రెలమంద తియ్యని మాటలకు మోసపోయి రాక్షసులలాగా ప్రవర్తిస్తారు.

పేదప్రజ నివసించే స్థలంలో వారిని వెళ్ళగొట్టి మిల్లు కట్టాలని ధనవంతులు ఎత్తువేస్తారు. పేదప్రజ 'అసమ' అనే వ్యక్తి నాయకత్వాన ధనవంతుల యత్నాన్ని నిరోధిస్తారు. ధనవంతులు పేదప్రజల మాట మన్నించినట్లే నటించి వారు ఇల్లు కట్టుకోవడానికి లక్ష రూపాయలు దానం చేస్తారని చెప్పి నమ్మించి దొరతనం నుంచి వారిని దాటనీయరు. 'అసమ' ఇదంతా ఒక కుతంత్రమని చెబుతాడు ధనవంతులు పేదప్రజలను అతని మీదకు ఉసికొలుపుతారు. తమ నాయకుడు తమ క్షేమానికి అడ్డువస్తున్నాడని భ్రమించి కర్రలతో మోది చంపుతారు ఈ గందరగోళంలో ధనవంతులు పేద ప్రజల ఇండ్లకు నిప్పంటింప చేస్తారు. ఈ వార్తవిని తర్వాత ప్రజలు నిజం గ్రహించి పశ్చాత్తాపం చెందుతారు

శ్రీ మారేమండ రామారావు 'విప్లవం' అనే చరిత్రాత్మక నాటికలో సేవలనే పేరుతో ప్రజలను రంగస్థలంమీద ప్రవేశపెట్టారు. 'వనితా కవితా గీతా' అంటూ భోగలాలసుడైన రాజుమీద, అతని పాలనలో అష్టకష్టాలు అనుభవిస్తున్న ప్రజ సేనాపతి నాయకత్వాన తిరగబడటం ఈ నాటికలో శ్రీ రామారావు చిత్రించారు

మొత్తంమీద మాస్తే తెలుగు నాటకాలలో చిత్రితమైన ప్రజ కార్యశూరులు ధర్మంకోసం, న్యాయంకోసం, హక్కుల కోసం నిలబడి పోరాడగలిగిన ధీరులు, శాంతి ప్రియులు, అమృతహృదయులు.

న్యూఢిల్లీలోని అఖిల భారత లలితకళా సమాజం హాలులో శ్రీయుతులు కస్తూరి భాస్కరరావు, వజ్జా శ్రీనివాసశర్మల చిత్రకళా ప్రదర్శనానికి ఈనెల 20 వ తేదీన కేంద్ర సమాచార, ప్రసారశాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

ప్రతిభాశాలి గోపీచంద్

శ్రీ పి. సుబ్బారావు

కొందరు పుట్టుకతోనే మరణిస్తారు మరికొందరు కొంతకాలంపాటు ఎదిగి, ఆగిపోతారు ఇంకొందరు, మరణ పర్యంతం విస్తృతి పొందుతూనే ఉంటారు. మరొక తరగతివారున్నారు. వారికి మృత్యువులేదు. వారు దశాబ్దాలు, శతాబ్దాల పర్యంతం జీవిస్తారు. మృత్యువును జయించిన మార్కండేయులు వారు. ఈ కోవకి చెందిన వారి జీవితం, మన బ్రతుకులో, మన సాహిత్యంలో మన నాగరికతలో, మన సంస్కృతితో మిళితమై ఉంటుంది. అడుగడుగునా వారి రూపం మనకు సాక్షాత్కరిస్తుంది. ప్రతి క్షణంలోనూ వారి ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు మనకు వినపడుతుంటాయి.

సాహితీ సంస్కర్త

సాంఘిక జీవనం నిశ్చలస్థాయిలో ఉన్నప్పుడు సంస్కర్తలు ప్రాదుర్భవిస్తూ ఉంటారు. ఆ కశ్మలాన్నంతా క్షాళనం చేసి, సంఘ శరీరాన్ని ఆరోగ్యవంతం చేస్తారు. కొంతకాలంపాటు సంఘం ఆరోగ్యంగానే ఉంటుంది. తిరిగి వ్యాధులపాలవుతూ వుంటుంది. అప్పుడు మళ్ళీ దానికి చికిత్స కావాలి. అంటే మరో సంస్కర్త అవసరమన్న మాట. అతను ఆ వ్యాధిని కుదుర్చుతాడు. సంఘం మళ్ళీ బాగుపడుతుంది.

ఇదేవిధంగా సాహిత్యంకూడా అప్పుడప్పుడూ జబ్బుపడుతూ ఉంటుంది. ఆ సమయంలో దానికి మంచి 'మందు' కావాలి. రోగం బాగా ముదిరినప్పుడు, మందు కొంచెం 'ఘాటు'గా కూడా ఉండటం అవసరం. ఇటువంటి సాహిత్య సంస్కర్తలు కూడా మన కెందరో ఉన్నారు. గిడుగు రామమూర్తి పంతులుగారు, గురజాడ అప్పారావు పంతులుగారు, శ్రీశ్రీ ఈ కోవకు చెందిన సంస్కర్తలే.



తల్లి - పిల్ల

చిత్రకారుడు: శ్రీ వజ్జా శ్రీనివాసశర్మ

గోపీచంద్ సాహిత్యలోకంలో అడుగు పెట్టేనాటికి, భావకవిత్వం ఉన్నత దశలో ఉంది. అక్షరజ్ఞానం ఉన్న ప్రతివారికీ సాహిత్యమంటే భావకవిత్వమేనన్న 'భ్రమ' కూడా ఉండేది. ఆ భ్రమను ఎంత త్వరగా వదిలించుకొంటే, అంత ఆరోగ్యమన్న నిశ్చయాని కొచ్చారాయన. విశాలమైన సాహితీ రంగంలో భావకవిత్వం ఒక భాగమే గాని, అదే సంపూర్ణ సాహిత్యం కాదని వాదిస్తూ, గోపీచంద్ గారనేక వ్యాసాలు వ్రాసి ప్రకటించారు. ఈ విషయాన్నే ప్రధానంగా తీసుకొని వారు 'మన కవి' అనే కథకూడా వ్రాశారు.

అందులోని కథానాయకుడు భావకవి. అతనొక ప్రణయగీతం అల్లుతూ వుంటాడు. అతని ఇంటిప్రక్కనే వున్న కుటుంబం, అమానుషమైన ఇబ్బందుల్లో చిక్కుకొని అల్లాడిపోతూ వుంటే, మన కథానాయకుడు 'ప్రేయసీ, ప్రేయసీ' అంటూ విరహగీతం వ్రాస్తూ వుంటాడు. ఆ కథను ఇక్కడ ఉటంకించడంలో, కేవలం విషయాన్నిమాత్రమే సంగ్రహంగా చెప్పగలిగాను. ఆ కథలోని జవం, జీవం చూడాలంటే దాన్ని చదివి తీరాలి.

సంఘజీవితం సుఖమయంగా ఉండాలంటే, కేవలం సాంఘిక సంస్కరణ వల్లనే ఆ పని సాధ్యం కాదని గోపీచంద్ గారు గాఢంగా విశ్వసించారు. సంఘమనేది పైకి ఒకటిగా కనిపించినా అందులో భిన్న భిన్న వర్గాలున్నాయన్న సత్యం వారు గ్రహించారు కొన్ని వర్గాలు బలవత్తరమైనవి కాగా మరికొన్ని వర్గాలు చాలా బలహీనమైనవి. బలమైన వర్గాలు, బలహీన వర్గాలను తమ చెప్పుచేతల్లో ఉంచుకొంటాయి. తమకు అనుకూలమైన శాసనాలను చేసుకొంటాయి. తమకు నచ్చిన పరిపాలనా విధానాన్ని అమల్లో ఉంచుకొంటాయి. అంటే ఒకే రూపంలో కనిపిస్తున్న సంఘంలో తీవ్రమైన సంఘర్షణ దాగి ఉన్నదన్న మాట ఒక వర్గం వారు అధికారం నిలుపుకోవడానికి పాటుపడుతూ ఉంటే మరొక వర్గంవారు, పాలక వర్గాన్ని పదభ్రష్టం చేయడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.

1949, 50 సంవత్సరాలదాకా వెలువడిన గోపీచంద్ గారి రచనల్లో ఈ మానవ సంఘర్షణ యథాతథంగా చిత్రించబడింది దాదాపుగా ఆ రోజుల్లో వారు మార్క్సిజాన్ని బాగా అధ్యయనం చేశారు రష్యా విప్లవం అప్పటికి దేశాల్లోని యువజనుల హృదయాలలో ఆశాజ్యోతులను వెలిగిస్తూ ఉంది. పీడిత వర్గాలకు ఏకైక ప్రతినిధిగా రష్యా నిలబడింది' రష్యన్ రాజకీయ ప్రభావం వారి రచనల్లో ఎంతో స్ఫుటంగా కనిపించుతుంది.

అయితే, గోపీచంద్ గారు ఆ సిద్ధాంతానికి చిరకాలం కట్టుబడి ఉండలేక పోయారు. సర్వమానవతావాదం వైపు ఆకర్షింపబడ్డారు.

ఆంధ్ర రాడికల్ డెమోక్రటిక్ పార్టీ కార్యదర్శిగా గోపీచంద్ గారు కొంత కాలం పనిచేశారు. ఆ రోజుల్లోనే 'మార్క్సిజం అంటే ఏమిటి?' 'పట్టాభిగారి సోషలిజం'-'సోషలిస్టు ఉద్యమ చరిత్ర' వంటి పుస్తకాలూ, 'ఉభయ కుశలోపరి' వంటి రేడియో ప్రసంగాలూ, వెలువడ్డాయి. ఆరోజుల్లోనే అనేక పుస్తకాలకు వారు పరిచయాలూ, పీఠికలూ వ్రాశారు. 'ఇండియా భవిష్యత్తు' అన్న పుస్తకానికి గోపీచంద్ గారు 'పీఠిక' అనే పేరుతో ఒక 'పరిచయం' వ్రాశారు. సంగ్రహంగా ఉన్న ఆ 'పీఠిక'లో ఆ రచయితనూ, పుస్తకాన్నీ కూడా అందంగా చిత్రించారు.

కథా సాహిత్య సామ్రాట్

గోపీచంద్ గారు ఏ సామాన్య విషయాన్ని తీసుకొన్నైనా, ఆణిముత్యంవంటి కథ రాసేవారు. కొందరు కథకులు కొన్ని కథావస్తువులను మాత్రమే ఎన్నుకుంటారు ఆయనకా పట్టింపు లేదు. కళానికేతనం వారు 'నేనూ - నా కథలు' అను శీర్షికతో జరిపిన గోష్ఠిలో గోపీచంద్ గారు కథ, దాని పుట్టుపూర్వోత్తరాలను గురించీ, వారి కథా సంవిధానాన్ని గూర్చి, ఆంధ్రదేశం కథా ప్రక్రియకు ఆటపట్టు అని ప్రసంగించారు.

కళానికేతనం వారు "నేనూ - నా కథలూ" అనే శీర్షికతో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో గోష్ఠిఏర్పాటుచేశారు. శ్రీగోపీచంద్ తమ ప్రసంగంలో కథా సాహిత్యం ఇతర దేశాలనుండి దిగుమతి కాలేదని విశిష్టమైన సంస్కృతి, నాగరికతలకు పుట్టినిల్లయిన మన దేశం క్రీస్తుకు చాలా పూర్వమే ఈ రంగంలోగూడా బాగా పరిణతి చెందినదని, మనుష్య పాత్రలతోనే కాక పక్షులు, జంతువులు, చెట్లతోగూడా మన పూర్వీకులు అనాడే కథలను చెప్పించారని పంచతంత్రం హితోపదేశాలగూర్చి ప్రస్తావించారు. ఈసప్ ఫేబుల్స్‌లో ఈ కథల ఛాయలు ఉన్నాయని, భారతీయ కథలు పర్షియా అరేబియా, మధ్య ప్రాచ్యం, ఫ్రాన్సు, తూర్పు యిరోప్యా,తదితర పాశ్చాత్య దేశాలకు ప్రాకాయని వివరించారు.

ఇంకా ఇలా పేర్కొన్నారు:

"కథ ప్రయోజనం వ్యాసాలకన్నా భిన్నమైనది నాడూ, నేడూ, ఏనాడైనా, కథారచనలోగల ఉద్దేశం ఒకటే నీతి బోధన, సద్గుణాల ప్రచారం; పంచతంత్ర రచనకు కారణం విష్ణుశర్మ రాజు తన కుమారులకు మంచి గుణాలు అలవడేలా విద్యాబోధన చేయమంటాడు. లేత హృదయాలపై కథలు మంచి ప్రభావాన్ని కలిగిస్తాయి కథలలో పొందుపరచబడే నీతి, లోకజ్ఞానం సామాన్యులకు అందుబాటులో ఉంటుంది. నదులకు ఉపనదుల్లా పెద్ద కథల్లో చిన్న కథలను చేర్చి అల్లడం మన దేశంలోనే పుట్టినది రామాయణ, మహాభారతాల్లో ఈ నైపుణ్యం పరిణతి అందుకొన్నది మన దేశంలో కథలు చెప్పలేని ముసలమ్మ ఊకొట్టలేని బాలుడు లేరంటే కథా సాహిత్యం మన నరనరాల్లో ఎలా జీర్ణించుకొని పోయినదో ద్యోతకం కాగలదు.

"మధ్యకాలంలో మన ప్రగతి వెనుకబడి ఇతర దేశాలు అన్ని రంగాలలో అభివృద్ధిచెందినవి. కథకు మూడు దశలుంటాయి దీనికి పరిణామం ఉన్నది నవలలో సమగ్రమైన పాత్ర చిత్రణ ఉంటుంది. కథ సంక్షిప్తం. ఒక సంఘటనను చిత్రించడమే కథ లక్షణం. అయితే, సంఘటనకు ప్రాధాన్యం ఇవ్వక కేవలం వాతావరణాన్ని మనస్తత్వాలను చిత్రించవచ్చు కేవలం సంభాషణలతో కథను నడుపవచ్చు. ఇది భావ కవిత్వం లాంటిది. కథను ఏ పద్ధతిలో వ్రాసినా వ్రాసేవాడు సమర్థుడయితే అది రక్తి కడుతుంది మనకు చలం, మునిమాణిక్యం, కుటుంబరావు, భరద్వాజ గారలవంటి ప్రసిద్ధ కథా రచయితలు ఉన్నారు.

"ఇక నా కథలగూర్చి చెప్పాలంటే, జీవితంలో నాకు ఒక ప్రత్యేక పద్ధతి లేనట్టే నా కథా రచనకు లేనట్టనిపిస్తుంది. కొన్నింటిని నేను సంఘటనలకు ప్రాధాన్యమిచ్చి వ్రాస్తే, మరికొన్నింటిని సంభాషణలకు ప్రాధాన్యమిచ్చి చిత్రించాను. మరికొన్నింటికి మనస్తత్వం వాతావరణం ప్రధానంగా రూపొందించాను. అన్నింటి ప్రభావం నాపైకలదు. వివిధ సంఘటనలతో కథను వ్రాయబూనుకొంటే దానికి నవల లక్షణాలు సంక్రమిస్తాయి-ఒక్కొక్క విషయాన్ని చేపట్టి దానికి తగ్గపద్ధతిని అనుసరించి వ్రాయడం నా పద్ధతి కథకు క్లైమాక్స్ పెట్టడం మన తత్వాల చిత్రణ ఒక్కొక్కప్పుడు అవసరం కావచ్చు. నా కథలు కొన్ని స్కెచ్‌లవలే, మరి కొన్ని వ్యాసాలవలే ఆధారయమ

(మిగతా 4 వ పేజీలో)

"ఇది మనకతీతం"



చిత్రకారుడు: శ్రీ కస్తూరి భాస్కరరావు

నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సం॥ల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలలో తయారైన ఆయుర్వేదౌషధం ఎంత మొండి వ్యాధికైననూ తత్క్షణమే బాధ నివారింపచేయుటయే గాక కొంతకాలము సేవించిన తిరిగి మాపెట్టదు

కో॥ రు 8-75, పోస్టేజి ప్రత్యేకం

ఇండియన్ మెడిసన్‌హౌస్,

విజయవాడ-2.



విజయ సిద్ధి కొరకు .....

దుర్భేద్యమైన హిమాలయ పర్వత ప్రదేశములలో నిర్దయగల శత్రువు నెదుర్కొని పోరాడుతూ మన రక్షణ బలగాల యొక్క జవాన్లు అనేకములైన సాహస, శౌర్య పరాక్రమములు ప్రదర్శించారు . . .

పై సందర్భంలో ప్రదర్శితమైన అశౌర్యకృత్యములు సంపూర్ణంగా నెలనెలా "ఆంధ్ర ప్రదేశ్" పుస్తకంలో ప్రచురించబడుచున్నవి ఇవేగాక పై సందర్భంలో వ్యక్తమైన ప్రయోగాత్మకమైన ప్రజల సంకల్పాన్ని కూడా మీకు తెలియజేస్తుంది.

ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ మరియు హిందీ భాషల్లో వెలువడే ఈ పుస్తకంలో సుప్రసిద్ధమైన రచయితలచే రక్షణ సమస్యల యొక్క అవశ్యకమైన సమస్యలను అన్ని దృక్పథముల నుండి విపులీకరించుటం జరిగింది

డైరెక్టర్, సమాచార పౌర సంబంధముల శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి మీ సంవత్సర చందా రు 3/- లను పంపి నెలనెలా మీ ప్రతిని పొందండి. చందాను ప్రతిజిల్లాలోని పౌరసంబంధములశాఖ అఫీసరుగారికికూడా చెల్లించవచ్చును.

డి. జ. పి. ఆర్. - ఎ. పి

సినిమారంగం

వద్మినీపిక్చర్స్ వారి "పెంపుడుకూతురు' లో జానకి

మన చిత్రాలకు ప్రచార సాధనాల ఆవశ్యకత

పాశ్చాత్య దేశాల్లో వ్యక్తి నిత్యజీవితంలో 'పబ్లిసిటీ' బహుముఖాలుగా విస్తరించివుంది జీవితావసర వినిమయ వస్తువుల పెంపకం గాని వృద్ధి సాధనాల అమ్మకం వరకు "పబ్లిసిటీ" ప్రముఖ స్థానం అలంకరించివుంది ఆ దేశాల్లో నూటికి 80 మంది ప్రజలు, చదువుకున్న వారు. వారు తమ నిత్యజీవితావసరానికి ప్రతీదాన్ని గురించి 'పబ్లిసిటీ' మీద ఆధారపడుతారు. పత్రికలు యీ కార్య నిర్వహణలో చారిత్రాత్మకమైన పాత్ర నిర్వహిస్తున్నవి

కాని పాశ్చాత్య దేశాల్లో నిరక్షరకుక్షులుగా వుండే మైనారిటీ కాలం - మన దేశంలో అత్యధికులుగా వున్నప్పుడు పత్రికల్లో గాని, ఇతరత్రా గాని 'పబ్లిసిటీ' ఎంతవరకు పని చేస్తుంది? అందుకే మన దేశంలో 'పబ్లిసిటీ' అనేది ఒక సమగ్ర రూపం దాల్చలేదు. దేశం పారిశ్రామికవంతం అయి - పెట్టుబడిదారీ విధానం పెచ్చు పెరిగే కొద్దీ 'పబ్లిసిటీ' తన రూపురేఖలు దిద్దుకుంటుంది. డబ్బు - డబ్బును సంపాదించుకుండే మూలసూత్ర ప్రకారం, డబ్బును సంపాదించే మార్గంలో పబ్లిసిటీని పెట్టుబడిదారీ విధానం అవలంబిస్తుంది. పెట్టుబడిదారీ విధానంలో మార్కెట్టులో లభించే ఒడుదుడుకులను పారిశ్రామికులు తట్టుకొనేందుకు పబ్లిసిటీ ఒక సాధనమవుతుంది. మన దేశంలో వృత్తి సంబంధాలలో ఇంకా మిగిలివున్న ఫ్యూడల్ అవశేషాలను పూర్తిగా వదిలించుకోనిదే పబ్లిసిటీ ఏ రూపు దాల్చదు అంతేగాక పాతుకుపోయిన ఫ్యూడల్ సంబంధాలు పురోగమన శక్తులకు సంకెళ్ళుగా కూడా పనిచేస్తాయి.

ఈ స్థితిలో ఎంతగా వినియోగ వస్తువులలో నూతన ప్రచార పద్ధతులను చొప్పించుకోవాలనుకున్నా ముందుకు పోలేము పాశ్చాత్య నాగరికతను అనుకరించుకోవడంలో గాని, పారిశ్రామికవంతం అవడంలో గాని, అభివృద్ధి సాధించిన మహానగరాలాంటి పట్టణాలు అధికంగా కల్గిన తమిళనాడును యింకా ఫ్యూడల్ సంబంధాల నుండి వీడిపడుతున్న ఆంధ్ర దేశాన్ని పోల్చిచూస్తే సులభంగా విషయం అవగతమవగలదు

డోర్ పోస్టర్లు

వాల్ పోస్టర్లకన్నా డోర్ పోస్టర్లు ఎక్కువ ప్రచారం చేసి పెడతాయి సాధారణంగా ప్రతి పట్టణాన నూటికి ముప్పాతిక వంతు కుటుంబీకులు తమ తలుపులకు అతికించే డోర్ పోస్టర్లను చించివేయరు! పైగా, శుభ్రంగా కాపాడుకుంటారు పోస్టర్లు అసహ్యంగా లేకుంటే - అది ప్రింటులో కావచ్చు, లేదా సెక్సు రీత్యా అభ్యంతరం లేకుంటే ఇంటి యజమాని గాని, యజమానురాలు గాని వాటిని తొలగించరు. ఇక పిల్లలు గాని, యువతీ యువకులు గాని వాటిని కాపాడుతారు. అలాగాక ఇండోర్ లో సర్వోదయమండలివారు పోస్టర్ తొలగింపు ఉద్యమం ప్రారంభం చేసి-ప్రజలు తొలగించిన హిందీ చిత్రం "ఉంచేలోగ్" లోని మహమ్మద్ - కుమారి కామ్, శృంగార దృశ్యంలో వున్నట్టుంటే ఇంటిపెద్దలు అంగీకరించరు ఈ తప్పుడు పోకడలు సమాజానికి చాల హానికరమైనవి.

వాల్ పోస్టర్ల మాదిరిగా ప్రచారం చేస్తే డోర్ పోస్టర్లు యింటింటికి వెళ్ళి స్ఫూర్తిమైన ప్రయోజనకరమైన ప్రచారాన్ని చేస్తాయి! అవి వెళ్ళినప్రతి యింటిలో మా సంచలనాన్ని కల్గిస్తాయి! కాని రాష్ట్రంలో డోర్ పోస్టర్లకు ప్రాధాన్యం యివ్వడంలేదు మరికొన్ని చిత్రాలకైతే డోర్ పోస్టర్లు వేయించడంలేదు ఇది చాలా విచారించదగ్గ విషయము. ముఖ్యంగా, అందంగా "ఫోటో ఆఫ్ సెట్"లో ఇవి ముద్రింపచేస్తే బాగుంటాయి.

కేలండర్లు

డోర్ పోస్టర్లకన్నా కేలండర్లు ఎక్కువ ప్రచారం చేసి పెట్టగలవు కేలండర్లు సంవత్సరం పొడుగునా భద్రపరచబడి వుంటాయి చిత్రం విడుదలయిన తర్వాత పిహో కొన్ని పత్రికలపై తెల్లపెట్టెల కంపెనీలు మాత్రమే కేలండర్లను ముద్రించి పంచుతున్నాయి అలా కాకుండా ప్రతి సంస్థ తమ ప్రతి చిత్రానికి కేలండర్లు వేయించడం ఎంతేని అవసరం

జ్యోతిశ్రీ

అది కూడా చిత్రం విడుదలయ్యే సమయంలోగాక చిత్రం ఆరు, ఏడు మాసాల్లో విడుదల చేయగలమనుకొన్నప్పుడే ముందుగా కేలండర్లు ముద్రించి పంచితే ఎంతో ప్రచారాన్ని చేసిపెడతాయి ఏమైనా, తెలుగు సంవత్సరాది - ఇంగ్లీషు సంవత్సరాది రెండు వున్నాయి! కాబట్టి ఈ రెండు వార్షిక కాలమానాలను దృష్టిలో పెట్టుకొని కాలెండర్లను చిత్రం నిర్మించే ప్రతి సంస్థ వేయించి-చిత్రానికి ప్రచారం చేసుకోవచ్చును. ఈ విషయంలో డిస్ట్రిబ్యూటర్ సంస్థలు నూతన పంథా త్రొక్కవచ్చు సంవత్సరంలో ఆయా మాసాల్లో తాము విడుదల చేయబోయే చిత్రాలను క్రమానుగతంగా దృష్టిలో పెట్టుకొని పన్నెండు మాసాలకు, పన్నెండు చిత్రాల అడ్వర్టైజ్‌మెంట్లు పన్నెండు పేజీలపై ముద్రించి, ఒకే కాలెండర్ గా విడుదల చేయవచ్చును నాకు తెలిసినంతవరకు యీ పద్ధతిని ఏ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ నిర్వహించడంలేదు ఆంధ్ర దేశంలో ప్రత్యేకంగా ఎంత గింజా ఏ పెద్ద కంపెనీ సంస్థగాని-సంవత్సరం పొడుగునా పది చిత్రాలకు మించి విడుదల చేయడంలేదు. ఒక వేళ 20 చిత్రాలు విడుదల చేస్తున్నారనుకోండి! ఇంగ్లీషు సంవత్సరాది-తెలుగు సంవత్సరాది రెంటికి అనుకూలపడునట్లు కాబట్టి ఆయా మాసాల్లో వాటికి ప్రాముఖ్యం యిస్తూ, తాము విడుదల చేసే అన్ని చిత్రాలను సంవత్సరానికి రెండుగా వెలువరించి, కాలెండర్లలో సముచిత స్థానం కల్పించవచ్చును

త్వరితగతియంలో కలిగి బుగ్గయినట్లుగా ఆరిపోతున్న గోడలకు అతికించి పోస్టర్లకు వెచ్చించే ఖర్చు ఇలాంటి ప్రయోజనకరమైన ప్రచారంపై వెచ్చించి - ఏ పట్టణంలో గాని, ప్రతి ఇంటికి క్యాలెండరు వుచితంగా పంపిణీ చేస్తే ఎంతో ప్రచారం జరుగుతుంది కొన్ని చిత్రాల ప్రచారం-కేసు మనిశితంగా పరిశీలించారు.

వాల్ పోస్టరకు ప్రయోగించే కాగితం డోర్ పోస్టర్లకు ప్రయోగించటం లేదు నాసిరకం కాగితంపై ముద్రణ బహు దంభాలంగా వుంటుంది

చిత్రాలకు జరిగే ప్రచారంలో నూతన పంథాలను త్రొక్కడంలో నవయుగ ఫిలిమ్సు మేనేజరు శ్రీ కాట్రగడ్డ నరసయ్యగారు సిద్ధహస్తులు. ఆయన పుణ్యమా అని కొన్ని నూతన పద్ధతులు అమలులోకి వచ్చాయి! చిత్రం విడుదలయ్యేముందు రెండు వారాల నుండి ప్రతి దినం దినపత్రికలలో డైలాగులతో సహా అడ్వర్టైజ్‌మెంట్లు వేయడం చక్కటి ప్రచారసాధనమే కాని, పత్రికల సర్క్యులేషన్ పరిమితం కాబట్టి అదీగాక వాటి జీవిత కాలం 24 గంటలలో అంతమవుతుంది అలాగాక, క్యాలెండర్లు - డోర్ పోస్టర్ల ద్వారా జరిగే ప్రచారం ఎక్కువ కాలం వుంటుంది ఖర్చు తగ్గించుకోవచ్చును.

బేనర్లు

బేనర్ల వుపయోగం అంత తక్కువగా అంచనా వేసేందుకు వీలులేదు గాని 'ఏ' క్లాసు సెంటరు నుండి 'బి' క్లాసు సెంటరుకు ఆ చిత్రాన్ని పంపేటప్పుడు బేనర్లు తమ స్వరూపాన్ని కోల్పోతాయి! వడిగా విడిభాగాలుగా గాని, దర్జాలకు గాని తట్టుకోలేవు 'ఏ' క్లాసు సెంటరు నుండి 'బి' క్లాసు సెంటరుకు అదనా వెళ్ళినా సర్కిల్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీసుకు గాని 'బి' క్లాసు సెంటరుకు గాని వెళ్ళే బేనర్లను తిరిగి వాడలేము కొన్నయితే 'ఏ' క్లాసు సెంటరులోనే అంతరించిపోతాయి. మన దృష్టి ఎలాగుండాలంటే - తక్కువ ఖర్చులో - ఎక్కువ కాలం - అధిక ప్రచారం చేయు ఎత్తుగడలనే రూపొందించాలి.

కట్ అవుట్స్

బేనర్లకన్నా కట్ అవుట్లు బహు గాంభీర్యంగా - జన బాహుళ్యాన్ని ఆకర్షిస్తాయి! అయితే ఇవి చెక్కలకు అతికించి వుంటారు కాబట్టి-ఎంత చిన్న విభాగాలుగా రూపొందించినప్పటికీ - రవాణా చేసేందుకు అనుకూలంగా వుండవు. రవాణాలో శ్రమకోర్చుకుంటే ఇవి ఎంతో వుపయోగపడతాయి! థియేటర్ల వద్ద ప్రత్యేకమైన హంగాతనాన్ని గాంభీర్యతను సృష్టిస్తాయి! ఇవి ప్రస్తుతం థియేటర్ల వద్దనే వుపయోగిస్తున్నారు. విస్తృత ప్రయోజనం ఆశించి - ఆ పట్టణంలో రెండు మూడు కూడలి కేంద్రాలలో కట్ అవుట్లు అమరిస్తే ఎంతో వుపయోగం వుంది. మద్రాసు పటణంలో జెమినీ సంస్థ యిలాంటి శ్రద్ధ తీసుకొని పని చేస్తున్నది

మైక్సులో ప్రచారం

ప్రస్తుతం మైక్సులో జరిగే ప్రచారం చాలా హేయంగా వుంది ప్రచార పద్ధతులను టెక్నిక్‌ను ఏ మాత్రం తెలియని వారికి చేతికి మైక్ యిస్తారు. అతను కూడా అక్కంట కాకుండు ఏమిటేమిటో ఇంగ్లీషుకాలమంతా రికార్డులు పెట్టి వీధుల్లో గోల పుట్టిస్తారు. అదికూడ ఏ చిత్రం ప్రచారమయితే, చేస్తున్నారో - ఆ చిత్రంలోని పాటలు అయినా కేయగ టెక్నిక్ తెలిసినవ్యక్తి ఎవర నాసరి- ఆచిత్రంలోని పాటొకటి రికార్డుచేసి చిత్రంలోని పాటయొక్క ప్రాధాన్యాన్ని ప్రాశస్త్యాన్ని గురించి చక్కగా హృద్యంగా వర్ణిస్తే ఎంతో బాగుంటుంది ఇవన్నీ మాన్యుకోనిదే మనపరిశీలనకు మోక్షంలేదు.

ట్రయిల్ రీల్సు

అంట్రయిలర్ రీలు నిర్మించడం మన ఆంధ్రదేశంలోనే కాదు, భారతదేశం మొత్తంమీద చాల తక్కువగా వుంది. తెలుగు చిత్రాలైతే పూర్తిగా ట్రయిల్ రీల్సులేవు ఇంగ్లీషు చిత్రాల ట్రయిల్ రీల్సు చేస్తున్న ప్రచారాన్ని అధికంగా చేస్తున్న ప్రభావాన్ని గుర్తించి కూడా మన నిర్మాతలు అందుకు పూనుకోకపోవడం ఆశ్చర్యకరంగానే వుంది.

కేవలం శ్రీ బి యస్ రంగాగారు తన చిత్రానికోసం దానికి ట్రయిల్ రీలు కాకుండా-సావిత్రిచేత తొలి పలకరింపుపై ఇతర సాంకేతిక నిపుణుల ప్రతిభపై 'కామెంట్' యిప్పించటం ఒక క్రొత్త పద్ధతే ఇలాంటివాటికన్నా ట్రయిల్ రీల్సు ఎంతో ప్రచారం చేసిపెడుతాయి ఇటీవల కాలంలో 'మహామంత్రి-తిమ్మరుసు' చిత్రానికిమాత్రం ట్రయిల్ రీలు విడుదల చేశారు.

మనం ఏమిచేసినా-అనేక ప్రజలను ఎక్కువకాలం ఆకర్షించే విధంగా తక్కువఖర్చుతో ప్రచార సాధనాలను రూపొందించుకోవడం అవసరం.

సత్యజిత్ రాయ్ "మహానగర్"

ప్రఖ్యాత దర్శకుడు శ్రీ సత్యజిత్ రాయ్ "మహానగర్" అనే బెంగాలీ చిత్రనిర్మాణాన్ని ప్రారంభించబోతున్నారు.

కలకత్తాలాంటి ఒక మహానగరంలో క్రింది మధ్యతరగతికి చెందిన భార్యాభర్తలిద్దరూ పనిచేసుకొంటేనే గాని జీవనం గడవని కటిక పరిస్థితులు, అందులో వున్న సాధకబాధకాలు యీ చిత్రానికి ఇతివృత్తంగా వుంటుంది.

ఈ చిత్రానికి స్క్రిప్టు, సంభాషణలు కూడా శ్రీ సత్యజిత్ రాయ్ వ్రాశారు. ఆయనే ఈ చిత్రానికి సంగీతాన్ని కూడా సమకూర్చుతున్నారు చిత్రంలోని చాలభాగం వరకూ ఔట్‌డోర్ షూటింగ్ వుండగలదని తెలుస్తోంది.

ఆర్. డి. బన్సాల్ ప్రొడక్షన్స్ వారికోసం తయారుచేయబడుతున్న ఈ చిత్రంలో మాధవిముఖర్జీ, అనిల్ చటర్జీ, కనూబెనర్జీ, జయబాదురి, మరో క్రొత్త ఆంగ్లో ఇండియన్ యువతి నటించబోతున్నారు

చిత్ర నిర్మాణం జనవరి 8 వ తేదీన ప్రారంభమవుతుంది

1962 సంవత్సరంలో 300 చిత్రాల నిర్మాణం

మద్రాసు కేంద్రానికి అగ్రతాంబూలం

1962 సంవత్సరంలో భారతదేశం మొత్తంమీద మూడు వందల కథాచిత్రాలు నిర్మాణమైనాయి. అంటే క్రిందటి ఏడాదింటే చిత్రనిర్మాణం పెద్దగా పెరగలేదు

1961 లో మనదేశంలో 291 కథాచిత్రాలు తయారైనాయి ఇందులో డబ్బింగ్ చిత్రాలుకూడా వున్నాయి. ఈ సంవత్సరం నవంబరు ఆఖరువరకూ వెలుగుచూసిన డబ్బింగ్ చిత్రాలతో సహా 280 తయారై విడుదల చేయబడినాయి. డిసెంబరు నెలలో మరో ఇరవయ్యో పాతికో చిత్రాలు తయారు కాగలవని అంచనా వేస్తున్నారు.

కేంద్రాలవారీగా నవంబరు ఆఖరు వరకూ ఈ క్రిందివిధంగా చిత్ర నిర్మాణం జరిగింది.

బొంబాయి 113, మద్రాసు, 189, కలకత్తా 89.

భారతదేశం 1960 లో ఎక్కువ చిత్రాలను (330) నిర్మించగలిగింది.

ఫిలిం సలహా కమిటీ ప్రథమ సమావేశం

ప్రభుత్వ అవార్డులకొనసాగింపుకు నిర్ణయం

ఇటీవలనే ఏర్పాటు చేయబడిన ఫిలిం సలహా కమిటీ డిసెంబరు 16 వ తేదీన బొంబాయిలో సమాచారశాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతను మొదటిసారిగా సమావేశమై ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వం అవార్డులను యిచ్చే పద్ధతిని యికముందు కూడా కొనసాగించాలని నిర్ణయించింది.

ఈ సలహా సంఘంలో 22 మంది సభ్యులున్నారు.

అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాల్లో భారతీయ చిత్రాలు పాల్గొనే విధానం, బాలల చిత్రాల నిడివి, వివిధ ప్రాంతాల్లో ఫిలిం ఉత్సవాలు, ఇంపోర్టు సమస్య, అడ్వర్టయిజ్‌మెంటు చిత్రాల నిడివి, ముడిఫిలిం నిల్వలను పంపిణీ చేసే విధానం మొదలుగాగల సమస్యలన్నింటి ఈ సమావేశంలో చర్చించారు.

జాతీయ అత్యవసర పరిస్థితులువున్న కాలంలో కూడా ఉత్తమ చిత్రాలకు, బహుమతులను ప్రదానం చేసే పద్ధతిని కొనసాగించడం అవసరమని నిర్ణయానికి వచ్చారు.

అంతర్జాతీయ ఉత్సవాల్లో భారతీయ చిత్రాలు పాల్గొనే విషయంలో కొంత అభిప్రాయభేదం ఏర్పడింది. చిత్రాల ఎన్నిక ప్రతినిధివర్గ సభ్యులను ఏ విధంగా ఎన్నిక చేయాలి, ఉత్సవాల్లో పాల్గొనే చిత్రాల నిర్మాతలకు ప్రభుత్వం యిచ్చే సహకారం - మొదలుగాగల విషయాలపై భిన్నాభిప్రాయాలువున్నాయి.

వీటన్నింటి విషయమై భారత ఫిలిం ఫెడరేషన్ చర్చించి ఫిలిం సలహా కమిటీకి ఒక పథకాన్ని సమర్పించవలసిందిగా కోరారు.

మహారాష్ట్రంలో మరాఠీ చిత్రోత్సవం జరపడం ప్రారంభించి, ఆ తరువాత విరమించారు. రాష్ట్రాల్లో చిత్రోత్సవాలను జరపవమా లేదా అనేవిషయమై కూడా భారత ఫిలిం ఫెడరేషన్ చర్చించి ఒక పథకాన్ని సలహా కమిటీకి నివేదించాలని నిర్ణయించారు.

ప్రభుత్వ అవార్డులకోసం వచ్చే బాలల చిత్రాల నిడివి 11 వేల అడుగులకంటే హెచ్చు వుండరాదని నిర్ణయించారు.

ఫిలిం రచయితలకు కూడా ప్రభుత్వ అవార్డులను ఇవ్వాలని ఫిలిం రచయితల సంఘం అధ్యక్షుడు శ్రీ రాజేంద్రసింగ్ బేడీ సూచించగా, సలహా కమిటీ ఆమోదనను సూత్రప్రాయంగా అంగీకరించింది.

సమావేశానికి హాజరైన వారిలో బి. నాగిరెడ్డి, మెహబూబ్ ఖాన్, ఎ. యల్. శ్రీనివాసన్, యస్. యస్ వాసన్, జె బి రూంగ్టా సత్యజిత్ రాయ్, ఎస్ ఎల్ జలాన్, రాజేంద్ర సింగ్ బేడీ, శ్రీమతి లీలాచిట్నీస్, గురుముఖ్ సింగ్, ఎస్. ఎన్. మజుమ్‌దార్ వున్నారు.

ఏడు రెట్లకు ఫిలిం చిత్రాల నిర్మాణం పెరుగుదల

నాలుగో ప్రణాళికాంతానికి

నాలుగో పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి మన దేశంలో ఫిలించిత్రాల నిర్మాణం ఏడు రెట్లకు పెరగగలదని అంచనా వేస్తున్నారు.

భారత ఫిలిం పరిశ్రమకు సంబంధించిన విషయాలను పరిశీలించి నివేదిక అందజేయటానికి ప్రభుత్వంచే నియమించబడిన ప్రత్యేక కమిటీ ఈ అంచనాను తెలియజేసింది

'ఈగిల్' ఫిలిమ్స్‌వారి 'ప్రొఫెసర్' చిత్రంలో కల్పన
ఈ చిత్రాన్ని విజయవాడలో ఒకేసారి రెండు థియేటర్లలో విడుదలచేశారు

చిత్ర సమీక్ష

ప్రొఫెసర్

[ఈస్టమన్ కలర్]

ఈగిల్ ఫిలిమ్సువారు ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన "ప్రొఫెసర్" చిత్రం, ఇటీవల వస్తున్న హిందీ చిత్రాలలో నటీనటుల, మనోజ్ఞ ప్రకృతి దృశ్య చిత్రణమే ప్రధానంగాకలది ఇలాంటి చిత్రాలు సాధారణంగా కథాప్రధానంగా వుండవు. వన సౌందర్య, వనితా సౌందర్య వ్యక్తీకరణమే ముఖ్యాంశంగా "ప్రొఫెసర్" చిత్రం కూడా ఆ ధోరణిలోనే కొనసాగింది.

బొంబాయి నగరంలో సీతాదేవి (లలితాపవార్) ఒక పెద్ద జమీందారిణి వితంతువు ఆమెకు నీనా (కల్పన), రీతా (ప్రవీణ్ చౌదరి) అనే యిద్దరు మేనకోడళ్లున్నారు. వారికి ఇంటి వద్ద ట్యూషన్ చెప్పించాలని ఆమె సంకల్పం. అందుకోసం ఒక ఉపాధ్యాయుని కాని, ముసలివాడైయుంటే మరీ మేస్టర్ కాని కావాలని విచారిస్తూవుంటుంది.

ప్రీతమ్ (షమ్మీ కపూర్) పట్టభద్రుడు ఉద్యోగం లేదు ఇంతలోనే తల్లికి టి బి వ్యాధి వుందని తెలుస్తుంది. ఆమెకు వైద్యం చేయించటానికి డబ్బు కావలసివుంది ఈ సమయంలో సీతాదేవి గారు ఉపాధ్యాయుని కోసం వాకబు చేస్తున్నది తెలిసి, తానే ఒక "ముసలి ప్రొఫెసర్" గా వేషం వేసి పనిలో కుదురుతాడు.

"ముసలి ప్రొఫెసర్"పై కూడా సీతాదేవి నిఘా వేసేవుంటుంది. అయినా ఆమెకు అనుమానమే అప్పుడప్పుడు ఏదో ఒక సందేహంతో వుండలేనంతగా కూడా వుంటుంది

ఆమె లేనప్పుడు అసలు ప్రీతమ్‌గా నీనా ప్రేమను "ప్రొఫెసర్" చూరగొంటాడు వారిద్దరు పెళ్ళిచేసుకోవాలని అనుకొంటుంటారు

ఇంతలో రీతా గర్భవతి అని తెలుస్తుంది. ఆ అమ్మాయిని మోహన్ అనే మరో యువకుడు పెళ్ళిచేసుకొంటానని నమ్మించి, తీరా మోసం చేశాడు ఇప్పుడు ఆ కారణం "ముసలిప్రొఫెసర్"పై పడింది మోహన్ మరో యువతిని పెళ్ళిచేసుకోబోతున్నాడు రీతా ఆత్మహత్యకు సిద్ధపడి నదిలో దూకింది ఆమెను కాపాడి, మోహన్‌ను పెళ్ళి వూరేగింపు నుండి ఎత్తుకొచ్చి, సీతాదేవి ఎదుట నిజం పలికిస్తాడు. సీతాదేవి సంతృప్తిపడింది ప్రీతం చేతిలో నీనానుకూడా పెట్టేసింది.

డార్జిలింగ్ మనోహర ప్రకృతిని, శంకర్, జైకిషన్‌ల సంగీతానికి, షమ్మీ, కల్పనల మధుర భావ కల్పనలు, శృంగార చేష్టలతో డైరెక్షన్‌లకు మంచివినోదం కలుగుతుంది. అయితే సీతాదేవి పాత్రలో కడపటి కొద్దిగా భావ వికారం కలిగినట్లుగా చూడటం ప్రేక్షకులకు కొంచెం కష్టమే కలుగుతుంది. ఆ పాత్రకూడా అంత బాగుండలేదు

కథ. శశిభూషణ్, పాటలు హస్రత్, శైలేంద్ర, సంభాషణలు, స్క్రీన్‌ప్లే అబ్రార్ అల్వి కెమెరా గాయకులు లతా, ఆశా, రఫీ, మన్నాడే, ఉషా, దర్శకత్వం. లేఖ్ టాండన్, విడుదల. అపరాజితఫిలిమ్సు

వివేకానంద డాక్యుమెంటరీ చిత్రం

శ్రీ బిమల్‌రాయ్ దర్శకత్వాన

స్వామివివేకానంద జీవితంపై ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తయారుచేసే బాధ్యతను భారత ప్రభుత్వ ఫిలిమ్స్ డివిజన్ శాఖవారు బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ వారికి అప్పగించారు.

ఈ డాక్యుమెంటరీ చిత్రం దాదాపు అయిదువేల అడుగుల నిడివివుంటుంది.

ఈ చిత్రాన్ని వచ్చే సంవత్సరం జరగబోతున్న వివేకానంద శతజయంతి ఉత్సవాలను దృష్టిలో వుంచుకొని తీస్తున్నారు.

హిందీ చిత్రంలో శ్రీమతి సావిత్రి

తెలుగు,తమిళ చిత్రాల్లో అత్యుత్తమ నటిగా పరిగణించబడుతున్న శ్రీమతి సావిత్రి బొంబాయిలోని ఫిలిమిస్తాన్ స్టుడియోలో తయారవుతున్న ఒక హిందీ చిత్రంలో నటించుతున్నది.

దర్శక నిర్మాత శ్రీ దేవీశర్మ దర్శకత్వం వహించుతున్న "గంగాకీ లహరే" షూటింగ్ గత శుక్రవారమే ప్రారంభమైంది.

అయితే సావిత్రి హిందీ చిత్రంలో నటించడం యిదే మొదటిసారి కాదు. ఎనిమిదేండ్ల క్రిందట మద్రాసులో జెమినీవారి "బహుత్ దిన్ హుయే" అనే చిత్రంలో ఆమె నటించారు. అయితే అప్పటినుండి మరల హిందీ చిత్రాల్లో ఆమె నటించలేదు.

బొంబాయిలోని హిందీ ఫిలిం నిర్మాతలనుండి ఆమెకు పలుసార్లు అహ్వానాలు వచ్చినా తెలుగు, తమిళ చిత్రాల్లో తనకు గల ఒత్తిడిని బట్టి ఆమె అంగీకరించలేకపోయారు.

ప్రస్తుతం ఆమె మద్రాసులో దాదాపు ఒక డజను చిత్రాల్లో నటిస్తున్నది.

శ్రీమతి సావిత్రి హిందీ చిత్రరంగంలో ప్రవేశించితే మీనాకుమారిని మించగలదని అనుకొంటున్నారు.

మరో తెలుగు చిత్రానికి బెంగాలీ కథ

జగపతీ పిక్చర్ వారు తాము తీయబోయే మూడో చిత్రానికి ఒక బెంగాలీ చిత్రాన్ని కొన్నారు ఆ చిత్రం పేరు "అగ్నిసంస్కార్". ఆ చిత్రంలో ఉత్తమ కుమార్, సుప్రియాచౌదరి, పహాడీసన్యాల్ నటించారు

జగపతివారు ఇంతకు ముందు తీసిన 'ఆరాధన' చిత్రం కూడా బెంగాలీచిత్రం "సాగరిక"కు అనుకరణే

ప్రస్తుతం తీయబోతున్న "అగ్నిసంస్కార్"లో నాయక పాత్రను ధరించడానికి శ్రీ అక్కినేని నాగేశ్వరరావును నిర్మాత రాజేంద్రప్రసాద్ 'బుక్' చేశారు. నాయిక పాత్రకు ఎవరిని తీసుకోవాలనే విషయం యింకా ఆలోచనలోనే వుంది

బెంగాలీ ఫిల్ముకు అప్పు

'సాత్ పాకే బంధా' అనే పేరుతో కలకత్తాలో చలన చిత్రాన్ని నిర్మించేందుకు కలకత్తా రోస్ ఆర్ డి బి కంపెనీకి చలనచిత్ర ఆర్థిక సహాయ సంస్థ రెండు లక్షల ముప్పై వేల రూపాయల అప్పు మంజూరు చేసింది

ఈ చిత్రానికి శ్రీ ఆర్. డి బన్సాల్ నిర్మాత, శ్రీ అజయ్‌కర్ దర్శకుడు.

కళా ప్రపూర్ణ థియేటర్స్‌వారి "ఇరుగు పొరుగు" లో ఒక సన్నివేశం

జాతీయ రక్షణనిధికి ఉత్తమ చిత్రాలప్రదర్శనద్వారా వసూళ్లు

నవయుగ ఫిలిమ్స్, కొన్నిచిత్రాల నిర్మాతలకృషి

నవయుగ ఫిలిమ్స్ వారు, వారికి సంబంధించిన నిర్మాతలు కలిసి హైదరాబాద్, విశాఖపట్టణాల్లో రాష్ట్రపతి బహుమతులను పొందిన ఏడుచిత్రాలను ప్రదర్శించి, వాటికి వచ్చిన డబ్బును ఆంధ్ర ఫిలింఛాంబర్ ద్వారా ముఖ్యమంత్రికి జాతీయ రక్షణనిధికి సమర్పించదలచుకొన్నారు.

ఈ వారోత్సవం జనవరి 11 వ తేదీ నుండి హైదరాబాద్‌లోని దిల్ షాద్ టాకీసులోనూ, 4వ తేదీనుండి విశాఖపట్టణంలోని ప్రభాత్ టాకీసులోనూ ప్రారంభమవుతుంది. ఇందుకు ఆ రెండు థియేటర్ల వారు తోడ్పడుతున్నారు.

ఈ చిత్రాలు ఆయా థియేటర్లలో రోజుకు, ఒక్కొక్కటి చొప్పున వారం రోజులు వరుసగా ప్రదర్శించబడతాయి.

వారోత్సవంలో ఈ క్రింది చిత్రాలను ప్రదర్శిస్తారు.

"నమ్మినబంటు", ఈ చిత్రం రాష్ట్రపతి రజత పతకాన్ని పొందింది అంతేగాక శాన్ సెబాస్టియన్ చిత్రోత్సవంలో కూడా ఈ చిత్రం పాల్గొన్నది నిర్మాత: శ్రీ వై. వెంకన్న చౌదరి, దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, నటీనటులు: నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి, రేలంగి, గిరిజ, రంగారావు, చదలవాడ

జయభేరి: ఈ చిత్రం రాష్ట్రపతి యోగ్యతాపత్రాన్ని సంపాదించుకొన్నది నిర్మాత శ్రీ వాసిరెడ్డి నారాయణరావు. దర్శకుడు శ్రీ పి పుల్లయ్య, నటీనటులు: నాగేశ్వరరావు, అంజలి, రేలంగి,గుమ్మడి,కాంతకుమారి,రమణారెడ్డి

తోడికోడళ్ళు: ఈచిత్రంరాష్ట్రపతి యోగ్యతాపత్రాన్ని సంపాదించుకొన్నది. నిర్మాత: శ్రీ డి. మధుసూదనరావు, దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు, నటీనటులు: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, రంగారావు, కన్నాంబ, సూర్యకాంతం, రాజసులోచన, జగ్గయ్య

తెనాలిరామకృష్ణ: ఈ చిత్రానికి రాష్ట్రపతి రజత పతకం లభించింది నిర్మాత, దర్శకుడు: శ్రీ బి. ఎస్. రంగా, నటీనటులు. నాగేశ్వరరావు, రామారావు, నాగయ్య, భానుమతి, సంధ్య, జమున, ముక్కామల.

భార్యాభర్తలు: ఈ చిత్రానికి 1962 లో రాష్ట్రపతి రజత పతకం లభించింది నిర్మాత శ్రీ ఎ వి సుబ్బారావు, దర్శకుడు శ్రీ ప్రత్యగాత్మ, నటీనటులు. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి, సూర్యకాంతం, రమణారెడ్డి, గిరిజ, సంధ్య, పద్మనాభం, నిర్మల

మహాకవి కాళిదాసు: ఈ చిత్రానికి 1961 సంవత్సరములో రాష్ట్రపతి రజత పతకం లభించింది నిర్మాత: శ్రీ కె నాగమణి, దర్శకుడు. శ్రీ కె కామేశ్వరరావు, నటీనటులు. నాగేశ్వరరావు, రంగారావు, శ్రీరంజని, రేలంగి, రాజసులోచన, సంధ్య, సూరిబాబు

మాంగల్యబలం. ఈ చిత్రానికి రాష్ట్రపతి యోగ్యతాపత్రం లభించింది. నిర్మాత. శ్రీ డి మధుసూదనరావు, దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, నటీనటులు: నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, కన్నాంబ, రేలంగి, రాజసులోచన, రమణారెడ్డి, సూర్యకాంతం.

విప్రనారాయణ: ఈ చిత్రానికి కూడా రాష్ట్రపతి యోగ్యతాపత్రం లభించింది నిర్మాత-దర్శకుడు. శ్రీ పి. యస్. రామకృష్ణ, నటీనటులు. భానుమతి, నాగేశ్వరరావు, రేలంగి, సంధ్య, అల్లు రామలింగయ్య.

మా యింటి మహలక్ష్మి: ఇది రాష్ట్రపతి యోగ్యతాపత్రాన్ని పొందిన చిత్రం నిర్మాత. శ్రీ పి గంగాధరరావు, దర్శకుడు: జి రామినీడు, నటీనటులు జమున, గుమ్మడి, రమణారెడ్డి, పెరుమాళ్లు, హరనాథ్, గిరిజ

శ్రీ పర్వతనేని చంద్రశేఖరరావు
[ఆంధ్ర ఫిలింఛాంబర్ అధ్యక్షులు]

ఆంధ్ర ఫిలింఛాంబర్ అధ్యక్షుని విజ్ఞప్తి

ఈసందర్భంలో ఆంధ్ర ఫిలింఛాంబర్ అధ్యక్షులు శ్రీ పర్వతనేని చంద్రశేఖరరావు ఒక ప్రకటన చేస్తూ ఇలా విజ్ఞప్తి చేశారు:

యుద్ధకృషికి కోట్లకొలది ద్రవ్యం అవసరం. ఈ ద్రవ్యాన్ని మనం విరాళాలద్వారా సమకూర్చాలి. అందువలన చలనచిత్ర పరిశ్రమలోని నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రదర్శకులు, సినిమా ఉద్యోగులు అంతా తమ పూర్తిసహకారాన్ని సహాయాన్ని అందజేయగలరని ఆశించుచున్నాం.

కాశ్మీర్ కీ కలీ

దర్శక - నిర్మాత: శక్తిసామంత్ ఈస్టుమన్ కలర్‌లో నిర్మిస్తున్న "కాశ్మీర్ కీ కలీ" చిత్రం తాలూకు షూటింగ్ ఇటీవలనే బొంబాయిలోని మోడరన్ స్టూడియోలో ప్రారంభమైంది.

ఈ చిత్రంలో షర్మిలాటాగూరు, షమ్మీకపూర్‌లు ప్రధాన పాత్రలను ధరిస్తున్నారు. వీరుగాక ఈ చిత్రంలో అనూప్ కుమార్, పద్మాదేవి, నశీర్ హుస్సేన్, సుజాత మొదలగువారు నటించుచున్నారు.

శ్రీ రంజన్ బోస్ రచించిన యీ కథ ఆధారంగా చేసుకొని నిర్మించబడుతున్న ఈ చిత్రానికి రమేష్ పంత్ సంభాషణలు వ్రాశారు. పాటలను యస్. హెచ్. బిహారీ వ్రాస్తున్నారు. సంగీతం ఓ. పి. నయ్యర్ నిర్వహించుతున్నారు ఛాయాగ్రహణం: వి. ఎన్. రెడ్డి

తెలుగు సినిమాకు క్రొత్తనేపథ్యగాయని

హైదరాబాద్ స్టూడియోస్‌లో అన్నపూర్ణా పిక్చర్స్‌వారు తీస్తున్న తమ క్రొత్త చిత్రంలో క్రొత్త నేపథ్యగాయనిని ప్రవేశపెడుతున్నారు.

ఆమె పేరు ఆశాలత కులకర్ణి, అన్నపూర్ణ ఆమెచేత రెండు పాటలను నవంబరు చివరివారంలోనే రికార్డు చేశారు.

కుమారి ఆశాలత తెలుగు చిత్రాలకు పాడటం యిదే మొదటిసారి. ఆమె మరాఠీ యువతి.

ఆశాలత మహారాష్ట్రంలోని ఔరంగాబాద్‌లోని బీడ్ పూర్ లో జన్మించింది. అయితే ఆమె చదువంతా హైదరాబాద్‌లోనే సాగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పట్టభద్రురాలు.

ఫిలిమ్సు డివిజన్‌వారి క్రొత్త డాక్యుమెంటరీ

"మొగల్ యశస్సు" అనే పేరుతో ఫిలిమ్సు డివిజన్ వారు తీసిన క్రొత్త డాక్యుమెంటరీ డిసెంబరు 21 న దేశమంతటా విడుదలవుతుంది.

ఈస్టుమన్ కలర్ లో తీసిన యీ ఫిల్ము ఆగ్రా, ఫతేపూర్, సిక్రీలలోని పురాతన కట్టడాల వాస్తుశిల్ప సౌందర్యమంతా ప్రతిబింబింపబడింది.

ప్రభుత్వ హామీ ఉన్న ధాన్యం ధరలు

తెలుపు ముతకరకం బియ్యం మణుగు రు 15-50 చొప్పున కొనడానికి గ్యారంటీ

హైదరాబాద్, డిసెంబరు 28

ధాన్యానికి ప్రస్తుతం ఒక కనీసధర అంటూ నిర్ణయించవలసిన అవసరంలేదని రాష్ట్రప్రభుత్వం భావిస్తూంది. అయినప్పటికి ఒకవేళ మార్కెటులో ధర మందంగా ఉంటే ఉత్పత్తిదారునికి రక్షణ యిచ్చే నిమిత్తం వివిధ రకాల బియ్యానికి ప్రభుత్వం కొనుగోలు ధర అంటూ ఒకటి నిర్ణయించడం అవసరం అందుకని ప్రభుత్వం ఈ దిగువ ధరలను రైతాంగానికి గ్యారంటీచేస్తూ ఒక ప్రకటన చేసింది.

మార్కెట్టు తరువాత ఒకవేళ ధాన్యం ధర మరీ తగ్గిపోయేటు పరిస్థితి ఉంటే అప్పుడు ధర నిలబెట్టే నిమిత్తం ఈ నిర్ణయించిన ధరలకు ప్రభుత్వం బియ్యాన్ని కొనుగోలు చేస్తుంది. అయితే ప్రస్తుత సూచనలనుబట్టి మార్కెట్టు అనంతరం ధర మరీ విపరీతంగా పడిపోయేటట్లు కనబడదు. ఏది ఏమైనా ధర తగ్గిపోకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలో వుంటుంది ధరలను నిలబెట్టడానికిగాను ప్రభుత్వం ఒకవేళ కొనుగోలు చేయవలసివస్తే సామాన్యరకం తెల్ల బియ్యాన్నే కొంటుంది. సామాన్యమైన తెల్లరకాలను ప్రభుత్వం కొనుగోలు చేయడంద్వారా వీటిధర నిలబడితే మిగిలిన రకాల బియ్యం ధరలు కూడా వాటంతటవే నిలబడతాయి.

ప్రభుత్వ కొనుగోలు ధరలను ఈ క్రిందివిధంగా నిర్ణయించింది.

బియ్యం

కరికేలు: మణుగు రు 15-50, క్వింటాల్ రు 41-54.

బసంగి: మణుగు రు. 15.50 క్వింటాల్ 41.54.

కుసుమ: మణుగు రు. 16.24 క్వింటాల్ 43.55.

అక్కుళ్లు: మణుగు రు. 16.50 క్వింటాల్ 44 22.

తేసరి (తెలుపు): మణుగురు.15-50, క్వింటాల్ 41-54.

ఇతర రకాలు (తెలుపు: మణుగు రు. 15-50, క్వింటాల్ 41-54.

ఈ పైన చెప్పిన ధరలకు ప్రభుత్వం కొంటున్నప్పటికీ కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో ఇంకా ధాన్యం ధరలు మందగిస్తే ప్రభుత్వ ధాన్యసేకరణ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేయవలసిందిగా మిల్లు యజమానులను ప్రభుత్వం కోరుతుంది. మిల్లు యజమానులు ఈవిధంగా కొని బియ్యం అడిగితే ప్రభుత్వ ధాన్యసేకరణ ధరలకు ఈ బియ్యాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది.

చైనా - పాకిస్తాన్‌ల ఒడంబడిక చెల్లనేరదు

కాశ్మీరు జాతీయ మహాసభ నాయకుల ప్రకటన

శ్రీనగర్, డిసెంబరు 27

చైనా (సింకియాంగ్), పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులమధ్య సరిహద్దుఒడంబడిక రాజ్యాంగ రీత్యా, న్యాయశాస్త్ర దృష్ట్యా చెల్లనేరదని కాశ్మీర్ జాతీయ మహాసభ నాయకులు ఇక్కడ చెప్పారు.

గులాం మహమ్మద్ సాదిక్, బక్షి అబ్దుల్ రషీద్ వేర్వేరుగా చేసిన ప్రకటనలలో ఈ విధంగా తెలియజేశారు:

కాశ్మీరును ఆక్రమించుకొనుటద్వారా పాకిస్తాన్ దురాక్రమణదారు. అందుచేత చైనాతో ఒప్పందం చేసుకొనడానికి పాకిస్తాన్‌కు అధికారం లేదు.

"కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగం".

ఆయూబ్ ఖాన్ కుంటి సమర్థన

రావల్పిండి, డిసెంబరు 27

పాక్-చైనా సరిహద్దు ఒడంబడికను గురించి గతరాత్రే ప్రకటన జరగటం బుద్ధిపూర్వకంగా దురుద్దేశంతో జరిగిన పనికాదని, పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నేడిక్కడ భారత మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌తో అన్నారు.

కాశ్మీర్ సమస్యపై సంప్రదింపులలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొంటున్న స్వరణ్‌సింగ్‌నీ, పాక్ ప్రతినిధివర్గ నాయకుడయిన డాక్టర్ భుట్టోనీ, ఆయూబ్ గతరాత్రి తన భవనానికి పిలిపించి, మాట్లాడారు.

సరిగ్గా, కాశ్మీర్ సమస్యపై భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలమధ్య మంత్రుల స్థాయిలో సంప్రదింపులు ప్రారంభమవుతున్న సమయంలోనే పాక్ - చైనా సరిహద్దు ఒడంబడికను గురించిన ఈ ప్రకటన వెలువడడం బుద్ధిపూర్వకంగా, దురుద్దేశంతో జరిగిందన్న అభిప్రాయం ఏర్పడిందనీ, ఇది సరికాదనీ, ఈ రెండూ ఏకకాలంలో జరగడం యాదృచ్ఛికమేననీ, ఆయూబ్ ఖాన్ సర్దార్ స్వరణ్‌సింగ్‌తో అన్నారు.

అయితే నిన్న ఈ ఒప్పందంగురించిన ప్రకటన వెలువడడానికి ముందే సర్దార్ స్వరణ్‌సింగ్ ఆయూబ్‌ఖాన్‌తో గంటన్నరకు పైగా గడిపారు. ఇటువంటి ఒడంబడిక కుదిరిందని, ఆ సంభాషణల్లో సూచనప్రాయంగానైనా ఆయన తెలుపలేదు.

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లు పరిశీలన సంఘం

జనవరి 7న కర్నూలులో సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 28

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లు సంయుక్త పరిశీలన సంఘం జనవరి 7వ తేదీ ఉదయం 11 గంటలకు కర్నూలులో సమావేశమై ఈ బిల్లులో ఆసక్తి కలవారి నుండి మెమోరాండాలను స్వీకరిస్తుంది. కమిటీముందు సాక్ష్యం యివ్వదలచుకున్నవారు యివ్వవచ్చు.

విజయవాడ కౌన్సిల్ నుండి వాకౌట్

మున్సిపల్ కార్మికులకు ఖాదీ దుస్తులిచ్చే విషయమై

విజయవాడ, డిసెంబరు 29

నిన్న జరిగిన విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుండి పట్టణఅభివృద్ధి సమితికి చెందిన శ్రీ పొన్నం వీరరాఘవయ్య మరి 11 మంది వాకౌట్ చేశారు.

950 మంది మునిసిపల్ కార్మికులకు రు 50 వేలు కిమ్మతుగల మిల్లు ఖాకీ యూనిఫారాలు, చేనేత చీరలు, తలగుడ్డలు, చెప్పులు కొనడానికి కౌన్సిల్ మంజూరు చేయాలని ఆఫీసు నోట్ సమావేశంలో ప్రతిపాదించారు. కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి ఆర్. మనోహరం ఈ రు 50 వేల రూపాయలతో ఖద్దరు దుస్తులు కొనాలని ప్రతిపాదించారు. దీనిపై చర్చ జరిగిన తరువాత ఇది ఒక వివాదాస్పద విషయంగా పరిణమించిందనీ, దీనిని ప్రస్తుతానికి వాయిదా వేయాలనీ శ్రీ పొన్నం వీరరాఘవయ్యగారు ప్రతిపాదించారు. చివరకు ఖాదీ వస్త్రాల ప్రతిపాదనను ఓటుకు పెట్టారు. శ్రీ వీరరాఘవయ్య మరి 11 మంది కలిసి ఇందుకు వాకౌట్ చేశారు.

మిగిలిన కాంగ్రెసు సభ్యులు 15మంది ఖద్దరుదుస్తులు కావాలన్న ప్రతిపాదనను ఆమోదించారు.

మునిసిపల్ పనివారు ఖాకీ దుస్తులనే కోరుతున్నారనీ, ఈ దుస్తులు చౌక అని అందుచేత ఆఫీసునోట్‌నే ఆమోదించాలని పట్టణఅభివృద్ధిసమితికి చెందిన సభ్యుడు శ్రీ రామచంద్రరావు వాకౌట్‌కు ముందు జరిగిన చర్చ సందర్భంలో తెలియజేశారు.

భారత - పాకిస్తాన్ సంభాషణలు

విజయవంతం కావాలని

అమెరికా

వాషింగ్టన్, డిసెంబరు 27

కాశ్మీరు సమస్యపైన భారత - పాకిస్తాన్‌లమధ్య సంభాషణలు విజయవంతం కావాలని అమెరికా ప్రభుత్వం ఆశిస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

పాకిస్తాన్, చైనాలమధ్య జరిగిన సరిహద్దు ఒప్పందంగూర్చి ఆయన వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. అమెరికా ప్రభుత్వానికి వివరాలు తెలియవని ఆయన చెప్పారు.

న్యూయార్క్ వార్తాపత్రికలలో 20వేల మంది సమ్మె

రోజుకు 16 లక్షల డాలర్ల నష్టం

న్యూయార్క్, డిసెంబరు 28

న్యూయార్క్ నగర చరిత్రలో ఇంత దీర్ఘకాలం, ఇంత తీవ్రనష్టాలకు కారణమైన వార్తాపత్రికల ఉద్యోగుల సమ్మె మునుపెన్నడూ జరగలేదు. సమ్మె ప్రారంభమై 21 రోజులయింది. కంపోజిటర్ల వేతనాల పెంపుదల సమస్యపై ఇది ప్రారంభమైంది.

రోజువారీ పత్రికా యజమానులకు ప్రకటనలద్వారా వచ్చే 10లక్షల డాలర్లు, పత్రికల అమ్మకం ద్వారావచ్చే 6 లక్షల డాలర్లు నష్టం అవుతున్నాయి.

20 వేలమంది పనివారు సమ్మెలో పాల్గొంటున్నారు.

అమెరికాలో భారతీయ విద్యార్థికి అవమానం

బాల్టిమోర్, డిసెంబరు 27

హాప్కిన్స్ యూనివర్సిటీలో రసాయనిక ఇంజనీరింగ్ శాస్త్రం అభ్యసించుచున్న మద్రాసు విద్యార్థి జి. సుబ్రహ్మణ్యాన్ని ఇక్కడ ఒక హోటల్‌లోకి రానివ్వకుండా జాతివివక్షత చూపి అవమానించారు. "ఇక్కడ వడ్డన వీలు లేదు" అని ఆ హోటలు పనివారు నిరాకరించారు. శ్రీ సుబ్రహ్మణ్యం భారత ప్రభుత్వ విద్యార్థి వేతనంపై యిక్కడ చదువుతున్నారు.

చర్చలు ఏ విధంగా సాగించాలనే విషయంపై అంగీకారం

జనవాక్య సేకరణతో సహా కాశ్మీర్ గురించి అన్ని సమస్యలపై సంభాషణలు

రావల్పిండి, డిసెంబరు 28

జనవాక్య సేకరణతో సహా కాశ్మీర్ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలపై భారత - పాకిస్తాన్‌లమధ్య మంత్రుల స్థాయిలో జరుగుతున్న సంభాషణలు కొనసాగాయి. సమస్యా పరిష్కారానికి ప్రాథమిక విషయాన్నిగురించి అంగీకారం కుదిరిందని తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు భుట్టో సంభాషణలనుగురించి మాట్లాడుతూ "కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి వుండగల ఆధారాన్నిగురించిన చర్చలకు మేము ఉపక్రమించాము" అని అన్నారు.

భారత ప్రతినిధివర్గానికి చెందిన స్వరణ్‌సింగ్ సమస్యాపరిష్కారానికి ప్రయత్నం ఎక్కడనుండి ప్రారంభించాలన్న విషయాలను గురించి అంగీకారం కుదిరిందా అని ప్రశ్నించగా "అవును"ని సమాధానమిచ్చారు.

ఎక్కడినుండి పరిష్కారమునకు ప్రారంభించాలన్న విషయాన్ని గురించి చర్చించామని పాకిస్తాన్ ప్రతినిధి వర్గ నాయకుడు అన్నారు.

జనవాక్య సేకరణ అన్నదానికే ప్రాతిపదికగా చేసుకొని పాకిస్తాన్ పరిష్కారానికి వ్యవహరించుచున్నదా అని ప్రశ్నించగా, పాకిస్తాన్ ప్రతినిధి "నావరకు నేను అది అంతేనని చెబుతాను" అని అన్నారు.

భారత ప్రతినిధి స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, 'నిన్న ప్రారంభ సమావేశములో పాకిస్తాన్ నాయకుడు లేవనెత్తిన అన్ని సమస్యలను గురించి చర్చలు జరిగినవి. ఆయన లేవనెత్తిన విషయంలో జనవాక్య సేకరణకూడా ఒకటి" అని అన్నారు.

జనవాక్య సేకరణ కూడా ఒక పరిష్కార మార్గమేనా అన్న విషయంపై చర్చలు జరిగాయా అని స్వరణ్‌సింగ్‌ను ప్రశ్నించారు.

ఉభయపక్షాల నాయకులు ఉదయం, సాయంత్రంకూడా సలహాదారులు లేకుండా, వ్యక్తిగతంగా సమావేశమయి చర్చలు జరుపుతున్నారు.

సాయంకాలం సమావేశం జరిగిన తరువాత పాకిస్తాన్ ప్రతినిధి భుట్టో "తనకు చాలా ఆశాజనకంగా వున్నదని" అన్నారు మొదటి సమావేశం తరువాత ఆయన సంభాషణలు తనకు అసంతృప్తి కలిగించలేదని తెలియజేశారు.

ఉభయపక్షాల నాయకులమధ్య సంభాషణలు రేపు ఉదయం కూడా కొనసాగుతాయి. కొంతసేపు సంభాషణలు జరిగిన తరువాత సలహాదార్లు కూడా పాల్గొంటారు.

ఢిల్లీలో జరుగనున్న సంభాషణలు రావల్పిండిలో ఇప్పుడు జరుగుతున్న సంభాషణల కొనసాగింపుగా ఉంటాయని భుట్టో తెలియజేశారు.

ఈ రెండు సమావేశాలమధ్యవున్న కాలవ్యవధిలో కాశ్మీర్ సమస్యపై ఏదైనా ఒక ప్రతిపాదనను భారత ప్రభుత్వం తయారుచేస్తుందా అని ప్రశ్నించగా, భారత రైల్వేల మంత్రి అయిన సర్దార్ స్వరణ్‌సింగ్ ఇలా అన్నారు:

"ఈమధ్యకాలంలో మేము రైళ్లను నడుపుతూ వుంటాము. వాటిని ఇంకా పైన వాళ్లు గంటలు నడపవలసి వున్నది."

సంయుక్త ప్రకటన

కాశ్మీర్, తదితర సమస్యలపై భారత-పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు రెండూ తమ తమ వాదనలుగురించి పూర్తిగా వివరించడం జరిగింది. ఇక మిగిలింది ఈ 15 సంవత్సరాల వివాదానికి పరిష్కార మార్గాలు ఏమిటి? అన్న విషయాన్ని పరిశీలించవలసి వుంది. ఇంతవరకు ఉభయ ప్రతినిధివర్గాలు నిన్న, ఈ వేళ 4 గంటలు పైగా సంభాషణలు జరిపారు. భారత ప్రతినిధివర్గం ఢిల్లీ వెళ్ళేముందు అంతవరకు జరిగిన సంభాషణల ప్రగతి గురించి ఒక సంయుక్త ప్రకటన వెలువడుతుందని తెలుస్తూంది.

జనవాక్యసేకరణ జరపటానికిముందుగా తాము చేయవలసిన విధులను నెరవేర్చడంలో పాకిస్తాన్ ఏవిధంగా విఫలమైనదో భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ స్వరణ్‌సింగ్ వివరించడానికి ఎక్కువగా ప్రయత్నించారు. ఈ వైఫల్యం కారణంచేతనే జనవాక్యసేకరణ జరుపబడలేకపోగా, దీంతోబాటు ఇతర కొత్త కారణాలు కూడా జతచేరి జనవాక్య సేకరణకు అవకాశం లేకుండా చేశాయని శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

ధాన్యం పెచ్చుతూకం ఇవ్వనక్కరలేదు

కొనుగోలులో జరుగుతున్న మోసంపై

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 28

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ధాన్యం తూచుకొనడంలో మిల్లు యజమానులు లోగడ లెంకు తూములకుగాను ఇప్పుడు మెట్రిక్ తూకంలో 76½ కిలో గ్రాములు తూచుకుంటున్నారనీ, ఇది 1½ కిలోగ్రాము పెచ్చుతూకమనీ, ఈ పెచ్చును రైతులు యివ్వనక్కరలేదనీ, 75 కిలోగ్రాములే తూచాలని నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

బస్తాకు మూడునయాపైసలు చొప్పున ధర్మనిధి వసూలుచేస్తున్నారనీ, బలవంతంగా ఇవికూడా యివ్వనవసరంలేదనీ ఈ ప్రకటనలో ప్రభుత్వం హెచ్చరిస్తుంది.

అవసరమైతే తిరిగి కొలంబో రాజ్యాల సమావేశం

పెకింగ్ వెడుతూ బాంగ్‌కాక్‌లో శ్రీమతి సిరిమావో వివరణ

బాంగ్‌కాక్, డిసెంబరు 28

భారత - చైనా సరిహద్దు సమస్యను పరిష్కరించడానికి సహాయపడేందుకు అవసరమైతే ఆరు తటస్థ దేశాలు తిరిగి సమావేశమవుతాయని సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండార నాయకె నేడిక్కడ అన్నారు.

భారత-చైనాల మధ్య సామరస్యపూర్వకమయిన సంప్రదింపులను సాధించే నిమిత్తం ఆమె పెకింగ్ వెళ్లుతూ దారిలో ఇక్కడ ఆగారు. ఆమెను పత్రికా విలేకరులు కలుసుకున్నారు.

భారత-చైనా దేశాలు రెండుకూడా శాంతి పథకాన్ని గురించి జాగ్రత్తగా ఆలోచించుతాయని, దానిలో సందేహం లేదని ఆమె తెలియజేశారు.

వారి పథకాన్ని కనక నిరాకరించడం జరిగినట్లయితే, ఆ దేశాలు తిరిగి సమావేశమవుతాయా అని ప్రశ్నించగా ఆమె ఇలా సమాధానం చెప్పారు:

"ఆరు దేశాల ప్రతిపాదనలు నిరాకరించబడవనే ఆశాభావం మాకున్నది. అవసరమయితే, ఆఫ్రికా, ఆసియా ఖండాలకు చెందిన ఆరు అలీనదేశాలు తిరిగి సమావేశమవుతాయి."

కౌలాలంపూరులో శ్రీమతి బండారనాయకెను, మలయా ప్రధాని తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు. భారత-చైనా సరిహద్దు సమస్యను గురించి ఆమె తనతో ఏమీ చర్చించలేదని మలయా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ అన్నారు.

28వ తేదీ మధ్యాహ్నానికి శ్రీమతి బండారు నాయకె హాంకాంగ్ చేరుకొంటారు. ఆదివారం నాడు కాంటన్‌కు ప్రత్యేక రైలులో బయలు దేరుతారు. సోమవారంనాటికి పెకింగ్ కు చేరుకుంటారు.

పెకింగ్ కు సుబాంద్రియో కూడా ప్రయాణం

జకార్తా, డిసెంబరు 28

భారత-చైనా సరిహద్దు వివాదంపై చైనా ప్రభుత్వంతో మాట్లాడేటందుకు వెళ్లుతున్న శ్రీమతి సిరిమావో బండార నాయకెతో సహా ఇండోనీషియా విదేశాంగమంత్రి సుబాంద్రియో కూడా వెళ్ళుతున్నారని నేడిక్కడ ప్రకటించబడింది.

క్రొత్త సంవత్సరాదిన సుబాంద్రియో జకార్తానుండి బయలుదేరుతారు. ఆ రాత్రి హాంకాంగ్‌లో గడిపి 2వ తేదీన పెకింగ్ చేరుకుంటారు.

కమ్యూనిస్టు యం.పి. వారియర్ అరెస్టు

తిరుచూర్, డిసెంబరు 28

భారత పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. కె. వారియర్‌ను నేటి సాయంత్రం, ఇక్కడ భారత రక్షణ చట్టం నిబంధనల క్రింద అరెస్టు చేశారు. ఆయనను తిరువనంతపురం తీసుకొని వెళ్ళారు.

ఎలిజబెత్ విల్లిలో ఐరాస-కటంగా సైన్యాలమధ్య కాల్పులు

శాలిస్‌బరి, డిసెంబరు 28

ఎలిజబెత్ విల్లిలోని ఐరాస దళాలకు కటంగా పోలీసులకు గత రాత్రి పోరాటం మొదలయిందని ఇక్కడికి నమ్మకమయిన వర్గాలద్వారా వార్తలు అందుతున్నాయి.

ఎలిజబెత్ విల్లి ప్రాంతంలో ఐరాస దళాలయిన ఇథియోపియా, ఇండియా సైన్యాలపై కటంగా సైన్యాలు కాల్పులుసాగించాయి.

పట్టణ ప్రాంతంలో సైనిక కాల్పుల వలన అనేక మంది మరణించారని చెప్పబడుతున్నది.

నేటి ఉదయం కూడా అక్కడక్కడ కాల్పులు సాగుతున్నాయి.

కటంగా పోలీసు స్థావరం ఐరాస సైన్యాల వశం

లియోపాల్డ్‌విల్లి, డిసెంబరు 28

ఎలిజబెత్‌విల్లిలోని కటంగా పోలీసుల ప్రధానస్థావరాన్ని ఐరాస సైనికులు పోరాడి స్వాధీనం చేసుకున్నారని ఐరాస ప్రధాన కార్యాలయం నేటరాత్రి ఇక్కడ ప్రకటించింది.

ఆత్మరక్షణ చేసుకొమ్మని ఐరాసదళాలకు ఉత్తరువు

న్యూయార్క్, డిసెంబరు 25

ఎలిజబెత్ విల్లిలోని ఐరాస దళాలకు తమను కటంగా పోలీసుల దాడులనుండి రక్షించుకొనేందుకు అన్ని చర్యలు తీసుకోవలసిందిగా ఉత్తరువులు చేశామని ఐరాస నేడు అధికార పూర్వకంగా ప్రకటించింది.

ముందుగా సిద్ధపడి, అక్రమంగా కటంగావారు దాడికి దిగారని ఐరాస ప్రతినిధి అన్నారు.

పెట్రోలు వస్తువుల

న్యూఢిల్లీ, డిసెంబరు 27

సాలీనా 2,400 మెట్రిక్ టన్నుల పెట్రోల్ గ్యాస్‌ను 5,400 మెట్రిక్ టన్నుల నాఫ్తా (కలరాఉండల కుపయోగించేది) ఉత్పత్తిచేసేందుకు బొంబాయిలోని ఒక ఆయిల్ కంపెనీ ప్రయివేటు సంస్థకు ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

క్రుశ్చేవ్-టిటో చర్చల ప్రాధాన్యం

యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రకటన

బెల్‌గ్రేడ్, డిసెంబరు 28

"సోవియట్, యుగోస్లావియాదేశాల మధ్య అన్ని రంగాలలో సహకారాన్ని విస్తృతం చేయడానికి ఇటీవల క్రుశ్చేవ్, టిటోలమధ్య జరిగిన సంభాషణలు ఒక పెద్ద ముందడుగు", అని యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నిన్న ఒక ప్రకటనలో తెలిపింది.

పార్టీప్రధాన కార్యదర్శి అయిన టిటో అధ్యక్షతకింద, కేంద్రకమిటీ సమావేశమయిందనీ, క్రుశ్చేవ్ మొదలయిన సోవియట్ నాయకులతో తన సంభాషణలనుగురించి టిటో నివేదిక ఇచ్చారనీ, ఈ ప్రకటనలో తెలిపారు.

శాంతికోసము, శాంతి యుత సహజీవన సూత్రాలను అనుసరించడంకోసమూ, ప్రపంచంలో జరుగుతూన్న కృషికి ఈ సంభాషణలు చాలా దోహదకరం అని, ఈ ప్రకటన నొక్కి చెప్పింది.

సోవియట్ నుండి స్వదేశానికి తిరిగి వస్తూ దారిలో హంగరీ నాయకులతో టిటో జరిపిన సంభాషణల ప్రాముఖ్యాన్ని గురించి కూడా ఈ ప్రకటన ప్రస్తావించింది.

హైదరాబాద్ ఆయుర్వేద కళాశాల విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్, డిసెంబరు 27

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు కొందరు, తక్కిన విద్యార్థులు పరీక్షలకు వెళుతూండగా, సెలుపట్టి పికెట్ చేసినందుకు పోలీసులు జోక్యం కలిగించుకున్నారు.

కళాశాలలో చదువుతున్న విద్యార్థులలో 17 మందిని పరీక్షలకు అధికారులు హాజరు కానీయలేదు అందుకు నిరసనగా ఆ విద్యార్థులు పికెటింగుకు పూనుకున్నారు.

పోలీస్ అసిస్టెంటు కమీషనర్ శ్రీ పదార్ అక్కడకు వచ్చి, చట్టవ్యతిరేక వ్యవహారాలు అవలంబించవద్దని, ఆందోళనను విరమించమని, విద్యార్థులను కోరారు. (వి. వి)

గోపీచంద్

(4వ పేజీ తరువాయి)

లతో ప్రాముడం గోపీచంద్ గారి సొత్తు

"భావదారిద్ర్యం వున్న రచయితలు ఆలోచనను పూడ్చుకోవడంకోసం కఠిన పదాలనూ, పెద్దపెద్ద సమాసాలనూ, కూర్చడం చేస్తూంటూ ఉంటారు. భావనా బలం వుంటే అలాంటి భాషతో అవసరం ఉండదు."అంటూవుండేవారు. అందుకు ఉదాహరణగా వేమనను పేర్కొనేవారు.

'వేమనకున్నా తేలిగ్గా ప్రాసలు కవిని చెప్పాలంటే మనం వెతుక్కోవాలి. మరి వేమనలో భావదారిద్ర్యమున్న దని మనం కలలో కూడా అనలేం" అనే వారు గోపీచంద్ గారు.

జీవితంలోనూ, సాహిత్యంలోనూ కూడా నిరాడంబరంగా వుండటమే వారికి ఇష్టంగా ఉండేది.

నిరంతర సత్యాన్వేషి

"భగవంతుడు మనకిచ్చిన గొప్పవరాలలో 'కాలం' అమూల్యమయింది. కాల ప్రభావాన్ని విలువను గుర్తింపని మనిషి, జీవితంలో ఏమీసాధించలేడు. కాలాన్ని దుర్వినియోగం చెయ్యడమంటే, భగవదపచారమే" అంటూ వుండేవారాయన.

కాలానికి సంబంధించిన ఈ జిజ్ఞాస వారిలో చాలా కాలంనుండీ ఉంది. 1946 లో ప్రచురించిన "సరే కావిండి" అన్న కథాసంపుటిలో "మనిషి చి" అనే కథాని 'కాలం' ఆధారంగా తీసుకొని వ్రాయబడింది. అదే తరువాత 'కాల ప్రవాహం' అన్న పేరుతో నాటికగా రేడియోలో ప్రసారమయింది.

గోపీచంద్ గారెప్పుడూ నైతిక సచ్ఛీల ఉన్నత లక్ష్యాలవేపుగా తన ప్రయాణం జరపడమే కాకుండా, తన సహచరులను కూడా తనతోబాటుగా చేయిపట్టుకొని తీసుకెళ్లగలిగిన విశాల హృదయుడాయన. సమసమాజాలకు అతీతస్థితిలో నిలిచిన అద్వైతమూర్తి. సామ్యవాది. సౌమ్యవాది.

జీవితాన్ని సర్వతోముఖంగా శోధించి, మథించి ఆరాధించిన పూర్ణపురుషుడాయన. ఆకాశమంతటి విశాలమయిన వ్యక్తిత్వం కలిగిన మహామనీషి ఆయన.

ఆయనకు జాతి లేదు!
ఆయనకు మృతి లేదు!!
ఆయన అమరుడండి !!!

కామెంగ్ డివిజన్‌లో చైనా గస్తీ సైనికులు

భారత పౌరపాలనాధికారులతోబాటు సైనికులు కూడా వచ్చారేమోనని తనిఖీ చేస్తున్నారట

తేజపూర్, డిసెంబరు 28

గతకొలదిరోజులుగా ఈశాన్య సరిహద్దు కామెంగ్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో చైనా గస్తీ సైనికులు కనపడినట్లు నమ్మకంగా తెలుస్తూంది.

చైనీయులు ఖాళీచేసిన ప్రాంతాలలో భారతపౌర పాలనాధికారులతో బాటు భారత సైనికాధికారులు కూడా ప్రవేశించారేమో తనిఖీ చేయడానికి చైనా గస్తీసైనికులు వచ్చినట్లు తెలుస్తూంది.

భారత సైనిక దళాల కదలిక ఏమైనా మీకు తెలుసా? అని చైనా గస్తీ సైనికులు గ్రామాలలోనివారిని అడుగుతున్నట్లు తెలుస్తూంది.

భారత పౌరపాలనాధికారులతో భారత సైనికాధికారులు లెవరూ వెళ్ళలేదు. డిరాంగ్‌కు సమీప దిక్కులోని మండలాల వద్దకు చైనా సైన్యాలు వచ్చాయని డిరాంగ్ లోని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

డిరాంగ్‌లో భారత పౌరపాలన నెలకొన్న తరువాత తాము దాగుకున్న సురక్షిత స్థానాలనుండి బైటకువచ్చిన గిరిజనులు ఈ సమాచారాన్ని తీసుకొని వచ్చారు.

సేలాకు ఆరుమైళ్ల దూరంలో ఉన్న సెంగా గ్రామంలో క్రితంసారి చైనీయులు కనబడ్డారు.

బొంబాయిలో చైనీయుల అరెస్టు

బొంబాయి, డిసెంబరు 27

ఏడుగురు చైనీయులను విదేశీయుల నిర్బంధ చట్టంక్రింద బొంబాయి రహస్య రక్షక దళం ఈరోజున అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. స్థానికంగా స్థిరపడిపోయిన వీరు ఇతర చైనీయులలో చైనానుగూర్చి ప్రచారం చేస్తున్నట్లు అనుమానించి అరెస్టుచేశారు. ఇందులో ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక దంతవైద్యుడు ఉన్నారు. ఇది వరకు వీరికి చైనారాయబారి కార్యాలయంతో సంబంధాలుండేవి.

ఈయేడాది రిపబ్లిక్ దినోత్సవాలు

నిరాడంబరంగా జరుపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 28

ఏర్పడిన జాతీయ అసాధారణ పరిస్థితులదృష్ట్యా వచ్చే జనవరి 26న రాజధానిలో జరుపబోయే రిపబ్లిక్ దినోత్సవాలు నిరాడంబరంగా జరప దలచారు. అనవసరమైన ఖర్చులన్నింటినీ మానివేస్తారు.

జానపద నృత్యాలు వుండవు. శాస్త్రీయ సంస్కృతీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన జనవరి 27వ తేదీన జాతీయ రక్షణ నిధి సహాయార్థం ఒక సాంస్కృతిక ప్రదర్శనను ఏర్పాటు చేస్తారు.

హిందీ కవిసమ్మేళన్, ఉర్దూ ముషాయిరాలు జనవరి 23, 24 తేదీలలో జరుగుతాయి. అలాగే జనవరి 25న అఖిల భారత తెలుగు కవి సభ జరుగుతుంది.

హైదరాబాద్‌లో రక్షణసమితి సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 28

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రక్షణసమితి తొలి సమావేశం డిసెంబరు 31న కార్పొరేషన్ కమిటీ హాలులో జరుగుతుంది.

ఈ సమావేశంలో అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. తర్వాత కార్యక్రమాన్ని రూపొందించుతారు.

మునిసిపల్ కార్పొరేషన్ చట్టం, కార్పొరేషన్ కార్యదర్శి ఇటువంటి కమిటీలను ఏర్పాటు చేయడానికి అనుమతించదని, ప్రతిపక్ష సభ్యులొకరు అభ్యంతరం తెలిపారు. (వి.వి.)

నేటితో రావల్పిండిలో చర్చల ముగింపు

తిరిగి న్యూఢిల్లీలో జనవరి 16న సంభాషణల కొనసాగింపు

రావల్పిండి, డిసెంబరు 28

భారత - పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీరుసమస్య, అందుకు సంబంధించిన సమస్యలపై ప్రస్తుతం ఇక్కడ మంత్రులస్థాయిలో జరుగుతున్న సంభాషణలు రేపు వాయిదా పడతాయి తిరిగి సమావేశం జనవరి 16వ తేదీన న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది

భారత ప్రతినిధివర్గ నాయకుడయిన సర్దార్ స్వరణ్‌సింగ్‌తో 91 నిమిషాలసేపు కలిసి మాట్లాడిన తరువాత పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు భుట్టో ఈ ప్రకటనను నేడిక్కడ చేశారు

సర్దార్ స్వరణ్‌సింగ్, భుట్టోలు నేటి మధ్యాహ్నము, రేపు ఉదయం కూడా సంభాషణలు జరుపుతారు.

భారత ప్రతినిధివర్గం రేపువిమానంలో ఢిల్లీకి రానున్నారు.

సంభాషణలు కొనసాగించితే ఫలితము వుండదనే అభిప్రాయం కలిగించే టటువంటి ఘటనలేవీ జరగలేదని పాకిస్తాన్ ప్రతినిధి ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

సంభాషణలు కొనసాగించేందుకు ప్రాతిపదిక ఏదయినా ఏర్పడిందా అని ప్రశ్నించగా, భుట్టో ఇలా అన్నారు:

"మేము ఒకరి దృక్పథాలను ఒకరం అర్థం చేసుకొనడానికి ప్రయత్నించుచున్నాము."

మీరు కాశ్మీరుసమస్యపైన మాత్రమే చర్చించుచున్నారా అని ప్రశ్నించగా, "మేము కాశ్మీర్ పై చర్చించుచున్నాము" అని భుట్టో సమాధానమిచ్చారు.

కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమన్న విషయాన్ని భారతదేశం వక్కాణించుచున్నంతసేపు సంభాషణలకు ఆధారమంటూ ఏదీ వుండదని ఆయన అన్న మాటను పత్రికా విలేఖరులు గుర్తుచేస్తున్నారు.

"భారత ప్రతినిధి స్వరణ్‌సింగ్ తన ప్రకటనకు కొంత వివరణ చేస్తున్నారు" అని భుట్టో అన్నారు. అయితే, ఏరూపంలో ఆ ప్రకటనలో వివరణలు సూచించారో ఆయన తెలియచేయలేదు.

భుట్టో వుంటున్న ఇంట్లో ఈ సంభాషణలు జరిగాయి. సంభాషణల తరువాత విలేకరులు స్వరణ్‌సింగ్‌ను కలుసుకోగా, "నేనిక్కడ అతిథిని. ప్రశ్నలన్నీ ఆయననే అడగండి" అంటూ భుట్టోను చూపించి తప్పుకున్నారు.

'రేపు ఢిల్లీ వెళ్ళే విమానం ఎక్కేముందు మరొకసారి రెండుసార్లు భుట్టోను కలుసుకుంటానని మాత్రం స్వరణ్‌సింగ్ చెప్పారు. భుట్టోకు అనుకూలమయిన తేదీన ఢిల్లీ సమావేశం జరుగుతుందని స్వరణ్‌సింగ్ చెబుతూ వుండగా, భుట్టో జోక్యం కలిగించుకొని జనవరి 16-17 తేదీలలో తిరిగి సమావేశమవుతామని అన్నారు.

అక్రమిత కాశ్మీర్ :

పాక్-చైనా ఒప్పందం అక్రమం, అనుచితం

'ఇది భారతదేశంపట్ల చైనా వ్యతిరేక వైఖరికి, దుశ్చింతకు మరొకఉదహరణ అని శ్రీ హోమీదాజీ

ఇండోరు, డిసెంబరు 28

చైనా-పాకిస్తాన్‌లమధ్య ఆక్రమిత కాశ్మీర్ గురించి జరిగిన ఒప్పందం అనుచితమూ, అక్రమమూనని పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీదాజీ నేడు ఒకప్రకటనలో తెలియజేశారు చైనాకు గల భారత వ్యతిరేక వైఖరికిది మరొక ఉదాహరణ అని ఆయన అన్నారు

కాశ్మీర్ - భారతదేశంతో విడదీయడానికి వీలులేని అంతర్భాగమనీ, పాకిస్తాన్ కాని, చైనా కాని అటువంటి ఒప్పందం చేసుకోడానికి ఎట్టిహక్కు లేదని ఆయన అన్నారు.

భారతదేశంపట్ల చైనాకుగల వ్యతిరేక వైఖరికీ, దుశ్చింతకు ఇది మరొక ఉదాహరణ అని హోమీదాజీ అన్నారు

"ఇటువంటి అక్రమ అనధికార ఒప్పందంవలన ఏ సరిహద్దు సమస్యా పరిష్కారం అవదు. ఈ ఒప్పందానికి భారత దేశం కట్టుబడి ఉండవలసిన అవసరమూ లేదు" అన్నారు.

కాశ్మీర్ పై భారత సర్వభౌమాధికారానికి ఈ ఒప్పందం ఒక సవాలు వంటిది. దీనికి సరియైన సమాధానం చెప్పాలి. కాశ్మీర్ భారతదేశానికి చెందినది. భారతదేశంలోనే ఉంటుంది.

రేడియో

సోమవారం, డిసెంబరు 31

శక 1884, పుష్య 10

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తిరంజని (హై బి) 7-0 తె వా 7-15 నేటి విశేషం 7 20 సంగీత శిక్షణ 7-30 వీణ 8-0 ఆం వా 8-15 హిం వా 8-30 హైదరాబాద్ వలె 9 00 ఆంగ్లమున 9-05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11 30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వాద్యసంగీతం, 12-30 రైతులకు 1-00 వీణ, 1 30 భక్తిగీతాలు, 1 50 తె వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6 05 ప్రాం వా 6 20 గ్రామస్థులకు 7-0 తె వా 7-15 గ్రామస్థులకు, 7-30 సంగీతోత్సవం (మ ది) 8-30 ఆంగ్లమున; 8 55 ఆంగ్లమున 9-00 ఆం వా; 9-15 ఆంగ్లమున (ఢి ది), 9-30 సంగీతోత్సవం (మ ది), 10-35 మద్రాస్ వలె 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత్ (ది ది) 6-35 కార్యక్రమవివరణ, 6-45 భక్తిరంజని (ది ది) 7-0 తె వా 7-15 నేటి విశేషం, 7 20 సంగీత శిక్షణ 7-30 రాగ్ బహార్, 7 45 ఖయాల్ 8-0 ఆం వా 8-15 హిం వా; 8-30 ఖయాల్, 9 00 వార్తా సమీక్ష (ఆంగ్లం) 9-05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (ది ది); 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12 30 కార్మికులకు (ది ది), 1-00 వేణువు, 1 30 సుగమసంగీత్, 1 50 తె వా, 2-00 హై బి వలె, 2-10 ఉ వా 2-40 హై బి వలె 2 30 ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా, 6-20 నాటకం (హిందీ), 7-00 తె వా, 7-15 రూపకం (ఉర్దూ), 7-35 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 హై బి, వలె, 8 30 ఆంగ్లమున (ఢి ది) 8-55 ఆంగ్లమున 9 0 ఆం వా 9-15 ఢిల్లీనుండి వలె 9-30 ఉ వా 9 45 హై బి వలె 10-35 హై బి వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - బి

39 42 మీ (8355 కిలోసై)

ఉదయం: 6-30 హై ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49 02 మీ (6120 కిలోసై)

8-0 హై ఎ వలె 9 00 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 11-40 హై ఎ వలె 12-10 శాస్త్రీయ సంగీతం 12-30 హై ఎ వలె 2-00 వాతావరణ సూచన, వేణువు 2 20 ప్రసారసమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం 6-0 హై ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీతోత్సవం (మ ది) 8-5 హైదరాబాద్ ఎ వలె 9-15 లలిత్ సంగీత్ 9-30 సంగీతోత్సవం (మ ది), 10 30 హై ఎ వలె 10 35 సంగీతోత్సవం (మ ది), 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ - బి

211 8 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-45 మంగళగానం 7-0 తె వా; 7-15 వాద్యగోష్ఠి 7-30 [illegible] 8-0 ఆం వా, 8-15 ప్రాం వా ప్రసారసమాప్తి

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు 12-30 ప్రసార సమాప్తి

1 00 కదంబం 1 30 ఆం వా 1-40 [illegible] 1-50 తె వా 2 00 మధుర గీతం 2-10 ప్రసార సమాప్తి

సాయంత్రం 5-30 [illegible] సంగీతం, 6 0 ఆం వా 6-05 ప్రాంతీయ వార్తలు 6 20 వాతావరణ సూచన, [illegible] (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరాలు [తమిళం], 6-35 వార్తలు (తమిళం), 6 50 కదంబం, 7-0 తె వా 7 15 సంగీతమాల 7-30 సంగీతోత్సవం 8-55 ఆంగ్లము; 9-00 ఆం వా, 9 15 ఆంగ్లమున (ఢి ది) 9-30 సంగీతోత్సవం, 10 35 ప్రసార సమాప్తి

ముఖ్య గమనిక

విశాలాంధ్ర పాకెట్ డైరీలు అయిపోయినవి

పాఠకులు, ఏజెంట్లు మన్నించ ప్రార్థన

(అడ్వాన్సు యిచ్చి యింతకుముందే రిజర్వు చేసుకున్నవారందరికీ సప్లయిచేసాం)

టేబుల్ డైరీ వెల రు. 2-50

పోస్టేజి అదనం 0 50 న పై

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ 4

గుంటూరులో కొత్తగా ఇవ్వదలచిన రిక్షా లైసెన్సులు

రిక్షా కార్మికులకుమాత్రమే యివ్వాలని కార్మిక నాయకుని అభ్యర్థన

గుంటూరు, డిసెంబరు 28

గుంటూరు పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ కె యం లింగం గారు ఇలా ప్రకటిస్తున్నారు

"గుంటూరులో అదనంగా రిక్షాలకు పర్మిట్లు యివ్వాలని, ఆ పర్మిట్లుకూడా రిక్షా డ్రైవర్లకే యివ్వాలని కొంత కాలంగా రిక్షా డ్రైవర్ల యూనియన్ ఆందోళన చేస్తోంది ఫలితంగా ప్రభుత్వంవారు అదనంగా 245 రిక్షాలకు లైసెన్సులు యివ్వ నిర్ణయించినట్లుగా తెలుస్తున్నది. ఈ లైసెన్సులన్నీ రిక్షా యజమానులకే యివ్వాలంటూ జాతీయ రిక్షా యజమానుల సంఘం ఆందోళన ప్రారంభించింది ప్రస్తుత రిక్షా యజమానులకే కాక సరికొత్త వారికి యివ్వాలంటూ కొత్తగా రిక్షా యజమానులు కానెంచినవారు ఇంతకే దరఖాస్తులు దాఖలుచేస్తున్నారు. అలాగే కొత్తగా రిక్షాడ్రైవరు వృత్తిని చేపట్టనెంచినవారుకూడా దరఖాస్తులు దాఖలు చేస్తున్నారు. గత కొలది సంవత్సరాలుగా రిక్షా డ్రైవరు వృత్తిని నిర్వహిస్తున్నవారు అదనంగా యివ్వనెంచిన ఈ లైసెన్సులు తమకు దక్కకుండా పోతాయని చాలా ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వంవారు వీరి ఆందోళనను నివారించటం ఎంతైనా అవసరం రిక్షా విలువకు లైసెన్సే రెట్టింపువిలువచేస్తోంది ఒక లైసెన్సు విలువ రు 1000/ల వరకు పలుకుతోంది. రిక్షాడ్రైవరు స్వంత రిక్షా యేర్పాటు చేసుకోవటమే కష్టమైన ఈ పరిస్థితులలో లైసెన్సు వున్న రిక్షాను కొనటం అసాధ్యమన్న విషయం వేరే చెప్పనక్కరలేదు అందువల్ల రిక్షా డ్రైవర్లు స్వంత రిక్షాలను ఏర్పాటు చేసుకొనటం ఈ సమయంలో తప్ప మరో సమయంలో సాధ్యం కాదు కావున ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా రిక్షా డ్రైవర్లుగా వృత్తి నిర్వహించుచున్న వారికే అదనంగా యివ్వనెంచిన ఈ రిక్షా లైసెన్సులు యివ్వటం వుచితం. అందుకు తగిన చర్యలు ప్రభుత్వం గైకొనాలని విజ్ఞప్తి చేయుచున్నాను"

ఇంగ్లీషు భాష అవసరమేనని యు.పి ముఖ్యమంత్రి

నూఢిల్లీ, డిసెంబరు 28

త్వరితగతిని మారుతున్న అధునాతన ప్రపంచంలో, అనేక అవసరాలదృష్ట్యా ఇంగ్లీషును ఇంకా ముఖ్యమైనదిగా ఉంచాల్సిన ఆవశ్యకతను గుర్తించవలసివుందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, సి బి గుప్తా అఖిలభారత ఆంగ్లోపాధ్యాయుల 18వ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

కొంతమంది ఆంగ్లాన్ని సాహిత్య దృష్ట్యా చదువుతారు అంతర్జాతీయంగా అది ఎక్కువ [illegible] ఈ నూతన ప్రపంచంలో జరిగే అభివృద్ధిని, విజయాలను సరిగా చూడగల్గటానికి ఉపయోగపడటం" వల్ల చదువుతున్నారు ఏమైనప్పటికి ఇంగ్లీషు పరభాషే అన్నారు

ప్రస్తుత పరిస్థితులలో విశ్వవిద్యాలయాలు తమ ఎదుటవున్న ద్విముఖకర్తవ్యాన్ని నిర్వహించాల్సివున్నది ఒకటి ఇంగ్లీషును సాధారణ విద్యతో పాటు విద్యార్థులకు బోధించటం రెండవది ఇంగ్లీషు బోధించేవారికి సరియైన, పరిపూర్ణమైన ఇంగ్లీషు భాషాజ్ఞానాన్ని కలుగజేయుటం

ప్రస్తుతం ఉత్తమ ఆంగ్లోపాధ్యాయుల కొరతను ఎదుర్కోవాలి

కలకత్తా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎ బోస్ మాట్లాడుతూ, ఇంగ్లీషు భాషను నేర్చుకోవలసిన అవసరం నేడు ఇదివరకటికంటె ఎంతో హెచ్చు అన్నారు

లక్నో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ బి రావు తమ ఉపన్యాసం ఇస్తూ, ఇంగ్లీషు రెండవ ప్రాధాన్యత గల్గిన భాషగా ఉండటానికి ఎవరికి అభ్యంతరం ఉండకపోవచ్చు అయితే విద్యార్థులకు సరియైన పద్ధతిలో, ఇంగ్లీషు భాషాబోధనకు ఉపక్రమించాలనడంలో ఎవరికి ఇబ్బంది లేదన్నారు. మనం ఏది చేసినా సరిగా చేయాలి అన్నారు

తూర్పు యూరప్ దేశాలకి జీడిపప్పు ఎగుమతి

ఎర్నాకుళం, డిసెంబరు 28

"తూర్పు యూరప్ దేశాలకి జీడిపప్పు ఎగుమతి ఈ సంవత్సరం మెచ్చుకోదగినంత అభివృద్ధి అయింది" అని ఇక్కడ జీడిపప్పు ఎగుమతి సంఘం ప్రకటించింది [illegible] ఈ సంవత్సరం మొదటి తొమ్మిది మాసాలలోనే ఎగుమతి 4700 టన్నులనుండి 7900 టన్నుల దాకా పెరిగింది 1961 లో 5,900 టన్నులు, 1962 లో 6,200 టన్నులు మాత్రమే ఉండేది.

భారత దేశానికి అమెరికా సాయం

రాయబారి గాల్ బ్రైత్ వివరణ

కలకత్తా, డిసెంబరు 28

చైనా దురాక్రమణ కారణంగా భారత దేశానికి అమెరికా ఆయుధసహాయం చేసుచున్నది కాబట్టి, అభివృద్ధి పథకాలకు భారతదేశానికి ఇవ్వదలచిన సహాయాన్ని అమెరికా ఆపివేయుందని తాననుకోవటం లేదని నిన్న రాత్రి ఇక్కడ అమెరికా రాయబారి శ్రీ గాల్ బ్రైత్ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు

భారత ప్రభుత్వంతో ఈ విషయమై చర్చించవలసి వున్నది, కాని ప్రస్తుతమేమీ చెప్పలేనని ఆయన అన్నారు

"మేము విషయమై తర్వాత యోచించి, ధనసహాయం చేస్తాము ఈ సహాయంలో కొన్ని మార్పులు జరగవచ్చు అంతమాత్రాన వాయిదా వేసినట్లు భావించరాదు"

భారత దేశానికి అమెరికా చేసిన ఆయుధ సహాయపు విలువ పది లక్షల డాలర్లుంటుందని ఒక పత్రికలో వచ్చిన వార్తను ఆయన ధృవీకరించలేదు, ఆ వార్తను తాను చూడలేదని ఆయన అన్నారు.

ఆయుధసహాయంతో పాటు సైనిక సలహాదార్లనుగూడ పంపిస్తారా అని ప్రశ్నించగా అటువంటి విజ్ఞాపన ఏదీ అమెరికాకు రాలేదని ఆయన అన్నారు

చైనావారితో మాకున్న అనుభవంవల్ల ఎక్కువగడలవంటి చిన్న విషయాలలో తప్ప ప్రధాన విషయాలలో సలహా లివ్వాలన్నది మా విధానం కాదని ఆయన అన్నారు

అమెరికా చేసే ఆయుధసహాయం కాశ్మీరు సమస్య పరిష్కారంపై ఆధారపడి వుంటుందా అని ప్రశ్నించగా అటువంటి వుద్దేశ్యం తమకు లేదని, రావల్పిండిలో జరుగుతున్న సంభాషణల వల్ల పరిష్కారాన్ని సాధించగలరని తామాశిస్తున్నామనీ ఆయన అన్నారు

"ఈ రెండు దేశాల మధ్య సుహృద్భావం వుంటేనే ఈ ఉపఖండాన్ని రక్షించడం సాధ్యపడుతుంది" అమెరికా ప్రభుత్వం ఈ రెండు ప్రభుత్వాల్లో దేనిమీదా ఏవిధమైన ఒత్తిడి తీసుకురాలేదని ఆయన అన్నారు

చైనావారు ఆసియాలోకెల్లా శక్తివంతమైన దేశంగా గుర్తింపు లభించటం కోసమే ఈ దురాక్రమణ జరిపారని ఆర్థిక పురోగతి, రాజకీయ సుస్థిరతవంటి విషయాలలో భారతదేశమే చైనాకంటే గొప్ప విజయాలను సాధించగలిగిందనీ, చైనావారు ఆయుధబలంగల మనుష్యశక్తిని మాత్రం విపరీతంగా పెంపొందించుకోగలిగారనీ ఆయన అన్నారు

భారతదేశాన్ని అవమానించడమే

కమ్యూనిస్టుపార్టీ తీర్మానం వివరణకు నల్లగొండజిల్లాలో నాయకుల పర్యటన

నల్లగొండ, డిసెంబర్ 25

చైనా దురాక్రమణ సమస్యపై కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి చేసిన తీర్మానాన్ని వివరించేందుకుగాను నల్లగొండజిల్లాలోని తొమ్మిది ప్రాంతాలలో పార్టీ సభ్యుల సమావేశాలను బహిరంగ సభలను ఏర్పరచి అందుకై ప్రదేశ కమ్యూనిస్టు నాయకుల పర్యటనకు నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది

డిసెంబరు నెల 20, 21 తేదీలలో నల్లగొండలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం జరిగింది రాష్ట్ర సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డిగారు హాజరయ్యారు. వారు కేంద్ర, రాష్ట్ర సమితుల నిర్ణయాలను వివరించారు ఆ తర్వాత కార్యవర్గసభ్యులు నకిరేకల్లు సమావేశంతదనంతరం గావించిన జనరల్ బాడీలు, బహిరంగసభలు దేశ రక్షణ నిధుల వసూళ్ల కృషిపై నివేదికలిచ్చారు చర్చలతర్వాత దిగువ నిర్ణయాలు చేశా

జిల్లా సమితి కార్యదర్శిగా శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ఎన్నుకోబడినారు కార్యదర్శివర్గ సభ్యుడుగా శ్రీ మోటూరు ఎరంధామయ్యగారు ఎన్నుకోబడినారు

అరెస్టువల్ల ఖాళీ ఏర్పడిన రెండు కార్యదర్శి స్థానాలను ప్రస్తుతం పూర్తి చేయవలసిన అవసరంలేదని కార్యవర్గం అభిప్రాయపడింది

జిల్లాలోని శాసనసభ్యులు చెల్లించాల్సిన లెవీలు, జనవరిమాసం మొదటివారంలోగా కొందరు పూర్తిగానూ, కొందరు సగం సగం చెల్లించాలని నిర్ణయించారు

జనవరి 5వ తేదీనుండి 15వ తేదీవరకు జిల్లా అంతటా 9 చోట్ల పార్టీ సభ్యుల జనరల్ బాడీలను జరపాలనీ ఆయా ప్రదేశాలలో బహిరంగసభలు గావించి, పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించవలెనని కార్యవర్గం తీర్మానించి, ఇందుకు రాష్ట్ర నాయకులను ఆహ్వానించింది

క్రింది ప్రకారంగా బహిరంగసభలు జరుపాలని నిశ్చయించారు. ఈ సమావేశాల వివరాలు తర్వాత పత్రికా ప్రకటన చేయబడగలవు

వరుసగా సమావేశాలు జరిగే తేదీ, స్థలమూ, ఆ సమావేశానికి హాజరయ్యే నాయకులు ఎవరో వివరించబడింది.

జనవరి 5: హుజూర్ నగర్ - శ్రీ చంద్ర రాజేశ్వరరావు
6 సూర్యాపేట శ్రీ చంద్ర రాజేశ్వరరావు,
7 కటంగూరు - శ్రీ చంద్ర రాజేశ్వరరావు
8 భువనగిరి - శ్రీ రాజశేఖర రెడ్డి
9 మొత్కూరు - శ్రీ రాజశేఖర రెడ్డి
10 తిర్మలగిరి - శ్రీ రాజశేఖర రెడ్డి
13 నాగార్జునసాగర్ - మగ్దుం, రాజ్, [illegible]
14 మునుగోడు శ్రీ వై వి కృష్ణారావు
16 పెదదేవులపల్లి - శ్రీ వై వి కృష్ణారావు

శాఖ కమ్యూనిస్టు నాయకులు ఆయా సభలు, సమావేశాలు జయప్రదమయ్యేటట్లు తీవ్రకృషి చేయాలని జిల్లా కార్యవర్గం కోరింది

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, డిసెంబరు 29

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు. (ప్రతి క్వింటాల్ 100 కిలోగ్రాములు, సు 220½ పౌనులు

ధాన్యం

సంబర్లు	విజయవాడ	రు	44-25
,,	కాకినాడ	40-18	32-89
అక్కుళ్ళు:	విజయవాడ పాత		37-80
	కొత్త	30-12	32-00
,,	తాడేపల్లిగూడెం		34-21
	కొత్తవి		28 95
,,	కాకినాడ పా		30-12
	కొత్త		28 94
,,	ఆముదాలవలస కొత్తవి		30 [illegible]
సన్నకృష్ణ కాటుకలు			
తాడేపల్లిగూడెం	కొ 31-58	పా 34-	
సన్నాలు	ఆముదాలవలస కొత్తవి		30 00
మొలకొలుకులు:	నెల్లూరు పా		43-58

మిలు బియ్యం

సంబర్లు:	విజయవాడ	రు. 72-35
సన్నాలు	ఆముదాలవలస కొత్తవి	52-21
అక్కుళ్ళు,	విజయవాడ పాతవి	59-01
	కొత్తవి	46-00
,,	తాడేపల్లిగూడెం	56-70
	కొత్తవి	47 80
,,	కాకినాడ పాతవి	54-93
	కొత్తవి	44 88
,,	ఆముదాలవలస కొత్తవి	50-00
సన్నకృష్ణ కాటుకలు		
,,	తా గూడెం 62-16 కొ	54 05
సంబర్లు	కాకినాడ	67-65
,,	చిత్తూరు	77-78
మొలకొలుకులు	నెల్లూరు	72-00

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 59-00
,,	ఆదోని	60-25
,,	విజయనగరం	51-19
పప్పు	విజయవాడ	85-00
,,	నంద్యాల	83-75
,,	ఆదోని	82-00
,,	విజయనగరం	77-83
నూనె	విజయవాడ	166-50
,,	నంద్యాల	
,,	ఆదోని	160 90
,,	విజయనగరం	155-56

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 49-00
,,	గుంటూరు	54-00
,,	ఆముదాలవలస	49-46
మినుములు:	విజయవాడ	69-00
,,	గుంటూరు	70-00
,,	ఆముదాలవలస	59-14
పెసలు	విజయవాడ	47-00
,,	,, పచ్చవి	44-00
,,	ఆముదాలవలస	47-85
శనగలు:	విజయవాడ	49-00

జొన్నలు

అనంతపురం	తెల్లవి	35-00
,,	పచ్చవి	25-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు. 56-10
మూడవరకం అనకాపల్లి	48 -80
మొదటిరకం, చిత్తూరు,	72-00
మూడవరకం ,,	65-83

జీడిపప్పు

హోల్:

	అమెరికన్ రకం	రు. 477-23
,,	దేశవాళీ	481-83
,,	బద్దలు	386-86
,,	ముక్కలు	295-45

మిర్చి

దేశవాళీ	గుంటూరులో	రు. 360-00
జి 2 రకం	గుంటూరు	335-00
దర్శి జి 2 రకం	,,	340-00

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	490-00	500-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి	పాతవి
విజయవాడ:	రు 18[illegible]-00	21[illegible]
పాలకొల్లు	160-00	210
రాజమండ్రి	135-00	185-

జనపనార

విజయనగరం	మొదటిరకం	56.9[illegible]
	రెండవరకం	50-91
	మూడవరకం	42-81
ఆముదాలవలసలో	మొదటిరకం	58 66
	రెండవరకం	52-00
	మూడవరకం	44-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 142-21
	కాయలు	రు 144-45
కడపలో	కొమ్ములు	147-00
	దుంపలు	128-00

చైనా చర్యకు కమ్యూనిస్టు శాఖల ఖండన

చింతలపూడి, డిసెంబరు 28

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ సమావేశం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ గాదిరాజు వెంకటరాజు గారి అధ్యక్షతను ఇటీవల జరిగింది శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు యమ్ యల్ ఏ గారు జాతీయ సమితి తీర్మానాన్ని వివరించారు ఇప్పటివరకూ తాలూకాలో జరిగిన రక్షణ కృషిని సమీక్షించి పార్టీసభ్యులంతా రక్షణ కృషిలో వివిధ రూపాలలో పాల్గొనాలని నిర్ణయం తీసుకొన్నారు

రాత్రి జరిగిన బహిరంగసభకు చింతలపూడి పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ మాదాసు వీరవెంకయ్యగారు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ సర్వేశ్వరరావు గారు భారత చైనా సరిహద్దు తగాదాకు మూల కారణం తెలిపి, చైనా చర్యను ఖండించారు.

తర్వాత శ్రీ గాదిరాజు వెంకటరాజు గారు మాట్లాడారు

తర్వాత తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కామమూడి సత్యనారాయణరెడ్డి గారు తీర్మానాలను ప్రవేశపెట్టినారు

రక్షణకృషిలో విరివిగా పాల్గొనాలనీ, అధికోత్పత్తికి రైతులు కూలీలు గట్టిగా కృషిచేయాలనీ అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలనీ, మద్యనిషేధాన్ని రద్దు చేయాలనీ తీర్మానించారు

రాజమండ్రి

రాజమండ్రి 20వార్డు కమ్యూనిస్టు శాఖ సమావేశం శ్రీ దుంపల బంగారయ్య గారి అధ్యక్షతన 24న జరిగింది శ్రీ సబ్బారపు చెల్లారావుగారు జాతీయ సమితి తీర్మానాన్ని వివరించారు. (వి వి)

కార్మికులకు చెల్లించే బోనస్ మొత్తం

కేంద్ర కార్మిక ఉపమంత్రి ఆశాభావం

బొంబాయి, డిసెంబరు 29

కార్మికులకు చెల్లించే బోనసు నిర్ణయించడానికి స్వయంచలితమైన సూత్రాలను బోనస్ కమిషన్ రూపొందించగలదని ఆశాభావాన్ని కేంద్ర కార్మిక, ఉపాధికల్పన ఉపమంత్రి శ్రీ ఆర్. కె మాళవియా వెలిబుచ్చారు తత్ఫలితంగా ఈ సమస్యపై వస్తున్న తగాదాలు సమసిపోగలవన్నారు

శ్రీ మాళవియా నేటి సాయంత్రం ఇక్కడ భారత జాతీయ సిమెంటు కార్మికుల ఫెడరేషన్ 13వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించారు

సిమెంటు వేతనబోర్డు సిఫారసులను అమలు జరపడంలో సాధించిన అభివృద్ధికి ఆయన సంతృప్తి వెల్లడించారు ఇంకా అమలు జరపని ఫ్యాక్టరీలు మిగిలివుంటే అవికూడా త్వరలో వీటిని అమలుజరప గలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

కంట్రాక్టు విధానాన్ని రద్దుచేయవలసిన అవసరాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు సిమెంటు పరిశ్రమ చాలముఖ్యమైన అత్యవసర పరిశ్రమనీ, అందులో వున్న తగాదాలను కార్మికులు, యజమానులు సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన సలహా యిచ్చారు

కార్మికుల, యజమానుల మధ్యగల తగాదాలు సంప్రతింపులద్వారా పరిష్కారం కాకపోతే వాటిని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని శ్రీ మాళవియా కోరారు ఎప్పుడైనా సమ్మె చివరి పరిష్కారమార్గంగా మాత్రమే ఎంచవలసి వుంటుందన్నారు

దేశం ఇప్పుడు చాలకష్టపరిస్థితుల్లో వున్నదనీ, అందువలన అధికోత్పత్తి అవసరమనీ ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మికులకు గృహాలను నిర్మించిపెట్టి వారిని అధికోత్పత్తికి కృషి చేసేటట్లు యజమానులు ప్రోత్సహించాలన్నారు.

ఒరిస్సాలో స్వచ్ఛంద గ్రామ సేవాదళాల ఏర్పాటు

భువనేశ్వర్, డిసెంబరు 28

రక్షణావసరాలకి మానవశక్తినీ, ఉత్పత్తిని అధికం చేసేందుకు రిపబ్లిక్ దినోత్సవంనాడు ఇక్కడ గ్రామ సేవక స్వచ్ఛంద దళం ప్రారంభించనున్నామని ఒక ప్రభుత్వోద్యోగి తెలియజేశారు

ఆ రోజున గ్రామసభలన్నీ సమావేశమై అధికోత్పత్తినిగురించి చర్చిస్తాయి ఈ గ్రామ సేవక దళం రెండు విభాగాలుగా ఉంటుంది ఒకటి యువకులతో, రెండవది మహిళలతోను ఏర్పాటు చేస్తారు

ఈ దళాలు ముఖ్యంగా వ్యవసాయోత్పత్తి, ప్రజలను చైతన్యవంతుల్ని చెయ్యటంవంటి బాధ్యతలను స్వీకరిస్తాయి

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ కృష్ణబలిజ సంఘం సర్వసభ్య సమావేశం ది 30 12-62 న గుంటూరులో సంఘాధ్యక్షులైన శ్రీ అన్నం వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరుగుతుంది తర్వాత గుంటూరు జిల్లా, తాలూకా, పట్టణ సంఘ సమితులు ఏర్పాటు చేయబడుతాయి

* * *

30 12 62 తేది ఆదివారం సాయంత్రము 4 గంటల నుండి బందరు పట్టణంలో వివిధ కార్మిక సంఘాలలో పనిచేయు పార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం పార్టీ ఆఫీసులో జరుగుతుంది కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ చండ్ర రామలింగయ్య గారు హాజరవుతారు.

బ్రూనీ తిరుగుబాటుకు వలంటీర్లు

33 వేల ఇండొనేషియా సైనికుల సంసిద్ధత

జకార్తా, డిసెంబరు 27

ఇండొనేషియా [illegible] సస్తు 33 వేల ఇండొనేషియా సైనిక ప్రముఖులు, బ్రూనీలో తిరుగుబాటు దారుల తరపున పోరాడుటకు సిద్ధంగా [illegible] ప్రకటన [illegible] తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింది పనులు చేయుటకు రిజిస్టర్డు రాష్ట్ర పి డబ్ల్యు డి, సి పి డబ్ల్యు డి, రైల్వే కంట్రాక్టర్లు, మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల (Firms of Repute) నుండి సీల్డు టెండర్లు, సూపరింటెండింగ్ ఇంజనీరు, [illegible] సర్కిలుచే పిలువబడుచున్నవి. ఈ పనులన్నియూ మాంజీరా నీటి సరఫరా పథకము క్రింద కలవు

క్ర సం	పని పేరు	గుత్తా మొత్తము (రూపాయలు)	గుత్తా వివరము	ధరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ల విలువ	టెండరు అమ్మబడు తేదీలు	టెండరు చేరు ఆఖరు తేదీ
1	బరాజ్ ఎడమవైపు కాలవ అవుట్ మెంటు వింగ్సు కోవాలు మరియు రిటర్న్సు నిర్మాణము, సంగారెడ్డి సమీపమున	5,39,000/-	K2	13,470/	6 నెలలు	16-72	14-1-1963 నుండి 25-1-1963 వరకు	28 1-1963 3 గంటల వరకు
2	బరాజ్ కుడివైపు కాలవ అవుటు మెంటు వింగ్సు కోవాలు మరియు రిటర్న్సు నిర్మాణము సంగారెడ్డి సమీపమున	2,57,000/-	K2	6,42[illegible]/-	5 నెలలు	13 72	డిటో	డిటో
3	పోగిస్టీలుకి మరియు గ్రావిటీ డ్యాము ముందున్న కల డక్కదుబాలు నిర్మాణము సంగారెడ్డి సమీపమున	2,30,000/-	K2	5,700/-	6 నెలలు	10 35	డిటో	డిటో
4	మద్దూరము వాగుకు అడ్డముగా పైపులైను తీసుకుపోవుటకు కట్టబడు వంతెన నిర్మాణము Ch 518 65 నుండి Ch 519 65 వరకు	16,500/-	K2	438/	6 నెలలు	5-30	డిటో	డిటో
5	నక్కవాగుకు అడ్డముగా కట్టబడు వంతెన నిర్మాణము Ch 799 15 నుండి Ch 803 15 వరకు	88,000/	K2	2,200/	9 నెలలు	[illegible]	డిటో	డిటో
6.	కాటపల్లి వాగుకు అడ్డముగా కట్టబడు వంతెన నిర్మాణము Ch 1664 62 దగ్గర	6[illegible],000/	K2	1,62[illegible]/	[illegible] నెలలు	15 50	డిటో	డిటో
7	లింగంపల్లి సమీపమున 9 మిలియన్ గాలనుల రిజర్వాయరు నిర్మాణము (in Ch 1825 00)	6,85,000/	K1 Lumpsum	17,125/	12 నెలలు	16-72	డిటో	డిటో

1 టెండరు డాక్యుమెంటు విలువ మనియార్డరుద్వారా కాని, రొక్కముగా కాని చెల్లించవలెను
2 టెండరు డాక్యుమెంటు పనిచేయు దినములలో ఆఫీసు వ్యవధిలో పైన వ్రాసిన తేదీల మధ్య అమ్మబడును
3 ప్రతి టెండరు ఇన్కమ్టాక్సు క్లియరెన్సు సర్టిఫికెటుతో పంపవలెను లేనిచో అంగీకరింపబడదు.
4 పని M D S S ప్రకారము చేయబడును
5 టెండర్లు ఆఖరు తేదీన 4 గంటలకు (గం) క్రింద సంతకము చేసినవారిచే తెరువబడును
6 [illegible] స్టేట్ బ్యాంక్ [illegible] EE/CD No 1 M W S S పేరిట [illegible] మొదటి [illegible] EE/CD No 2 M W S S పేర [illegible]

ఆర్ జి బోర్గాంకర్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
[illegible] సర్కిల్, నారాయణగూడ, హైదరాబాద్ ఆం (స)




గాయ మందులు
హేమరత్న
క్షయ వ్యాధులకు, దగ్గులకు
యోగరత్న
మశూచి, పొడలు, దద్దుర్లు, కుష్టు వ్యాధులకు
కల్పరత్న
ఆస్త్మా లేక ఉబ్బసు వ్యాధులకు
SAN
శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం, పిఠాపురం

సంపాదకవర్గం: కొత్తగిరి రాంగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరి బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొత్తగిరి రాంగోపాలరావు [illegible] విజయవాడ 4